ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

అంబర్ కోటను సందర్శించిన జెడి వాన్స్ ఫ్యామిలీ
పార్లమెంటే సుప్రీం: ధన్‌ఖడ్ వ్యాఖ్యల దుమారం
9లో

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 81 పేజీలు: 12 వెల: 6.50



# కాశ్మీర్‌లో పర్యాటకులపై 'ఉగ్ర' దాడి

## అనంత్‌నాగ్ జిల్లా పహల్‌గాంవ్‌లో 27 మందిమృతి మరో 20 మందికి గాయాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 22 :** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు.. ప్రముఖ టూరిస్ట్ స్పాట్ పహల్ గాంవ్ పర్యాటకులను టార్గెట్ చేస్తూ కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 27 మందికిపైగా చనిపోయారు.మరో 20 మందిపరిస్థితి విషమంగా ఉంది. జమ్ముకశ్మీర్‌లో ఇటీవలికాలంలో జరిగిన అతిపెద్ద ఉగ్రకాల్పుల ఘటన ఇదేనని సిఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈసంఖ్య మరింతగాపెరగవచ్చని అంచనా. మృతుల్లో ఒడిశా, కర్ణాటకనుంచి వచ్చిన యాత్రీకులు కూడా ఉన్నారు. అంతేకాకుండా అమర్‌నాథ్ యాత్ర కావడంతో దేశంలోని పలు రాష్ట్రాలనుంచి వచ్చిన యాత్రీకులున్నారు. ఒడిశా, తమిళనాడు, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వచ్చిన యాత్రీకులు బైసారన్‌ప్రాంతంలో ఉన్నట్లు అంచనా. మరో 20 మందికి పైగా గాయాలయ్యాయి. మొత్తం 27మంది మృతి చెందారని తెలుస్తోంది. గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మిని స్విట్జర్లాండ్‌గా పేర్కొంటున్న పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని ఉగ్రమూకలు లక్ష్యంచేసుకున్నాయి. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి భారీగా భద్రతా బలగాలు చేరుకున్నాయి. కాల్పులు జరిపిన ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలప్రాంతంలో బైసరన్‌ప్రాంతంలో ఉన్న సుమారు 40 మంది పర్యాటకులను అటవీ ప్రాంతంనుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. ఆ తర్వాత విచక్షణారారహితంగా >>2



మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు వేంకటేశ్వరస్వామి ప్రతిమను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# అమిత్‌షాతో చంద్రబాబు భేటీ

## బిజెపి రాజ్యసభ సీటు తమిళనాడు అన్నామలైకి ఖరారు?

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సమగ్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉందని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి రాష్ట్రం చేపట్టిన ప్రతి కార్యచరణకు కేంద్రం మద్దతుగా నిలుస్తోందన్నారు.విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన చంద్రబాబు మంగళవారం ఢిల్లీలో పర్యటించారు.కేంద్ర అంతరంగిక (హోమ్) శాఖ మంత్రి అమిత్‌షాను ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు అమిత్‌షా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంటకుపైగానే అమిత్ షాతో చంద్రబాబు మాట్లాడారు. >>2

# కసిరెడ్డిపై సిట్ విచారణ పూర్తి

## రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరచనున్న సిట్



**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిపై సిట్ విచారణ ముగిసింది.సిట్ కార్యాలయంలో దాదాపు 12 గంటల పాటు విచారణ సాగింది. ఈ కేసుకు సంబంధించి సిట్ సేకరించిన ఆధారాలను చూపించి రాజ్ కసరెడ్డిని అధికారులు ప్రశ్నించారు. కొన్ని అంశాలు తనకు తెలియదని, సంబంధం లేదని కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి నుంచి సిట్ బృందం కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం రాజ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కసిరెడ్డిని విజయవాడకోర్టులో సిట్‌అధికారులు హాజరు పర్చనున్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ >>2

# నేడు టెన్త్ ఫలితాలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను నేడు ఉదయం విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. టెన్త్ రెగ్యులర్‌తో పాటు సార్వత్రిక విద్యాపీఠం పది, ఇంటర్మీడియట్ ఫలితాలు కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇక, ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 6.19 లక్షల మంది విద్యార్థులు >>2

# సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టు



**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ హయాంలో ముంబయి నటిపై నమోదైన అక్రమ కేసులో సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులును సిఐడీ పోలీసులు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో అరెస్ట్ చేశారు. జగన్ హయాంలో పిఎస్సార్ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. జగన్‌కు ఆయన అత్యంత సన్నిహితుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న ఆంజనేయులును హైదరాబాద్ నుంచి ఎపి సిఐడి కార్యాలయానికి తరలించారు. ముంబయి నటి కేసులో ఆయన్ను సిఐడి పూర్తి స్థాయిలో విచారించనుంది.
పిఎస్ఆర్‌తో పాటు పలు కీలకపత్రాలను సిఐడి పోలీసులు వెంట తీసుకొచ్చారు. ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న కేఆర్ సూర్యనారాయణను తుపాకితో బెదిరించారని పిఎస్ఆర్ ఆంజనేయులుపై గుంటూరు సిఐడి పిఎస్‌లో మరో కేసు నమోదయ్యింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని పిఎస్ఆర్ ఇంటి వద్ద సోమవారం సిఐడి పోలీసులు పరిశీలించారు. దీన్ని గమనించిన పిఎస్ఆర్ బేగంపేటలోని ఆయన >>2

# డిస్కంల ఆర్థిక పరిపుష్టికి సంస్కరణలు తప్పనిసరి

## కేంద్ర విద్యుత్‌మంత్రి శ్రీపాద యశోనాయిక్



మంగళవారం విజయవాడలో జరిగిన నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రమంత్రి శ్రీపాద యశో నాయిక్

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్లో విద్యుత్ రంగ సంస్కరణలపై వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్‌శాఖ మంత్రుల నాలుగవ సమావేశం మంగళవారం విజయవాడలోని ఓ సభా ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయిక్ అధ్యక్షత వహించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విద్యుత్ శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, సుస్థిరాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగంలో కీలక సంస్కరణల అమలుకు నాంది పలికినట్లు స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయిక్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక స్థితి, యాజమాన్య, నిర్వహణ సమస్యలను అధిగమించడానికి సమన్వయంతో సంస్కరణలు చేపట్టడం ఆవశ్యకమని అన్నారు. దీనికోసం రెగ్యులేటరీ సంస్కరణలు, రుణ పునఃరూపకల్పన, పునరుత్పాదక విద్యుత్‌ఇంటిగ్రేషన్, విద్యుత్ స్టోరేజి పరిష్కారాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ >>2

# ద్వితీయ విఘ్నం అధిగమించిన ఇస్రో

## అంతరిక్షంలో రెండోసారి ఉపగ్రహాల అనుసంధానం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** అంతరిక్షంలో రెండోసారి స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం విజయవంతంగా పూర్తయింది. ఇస్రో శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి ఈ ఉపగ్రహాలను ఒకచోటికి చేర్చారు. గతంలో ఇటువంటి డాకింగ్, అన్‌డాకింగ్ ప్రక్రియను సక్సెస్ చేసిన శాస్త్రవేత్తలు మళ్లీ కార్యక్రమాన్ని చేపట్టారు. పవర్ ట్రాన్స్‌ఫర్ కూడా ఈ ప్రక్రియలో విజయవంతంగా నిర్వహించారు. రెండవ ప్రదర్శన అనంతరం కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలను, ప్రత్యేకించి ఛైర్మన్ వి.నారాయణన్‌ను అభినందించారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా డిసెంబర్ 30న రెండు స్పేడెక్స్ జంట ఉపగ్రహాలను ప్రయోగించిన ఇస్రో వాటిని కొంచెం దూరంగా విడిచిపెట్టి అనంతరం దగ్గరకుచేర్చే ప్రక్రియ అనుసంధానాన్ని విజయవంతం చేసింది.
జనవరి 16న ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఆ తర్వాత మార్చి 13న దగ్గరగా ఉన్న ఉపగ్రహాలను మళ్లీ దూరం జరిపారు. ప్రస్తుతం రాబోయే రెండు వారాల్లో మరిన్ని కీలక ప్రయోగాలను భూకేంద్రాల నుంచి చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కేంద్ర యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్స్ డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

# విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళిక

## హోం మంత్రి అనిత ఆదేశాలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** వడదెబ్బ కారణంగా ఏ ఒక్క ప్రాణం పోకూడదు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్లే ఎపికి విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్షను నిర్వహించారు. వడగాల్పులు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై ఈ సమీక్షలో హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ వాతావరణ మార్పులకు తగ్గట్లు అధికార యంత్రాంగంసంసిద్ధంగా ఉండాలి. ప్రణాళికతో సమయం నిర్దేశించుకుని ముందు కెళ్లాలి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా ఉండే అవకాశంఉంది. గతేడాది నంద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నట్లు సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ మంత్రికి తెలిపారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళుతున్నట్లు సిడిఎంఎ డైరెక్టర్ సంపత్‌తెలిపారు,.రాబోయే రోజుల్లో



వడగాల్పులకు గల అవకాశాలపై హోంమంత్రి ఆరాతీసారు.సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు తెలిపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పాఠశాలల్లో నీటితో పాటు, ఎన్జీవో,విరాళాల ద్వారా మజ్జిగ పంపిణీకి ఏర్పాటు చేశామన్నారు. వడగాల్పుల ద్వారా వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం 5,145 పడకలను, 768 అంబులెన్సులు, సిద్ధం >>2



23-4pg2exHMNWJQERS.qxd:23-4pg2exHMNWJQERS.qxd 01/01/01 9:47 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌తో చంద్రబాబు భేటీ దృశ్యం

# కేంద్ర న్యాయశాఖ మంత్రితో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. కర్నూలులో ఏపీ హైకోర్టు అంశంపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో అమరావతి రాజధానిని అత్యాధునీకంగా అభివృద్ధి చేసే క్రమంలో నూతన హైకోర్టు భవనాల నిర్మాణం,డిజైనింగ్ తదితరంశాలపై సీఎం,కేంద్రమంత్రి మధ్య ప్రస్తావనకు వచ్చింది. కర్నూలు ప్రాంతంలో న్యాయవిశ్వవిద్యాలయం గురించి చర్చించారు.ఈ సందర్భంలోనే ఒక ఆస్తికర సంఘటన చోటు చేసుకుంది. కేంద్ర మంత్రి ఇంటి లోపల హాల్‌లో అందమైన సైకిల్ బొమ్మను ఎంపీ అప్పలనాయుడు గమనించారు. ఈ సమయంలో తమ తెలుగుదేశం పార్టీ సింబల్‌ను చూసి సంతోషంతో, చంద్రబాబు సమక్షంలోనే మంత్రితో ఉల్లాసంగా ఈ విధంగా అన్నారు, "సార్, మీ ఇంటి హాల్‌లో మా పార్టీ సింబల్ అయిన సైకిల్ బొమ్మ పెట్టుకున్నం దుకు ధన్యవాదాలు!" అని సరదాగా వ్యాఖ్యానించి అందరినీ నవ్వించారు.అప్పుడు రామ్మోహన్ నాయుడు ఒక ఆసక్తికరమైన విషయం వెల్లడించారు. "అప్పలనాయుడు, మీకు తెలుసా? మేఘవాల్ ఒకప్పుడు పార్లమెంటుకు సైకిల్‌పైనే వెళ్లే వారు!" అని చెప్పారు. ఈ మాట వినగానే సీఎం చంద్రబాబు ఎంపీ అప్పలనాయుడు పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. "అవును, మీరు చెప్పింది నిజమే! మన అప్పలనాయుడు కూడా తన ప్రమాణ స్వీకారం రోజు నుంచి ఈ రోజు వరకు సైకిల్‌పైనే పార్లమెంటుకు వెళ్తున్నారు. కాలుష్య నియంత్రణ గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందనీయం. అప్పలనాయుడు ఒక నిజమైన సమాజ సేవకుడు!" అని ప్రశంసించారు. ఈ మాటలు అక్కడున్న వారందరినీ ఆలోచింపజేశాయి. మే 2న ప్రధాని మోడీ అమరావతి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అమిత్ షాతో చంద్రబాబు చర్చించనున్నారు.

## కేంద్ర జల్‌శక్తి మంత్రితో చంద్రబాబు చర్చలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో సిఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. అట్లాంటా నుంచి ఢిల్లీ సోమవారం అర్ధరాత్రి కుటుంబసభ్యులతో కలిసి ఆయన ఢిల్లీ చేరుకున్నారు.రాత్రి ఆయన కుటుంబసభ్యులతో కలిసి తమకు కేటాయించిన నివాసంలో బసచేసారు.మంగళవారం ఉదయం నుంచి రాష్ట్ర సమస్యలపై పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఢిల్లీలో తొలుత కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ క్రమంలో బనకచర్ల, పోలవరం ప్రాజెక్టులపై చర్చించారు.ఈ ప్రాజెక్టు నిర్మాణాలవలన రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సాగు,మంచినీరు సమస్య తీరుతుందని చంద్రబాబుకేంద్రమంత్రి పాటిల్‌కి వివరించారు.

# కసిరెడ్డిపై సిట్ విచారణ పూర్తి

>> కసిరెడ్డి కీలక సూత్రధారిగా సిట్ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలుమార్లు రాజ్‌కు నోటీసులు ఇచ్చినప్పటికీ దుమ్మాకొట్టేశారు. సిట్ అధికారులకు సహకరించకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో అతడిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిన్న శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కసిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈరోజు తెల్లవారుజామున నాలుగు గంటల వరకు కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. మద్యం కుంభకోణానికి సంబంధించి వివిధ రూపాల్లో రాజ్‌ను విచారించారు. విచారణలో భాగంగా సాంకేతికపరమైన అంశాలతో పాటు మద్యం లావాదేవీలపై కూడా, డిస్టలరీ కంపెనీలకు అనుమతులు ఏ విధంగా ఇచ్చారు అనే దానిపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు. కొన్ని మంతనాలు చేసినట్టు కసిరెడ్డి ఒప్పుకున్నప్పటికీ మరికొన్నింటిలో తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొంత మంది నుంచి సేకరించిన స్టేట్‌మెంట్ల ఆధారంగా మరికొన్ని ప్రశ్నలు సంధించినప్పటికీ కసిరెడ్డి తనకు తెలియదు అనే సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మరోసారి ఈరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో విడతగా విచారణ జరిపారు. పదే పదే అనేక అంశాలు ప్రస్తావించినప్పటికీ కూడా కసిరెడ్డి పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు.

# మరో 3వేలు పెరిగిన పసిడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** భారత్‌లో బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇదంతా ట్రంప్ సుంకాల ప్రభావమేనని తెలుస్తోంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లు సవరణ ఫలితాలు కూడా బులియన్‌పై ప్రభావంచూపుతున్నాయి. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులన్నింటినీ విత్‌డ్రాచేసి బులియన్‌పైనే పెడుతుండటంతో ఒక్కసారిగా ధరలు పెరిగాయి. సోమవారం సాయంత్రం దేశ చరిత్రలో తొలిసారి లక్ష రూపాయలు దాటిన పదిగ్రాముల మేలిమి పసిడిధరలు తాజాగా మరో మూడువేలు పెరిగింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి రూ.1.03,016కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్స్ బంగారంధర 31.10 గ్రాములు బరువున్న బంగారం 3467 డాలర్లకు చేరింది. ఇక మల్టీకమోడిటీ ఎక్స్ఛేంజిలో కూడా పదిగ్రాముల పసిడి ధర లక్షరూపాయలకు చేరువయింది. నాలుగోట్రేడింగ్ సెషన్‌లోకూడా పసిడిధర పెరిగింది. జూన్‌నెల కాంట్రాక్టుధర మంగళవారం ఇంట్రాడేలో రూ.1899 పెరిగి రూ.99,178కి చేరుకున్నది. ఆ తర్వాత రూ.98,880కితగ్గింది. ఆగస్టు కాంట్రాక్టుధర రూ.99,800వద్దకొనసాగుతుండగా అక్టోబరు కాంట్రాక్టు గోల్డ్ మాత్రం ఏకంగా రూ.3వేలు పెరిగి లక్ష మార్కును దాటేసింది. పదిగ్రాముల 24 కేరట్ల బంగారంపై 3 వేలు పెరిగితే 22 కేరట్ల బంగారంపై 2750వరకూ పెరిగింది. సహజంగా అక్షయతృతీయకు ఎంతోకొంత బంగారం కొనుగోలు చేయడం ఆనవాయితీ. కానీ బంగారంధరలు రికార్డుస్థాయికి పెరగడంతో బయ్యర్లు వెనకడుగువేస్తున్నారు. బంగారం వర్తకుల్లోకూడా ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కొనుగోళ్లు తగ్గే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఒకవేళ ఇదేస్థాయిలో ధరలు కొనసాగితే ఆమేర అమ్మకాలపై కొంతమేర ప్రభావంపడే అవకాశం ఉందని నిపుణుల అంచనా. వడ్డీరేట్లసవరణ వల్లనేకాకుండా ఇటీవలే ఫెడ్‌రిజర్వు జెరోమ్‌పావెల్ ట్రంప్ విధిస్తున్న సుంకాలపై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. ఈ సుంకాల విధింపు, ట్రేడ్‌వార్‌లు అమెరికా ఆర్థికవ్యవస్థ పతనానికి దారితీస్తాయని, భవిష్యత్తులో మరింత చిక్కులను ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారుకూడా. భవిష్యత్తులో మరింతగాపెట్టుబడులు విత్‌డ్రా అవుతాయని,దీనివల్ల అనేక పరిశ్రమలు కూడా దారిమళ్లే ప్రమాదం లేకపోలేదని కూడా అమెరికాకు హెచ్చరికలుజారీచేసారు. దీనితో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల భద్రతకోసం అమెరికా పెట్టుబడులన్నింటినీ ఇతర మార్గాలకు మళ్లించారు. వీటిలో సురక్షిత మార్గంగా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. అందువల్లనే భారీ పెట్టుబడులు రావడంతో పసిడిధరలు కూడా చరిత్రలోనే కనీవినీ ఎరుగని స్థాయికి పెరిగిపోయాయి.



కాల్పులు జరిగిన ప్రాంతంలో భర్త మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య

# పర్యాటకులపై 'ఉగ్ర' దాడి

>> కాల్పులు జరిపారు. పహల్‌గామ్‌లో అమర్‌నాథ్ యాత్రికుల బేస్ క్యాంప్ ఉంటుంది. ఇప్పటికే అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యింది. ఇదే సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడం తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డ ఓ మహిళా టూరిస్ట్ సమాచారం ఇవ్వడంతో కాల్పుల ఘటన గురించి అధికారులకు సమాచారంఅందింది. ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులతో పాటు స్థానికులకు కూడా గాయాలైనట్టు తెలుస్తోంది.అయితే ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. జమ్ముకశ్మీర్ లోని కొన్ని ప్రాంతాల్లో అసలు ఉగ్రవాదుల జాడ ఉండదు. పహల్‌గాంవ్ కూడా అందులో ఒకటి. ఇక్కడికి దేశ విదేశాల నుంచి టూరిస్టులు తరలివస్తుంటారు.మార్చిలో భారీగా మంచు కురియడంతో ఆ ప్రాంతానికికి భారీగా టూరిస్టులు తరలివచ్చారు. ట్రెక్కింగ్ వెళ్లిన టూరిస్టులను టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. పహల్గాం ఆసుపత్రిలో తొమ్మిది మంది బాధితులు చేరారు. 38 రోజులపాటు కొనసాగే అమర్‌నాథ్‌యాత్ర జులై 3నుంచి ప్రారంభం కానున్నది. దేశవ్యాప్తంగా లక్షలమంది యాత్రీకులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కిలోమీటర్లమేర ఉండదా 14కిలోమీటర్లు మార్గం గండేర్బాల్ జిల్లామీదుగానే ఉంటుంది. ఈ క్రమంలోనే పర్యాటకులపై ఉగ్రవాదులు దాడికి దిగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కాల్పుల శబ్దాలు వినిపించడంతో వెంటనే భద్రతా బలగాలు ఆప్రాంతానికి చేరుకున్నాయి. గాయపడిన వారిని హెలికాప్టర్‌ద్వారా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు విదేశీయులుకూడా ఉన్నారు.పహల్‌గాంవ్ సంఘటనపై ప్రధానిమోడీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. అందుకు భారీ మూల్యం తప్పదని, ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా తీవ్రంగా అణిచివేస్తామని ప్రకటించారు. నిందితులను చట్టంముందుకు తీసుకురాక తప్పదని చెప్పారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే శ్రీనగర్‌కువెళ్లి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించడంతో అమిత్‌షా ప్రత్యేక విమానంలో శ్రీనగర్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ ఈ ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులను ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. అమాయక పౌరులను టార్గెట్‌గా చేసుకుని వారిపై కాల్పులు జరపడం ఎంతమాత్రం తగదని యాత్రీకులే లక్ష్యంగా దాడులుచేయడం క్షమించరాని నేరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢసంతాపం తెలిపారు. జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా వెంటనే సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని అక్కడి అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఇదిలా ఉంటే కర్ణాటక ప్రభుత్వం ఒక పోలీస్ అధికారుల బృందాన్ని పహల్‌గాంవ్‌కు పంపించి కాల్పుల్లో మృతిచెందిన కర్ణాటక యాత్రీకులను తీసుకువచ్చేందుకు పంపించింది. లోక్‌సభలో విపక్షనేత రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీతోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలు కూడా ఈ కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండించారు.

# అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

>> వచ్చే నెల2న ప్రధాని ఎపి రాజధాని అమరావతికి రానున్న నేపథ్యంలో చేస్తున్న ముమ్మర ఏర్పాట్లు, బందోబస్తు,అవసరాన్ని రోడ్‌షోకు సంబంధించిన అంశాలు వివరించారు. ఎపి నుంచి రాజ్యసభకు జరుగనున్న ఎన్నికలల్లో ఎన్‌డిఎ కూటమి తరపున బిజెపి అభ్యర్థిని నిలబెట్టే అంశంపై కుడా అమిత్‌షా చంద్రబాబుతో మాట్లాడినట్లు సమాచారం తమిళనాడుకు చెందిన అన్నామలైను ఎపి నుంచి అసెంబ్లీకి పోటీ పెట్టాలనే అంశంపై సిఎం, అమిత్‌షా మధ్య కీలక చర్చ వచ్చిందంటున్నారు.ఇందుకు కూటమి సమిష్టి నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి వారు వచ్చారంటున్నారు.అమిత్‌షాతో సిఎం చంద్రబాబు ఎపి అభివృద్ధికి ఎన్నికల్లో నిర్దేశించిన 10 సూత్రాలకు అనుగుణంగా అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలకు సహకారం విభజన హామీలకు అనుగుణంగా నిధుల విడుదల,అమరావతికి మరిన్ని నిధుల విడుదల చేయడం ద్వారా నిర్మాణానికి అండ.అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పోలవరానికి నిధులు కేటాయింపు తదితరంశాలపై వినతిపత్రం ఇచ్చారంటున్నారు. అమిత్‌షా నుంచి సిఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. ఆయనకు శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికగా అందజేసారు అనంతరం మీడియాతో సిఎం చంద్రబాబు మాట్లాడారు..రాజధాని నగరం అమరావతి, పోలవరం ప్రాజెక్ట్.విశాఖ స్టీల్స్ తదితరంశాల్లో కేంద్రం మంచి సాయం అందిస్తుందన్నారు.ఇక తాజా ఆర్థిక ప్రణాళికలోను ఎపికి భారీగానే నిధులు కేటాయించారు. వికసిత్ భారత్ 2047 గమ్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2025-26 బడ్జెట్, ఎపికి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు. ఇప్పటికే ప్రపంచమంతా మన దేశం వైపు చూస్తోందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపికి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ఏఐ, గ్రీన్ ఎనర్జీ వంటి వినూత్నమైన పాలసీలతో మోడీ ప్రభుత్వం ముందుకెళుతోంది. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని తెలుగుకవి గురజాడ అప్పారావు చెప్పిన సూక్తిని బడ్జెట్ తొలి వ్యాఖ్యాల్లో ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అమరావతికి ఈ ఏడాదిలోనే రూ. 15 వేల కోట్లు కేటాయించబోతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇచ్చి కేంద్రం ఆదుకుంటుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు ప్రకటించిన కేంద్రం ఈ బడ్జెట్‌లో రూ. 5,936 కోట్లు కేటాయించింది. విశాఖ స్టీల్‌ను ఆదుకునేందుకు బడ్జెట్‌కు ముందే కేంద్రం రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఈ బడ్జెట్ లో రూ. 3,295 కోట్లు కేటాయించారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, విశాఖచెన్నై కారిడార్ కు రూ.285 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు ప్రకటించారు. గత విధ్వంస పాలనతో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కుపోయింది. విభజనతోనే కాదు... గత ప్రభుత్వ విధ్వంసంతో ఎపి దెబ్బతింది. సంపద దోచుకునేవాళ్లు కాదు... పంచేవాళ్లు కావాలి. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాము.10నెలల్లో దగ్గర రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళుతున్నాము. దావోస్ పర్యటన విజయవంతమైంది. పలు అంతర్జాతీయ పరిశ్రమలు ఎపికి రాబోతున్నాయి. ఉద్యో, ఉపాధి కల్పన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ప్రజలకు అందిస్తున్నాము. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, అగ్రికల్చర్, జీరో పావర్టీ, ఎంఎస్ఎంఇల విషయంలో కేంద్రం ఆలోచనలకు తగ్గట్టు ఎపి అనుసరిస్తోంది. కొందరు రాజకీయ లబ్ధి కోసం బడ్జెట్‌లో ఎపికి చేసిన కేటాయింపులపై విమర్శలు చేస్తున్నారు. బడ్జెట్‌లో ఎపి పేరు ప్రస్తావనపై మాట్లాడుతున్నారు. కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించి ఆదుకోవడం ముఖ్యం కానీ ప్రతిసారీ పేరు చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్రం ఇచ్చే చేయూతతో దేశంలోనే ఎపిని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం.ఢిల్లీ మన రాజధాని. మనందరి ఆత్మ గౌరవం. మన దేశానికి వచ్చే విదేశీయులు ముందుగా వచ్చేది ఢిల్లీకే. గత పదేళ్లుగా పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రపంచంలోనే అత్యధిక వెదర్ పొల్యూషన్, పొలిటికల్ పొల్యూషన్ ఢిల్లీలోనే ఉంది. చేసిన పనులు ఫలితాలు ఇవ్వకపోవడంతో కేజ్రీవాల్ ఏవేవో చెప్పి ప్రజల్ని పొల్యూట్ చేయాలని చూస్తున్నారు. ఢిల్లీ గల్లీల్లో మురికినీరు, మంచినీరు కలిసిపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారు. ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తోంది. యమునా నది మొత్తంగా కలుషితమైంది. వాయు కాలుష్యం అయితే భరించలేని స్థితిలో ఉంది. ఢిల్లీకి ఎవరూ వచ్చేందుకు ఇష్టపడటం లేదు. బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కనుక ప్రజలు ఆవ్‌ఆద్మీకి అధికారం అందించారన్నారు.ప్రధాని మోడీ సహకారంతో ఈ నగరం అత్యంత అభివృద్ధి సాధిస్తుందన్నారుజ సీఎం చంద్రబాబు అన్నారు. రెండు నెలల బిజెపి పాలనలో ఢిల్లీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటుసంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి ఎంపీలు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాలు

>> హాజరయ్యారు. విద్యార్థులు తమ ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. అలాగే మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009 ద్వారా కూడా తెలుసుకోవచ్చు.దీనికోసం ముందుగా ఈ నెంబర్ మీ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి. వాట్సాప్ ఓపెన్ చేసి ఈ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపించాలి. వెంటనే మీకు సర్వీసెస్ ఎంపిక చేసుకోమని వస్తుంది. అందులో ఎడ్యుకేషన్ సర్వీసెస్ క్లిక్ చేస్తే పదో తరగతి ఫలితాల లింక్ కన్పిస్తుంది. ఇది క్లిక్ చేసి మీ పుట్టిన తేదీ, హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే, ఫలితాలు పీడీఎఫ్ రూపంలో వస్తాయి.

## వారం - వర్జ్యం

తేది : 23-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.దశమి సా.4.37
ధనిష్ఠ మ.12.03
వర్జ్యం సా.6.52-8.22
దు.ఉ.11.41-మ.12.31
శుభసమయం : ఉ.9.30-10.15,సా.5.00-6.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాంచారం అందుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృషభం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురువుతాయి.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకాలు పెడతాయి. ఋణబాధలు తప్పవు. శుభవార్తలు వింటారు.

**సింహం:** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కారించు కుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**కన్య:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**తుల:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** ఆర్థిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. మిత్రులని కలిసి కీలక సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మకరం:** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. జీవితభాగస్వామి నుండి ధన లాభం పొందుతారు.

**కుంభం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు.

**మీనం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ముందస్తు ప్రణాళిక

>> చేయడమే కాకుండా వైద్యులకు తగు శిక్షణనిచ్చి అప్రమత్తంగా ఉంచినట్లు వైద్యశాఖ అధికారి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 నగరాలలో వడగాల్పుల అప్రమత్తత దిశగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. వడాల్పులతో మృతి చెందిన వారికి రూ.4 లక్షల పరిహారంముందస్తు వర్షాలు వస్తే జలవనరుల శాఖ అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి అనిత. ప్రజా క్షేమం కోసం అధికారులంతా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో డ్రైనేజ్ వ్యవస్థ, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టకపోవడమే విపత్తులకు కారణమన్నారు. గ్రామస్థాయిలో ఆపదమిత్రలను సంసిద్ధంగా ఉంచాలని ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ విభాగానికి ఆదేశాలు జారీచేశారు. ప్రమాదాలు సంభవించినపుడు గోల్డెన్ అవర్‌లో వీలైనన్ని ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రాణాలు కాపాడడం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టే ఫైర్, ఎస్డీఆర్ఎఫ్ విభాగాలకు ఆర్థిక సాయం పెంపుపై చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి, ఏపీఎస్డీఎంఏ ఎండీ రోణంకి కూర్మనాథ్, కార్మిక శాఖ అడిషనల్ సెక్రటరీ గంధం చంద్రుడు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ (సీడీఎంఏ) పి.సంపత్, అగ్నిమాపక సంస్థ ఆర్ఎఫ్ఓ జిలాని, ఏపీఎస్డీఆర్ఎఫ్ ఐజీ రాజకుమారి, ఎన్టీఆర్ కమిషనరేట్ డిసిపి కెజివి సరిత, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్పొరేషన్ ఇడి నాగరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

**టిడిపి ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదు**

టిడిపి ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. తాము కూడా చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నామని అప్పుడు కూడా తమపై కేసులు నమోదయ్యాయని చెప్పారు. తమవల్ల ఏ ఆఫీసర్ కూడా ఇబ్బంది పడిన పరిస్థితి లేదన్నారు. తప్పుడు పనులు చేయడం వల్ల అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. తప్పుచేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. గతప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రితో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందే. గత ప్రభుత్వంలో తప్పుచేసిన వారి పట్ల చట్టపరంగానే వెళ్తున్నాం. వారి సర్కార్‌లో పనిచేసిన ఆఫీసర్‌ల అరెస్ట్‌లపై వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మివంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారు టిడిపి సర్కార్‌లో పనిచేసిన అధికారులు ఏనాడూ ఇబ్బంది పడలేదని అనిత వివరించారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారేకానీ అధికారుల అరెస్ట్ జరగలేదని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా జనంలోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞాపన మేరకే డోర్ డెలివరీ హత్య కేసులో పునర్ విచారణ జరుగుతోందని అనిత స్పష్టం చేశారు.

# ఆంజనేయులు అరెస్టు

>>వియ్యంకుడి ఇంటికెళ్లారు. ఉదయం 5 గంటలకు ఆంజనేయులును సిఐడి అరెస్టు చేసింది. అక్కడి నుంచి మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌కు పిఎస్ఆర్‌ను తీసుకెళ్లి సోదాలు నిర్వహించారు. తదనంతరం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు సీతారామాంజనేయులును ఏపీకి తరలించారు. ఈ కేసులో ఆయన్ను పూర్తి స్థాయిలో సీఐడీ విచారించనుంది. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేశారు. విజయవాడ మాజీ సిపి కాంతిరాణాటాటా, ఐపిఎస్ విశాల్ గున్నితో పాటు ఆంజనేయులు సస్పెన్షన్‌లో ఉన్నారు.

**సస్పెండ్ అయినా వారితోనే దోస్తీ:**

సస్పెన్షన్‌లో ఉన్నా వైఎస్సార్సీ అంటకాగుతున్నారని ఆంజనేయులుపై ఆరోపణలున్నాయి. జగన్ పాలనలో జరిగిన కుంభకోణాల్లో నిందితులు తప్పించుకునే విధంగా పిఎస్సార్ సలహాలు ఇస్తున్నారనే ప్రచారం పోలీసు శాఖలోనే బలంగా వినిపిస్తోంది. వైఎస్సార్సీ ప్రభుత్వ అక్రమాల నిందితులు నోటీసులకు ఎలా సమాధానం ఇవ్వాలి, విచారణ నుంచి ఎలా తప్పించుకోవాలి, పరారీలో ఉంటే ఆచూకీ దొరక్కుండా ఎలా జాగ్రత్తపడాలి లాంటి సలహాలు, సూచనలు ఇస్తూ ఆంజనేయులు తన స్వామిభక్తి చాటుకుంటూ వస్తున్నారని ఇటీవల పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. ఈ తప్పుడు కేసులో తనతోపాటు తన తల్లిదండ్రులను జైలు పాల్జేశారని ముంబయి నటి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పోలీసులపై, కుక్కల విద్యాసాగర్‌పై 2024 ఆగస్టులో ఫిర్యాదు చేశారు. నటి ఫిర్యాదుపై విద్యాసాగర్‌తో పాటు ముగ్గురు ఐపిఎస్‌లపై విజయవాడలో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఏ1గా విద్యాసాగర్, ఏ2గా పి. సీతారామాంజనేయులు (పిఎస్ఆర్), ఏ3గా కాంతిరాణా, ఏ4గా వెస్ట్‌జోన్ పూర్వ ఎసిపి హనుమంతురావు, ఏ5గా ఇబ్రహీంపట్నం పూర్వ సిఐ సత్యనారాయణ, ఏ6గా విశాల్‌గున్నీ పేర్లను పోలీసులు చేర్చారు. విద్యాసాగర్‌తో అధికారులు పి. సీతారామాంజనేయులు, కాంతి రాణా, విశాల్‌గున్నీ వైస్సార్సీ నేత కుక్కల విద్యాసాగర్‌తో కుమ్మక్కై కాదంబరీ జెత్వానీని అక్రమంగా అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. తన ఆస్తిపై జత్వానీ తప్పుడు ఒప్పంద పత్రాన్ని సృష్టించి, ఇతరులకు విక్రయించినట్లు 2024 ఫిబ్రవరి 2న ఇబ్రహీంపట్నం ఠాణాలో విద్యాసాగర్ ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు పెట్టారు. అయితే ఈ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అంతా సీతారామాంజనేయులుగా తేలింది. ముఖ్య నేత చెప్పగానే రంగంలోకి దిగిన పిఎస్ఆర్, కాదంబరిపై ఏ కేసు పెట్టాలి, ఎలా అరెస్టు చేయాలి, ఎవరెవరిని భాగస్వాములను చేయాలో ఆయనే చూసుకున్నారు. దీంతో పీఎస్ఆర్‌తో పాటు కాంతిరాణా, విశాల్ గున్నీ, స్థానిక దర్యాప్తు అధికారి వరకూ అందరిపైనా ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంది.

# సంస్కరణలు తప్పనిసరి

>> కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా టారిఫ్‌ల సమీక్ష తోపాటు ఎపిటిఇఎల్ లాంటి సంస్థలను శక్తివంతం చేయడం, టారిఫ్ ఆర్డర్లు, నెట్ మీటరింగ్ విధానాలను సరళీకృతం చేయడం లాంటి చర్యలను చేపట్టడం ద్వారా డిస్కంలను నష్టాల బారి నుంచి గట్టెక్కించవచ్చని సూచించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ విస్తరణకు రూపొందించాలని పేర్కొన్నారు. స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని పేర్కొన్నారు. రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరా లాల్ నగర్ మాట్లాడుతూ రాజస్థాన్‌లో పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా 202526 నాటికి 36,700 మెగావాట్ల రూఫ్ టాప్ సోలార్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 77 లక్షల మందికి పైగా వినియోగదారులకు నెలకు 150 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

మహారాష్ట్ర మంత్రి మేఘన సకోరే బోర్డికర్ మాట్లాడుతూ మహావితరణ సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థిరమైన పరిష్కారాలకు మద్దతు ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఉత్తరప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి అరవింద్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ కు తగిన విద్యుత్ పంపిణి వ్యవస్థను నిర్మించాలంటే పెద్ద మొత్తంలో పెట్టుబడులు అవసరమని ఇందుకు తక్కువ వడ్డీరేట్లతో ఋణం అవసరమని పేర్కొన్నారు. అధిక ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని, బొగ్గు కేటాయింపులను ఆచరణాత్మక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగానికి అవసరమైన ఆర్థిక స్థిరత్వం కోసం వ్యయాధారిత టారిఫ్ విధానం అనివార్యమని స్పష్టం చేశారు. అదే విధంగా ఆర్థిక భారం తగ్గించేందుకు డిస్కంలు చేసిన అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీసీఎల్ (మధ్యప్రదేశ్) ఎండీ అవినాష్ లావానియా, ఎఐడిఎ (ఆల్ ఇండియా డిస్కమ్స్ అసోషియేషన్) మరియు మాజీ ఇంధన శాఖ కార్యదర్శి, భారత ప్రభుత్వం డీజీ అలోక్ కుమార్, కేంద్ర ఇంధన శాఖ సంచాలకులు ప్రణవ్ తయల్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలీ షా, ప్రైవేట్ కార్యదర్శి మహేశ్ జివాడే, జేఎస్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ . శశాంక్ మిశ్రా, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, ఎపి సిపిడిసిఎల్ సిఎండి ఏకేవీ భాస్కర్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇతర ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

**విద్యుత్ రంగం బలోపేతానికి తక్షణ ఆర్థిక సాయం అవసరం**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రాన్ని కోరారు. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయక్ కు మెమోరాండాన్ని అందజేశారు. ఎపి పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం కేంద్రం అందించాలని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్‌ను జాతీయ గ్రిడ్‌కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్.పీ కుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్‌పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ ఛార్జీల నుండి మినహాయించాలని కేంద్ర మంత్రి నాయక్‌కు మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్.. వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

GNT 3RD PAGE.qxd:23-04Pg3exHMNWJQEKTR.qxd 01/01/01 9:17 AM Page 1



# అమెరికాలో క్లౌడ్ కంప్యూటింగ్ రంగంలో విప్లవాత్మక కృషిచేసిన సాయిరోహిత్

**పుత్తూరు రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణానికి చెందిన గర్వకారణమైన సంఘటన మన ఊరికి చెందిన సాయిరోహిత్ తుమ్మరకోటి, మాజీ ఎంపీడీవో తుమ్మరకోటి కుప్పారావు మనవడు, అమెరికాలో క్లౌడ్ కంప్యూటరింగ్, హెల్త్‌కేర్ టెక్నాలజీ రంగాల్లో చేసిన విశేష కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఒక ప్రముఖ ఐటీ నిపుణుడిగా, రచయితగా పేరుగాంచిన సాయిరోహిత్ రచించిన పీఈజీపి క్లౌడ్ 3, మోడరన్ ఎంటర్‌ప్రైజస్ సెల్యూషన్ గైడ్ అనే పుస్తకాన్ని టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ, కింగ్స్‌విల్ వంటి విశ్వ విద్యాలయాలు తమ గ్రంథాలయాల్లో చేర్చాయి. ఈ పుస్తకం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణులకు మార్గదర్శకంగా ఉపయోగపడుతోంది. ప్రస్తుతం సాయిరోహిత్ హెచ్‌సీఏ హెల్త్‌కేర్‌లో కన్సల్టెంట్ అప్లికేషన్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన అభివృద్ధి చేసిన వన్‌కాలజీ, గ్రిల్ అప్లికేషన్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు సహాయపడుతోంది. అలాగే కోవిడ్-19 సమయంలో లక్షల మందికి సేవలందించిన వ్యాక్సిన్ ట్రాకర్, ప్రొవైడర్ లైఫ్ సైకిల్ మేనేజ్‌మెంట్(పీఎల్ఎం)క్లెయిమ్ ఆటోమేషన్ వంటి అత్యాధునిక పరిష్కారాల్లో ఆయన కీలకపాత్ర పోషించారు. అమెరికాలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసిన సాయిరోహిత్, అనేక అంతర్జాతీయ పరిశోధనా వ్యాసాలు ప్రచురించడంతో పాటు పేటెంట్లు కూడా దాఖలు చేశారు. ఆధునిక క్లౌడ్ వేదికల రూపకల్పన ద్వారా ఆరోగ్య సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచడమే ఆయన పరిశోధనల ప్రధాన లక్ష్యం. పుత్తూరు పట్టణానికి చెందిన యువతగా సాయిరోహిత్ అందుకున్న ఈ గౌరవం, మన ఊరి పేరు ప్రపంచ వ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడంలో ఒక గొప్ప ఘనత, ఆయన విజయాలు స్థానిక యువతకు ప్రేరణగా నిలుస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. పుత్తూరు ప్రజల తరపున సాయిరోహిత్ తుమ్మరకోటికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ మరిన్ని విజయాలను కోరి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎపిఎంఎస్ఎంఇ ఆధ్వర్యంలో వర్క్‌షాప్

**- ఇంటికో వ్యాపారవేత్తను రూపొందించాలన్న సిఎం ఆశయానికి ముందడుగు**




సమావేశంలో మాట్లాడుతున్న ఎపి ఎంఎస్ఎంఇ గౌరవాధ్యక్షుడు బాయన వెంకటరావు

**విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** నేడు విజయవాడలో ఆటోనగర్‌లో ఏపిఎంఎంఇ ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీస్, ఫైనాన్సింగ్, సబ్సిడీ, మరియు ఆపర్చునిటీస్ అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు ఏపి ఎంఎస్ఎంఇ గౌరవాధ్యక్షులు బాయన వెంకటరావు తెలిపారు. మంగళవారం విజయవాడలోని ఏపి ఎంఎస్ఎంఇ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్త వుండాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, గౌరవ అతిథిగా తమ్మిరెడ్డి శివ శంకర్ రావు, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ లు పాల్గొంటారన్నారు. సంస్థ సిఇఒ డా శేఖర్ బాబు గద్దం, ఐఎఫ్ఎస్ ముఖ్య అంశాలను ప్రస్తావిస్తారన్నారు. సాంకేతిక అంశాలపై బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజిన్ ఎండి ముమ్మడి శేషశాయి, జిఎం ముమ్మడి పవన్ కుమార్‌లు ప్రసంగిస్తారన్నారు. హైదరాబాద్‌లోని బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో బ్యాంకర్లు, నూతన వ్యాపారం చేయాలనుకునే ఆసక్తి కలవారు పాల్గొని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎంఎస్ఎంఇ ప్రెసిడెంట్ డి దుర్గాప్రసాద్, సంస్థ ఇసిఎం గద్దె సాంబశివరావు, బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్ ఎండి ముమ్మడి శేషసాయి పాల్గొన్నారు.

# జువ్వలదిన్నెలో అనధికారికంగా లేఔట్లు

**- అక్రమంగా గ్రావెల్ తరలింపు**



**బిట్రగుంట (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలో పుట్టగొడుగులుగా అనధికార లేఔట్లు వెలుస్తున్నాయి. ఈ లేఔట్లకు అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నా ఎటువంటి చర్యలు లేకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మట్టి తరలింపులో అధికార పార్టీ నాయకులతో పాటు స్థానిక అధికారులకు వాటాలు అందుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక అధికారులకు జేబులు నిండటంతో అక్రమ లేఔట్లను ప్రోత్సహిస్తూ వారి అరాచకాలను చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న స్థానిక రెవెన్యూ అధికారులు గతంలో అనేక లేఔట్లకు పర్మిషన్ లేదని జెసిపి తో ధ్వంసం చేసి మరి ఇప్పుడు ఎందుకు మోనం వహిస్తున్నారో అర్థం కావటంలేదు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ లేఔట్లను ఆపి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నటువంటి స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

# ఎఐతో భవిష్యత్తు తరాలకు సంస్కృత జ్ఞానం

**తిరుపతి విద్య, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ద్వారా భవిష్యత్తు తరాలకు సంస్కృత జ్ఞానాన్ని అందించవచ్చునని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. జాతీయ సంస్కృత వర్సిటీ, సీడ్యాక్ సంస్థ సంయుక్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును వర్సిటీలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటర్ డిసిప్లీనరీ రీసెర్చ్ ఎస్ఈపీ2020 ప్రకారం నూతన ఆవిష్కరణలవైపు విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. చెన్నై ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి వర్చువల్ విధానం ద్వారా సదస్సునుద్దేశించి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను సంస్కృత శాస్త్రాలతో సమన్వయం చేసి సరికొత్త లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రాలలో కృత్రిమ మేధస్సు వినియోగంతో పాటు సంస్కృతంలో ఏఐ ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సీడ్యాక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ సంస్కృత వ్యాకరణం, పదనిర్మాణం వంటి అంశాల్లో కృత్రిమ మేధ వినియోగంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కేవీ నారాయణరావు, విభాగాధిపతి కే గణపతి భట్, తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ కృష్ణ ప్రపూర్ణ, డాక్టర్ కాళిదాసు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ చంద్రశేఖరం, ప్రొఫెసర్ శ్రీధర్, డాక్టర్ మేరి నంజాత, నాగలక్ష్మీ, ప్రసన్న, నంకీర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్‌తో సిఎం చంద్రబాబు భేటీ



**విజయవాడ,ఏప్రిల్ 22.ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌ను కలిసారు. రాష్ట్రానికి సంబంధించి పలు వాణిజ్య అంశాలను ఆయన బేటీలో ప్రస్తావించారు. జీఎస్టీ వృద్ధి రేటు అంశాలను వివరించారు. రాష్ట్ర వాణిజ్య అవసరాలను వివరిస్తూ కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వినతి పత్రం పెంచారు. వాణిజ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు ప్రాజెక్టు ఏర్పాట్లు. పోర్టుల నుంచిజాతీయ రహదారుల అనుసంధానం, విమానాల కాంబో సర్వీసులు, ఇతరంశాలను వివరించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి దగ్గర సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. భేటీలో కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు. చంద్రశేఖర్ గారు, ఎంపీలు. పాల్గొన్నారు.

# గోడలు కూలి ఇద్దరు కూలీలు మృతి

**గూడూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా గూడూరు మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో చికెన్ వలి అనే వ్యక్తికి సంబంధించిన స్థలంలో చేపట్టిన గోడ నిర్మాణంలో భాగంగా మంగళవారం పునాదులు తీస్తుండగా ఆకస్మాత్తుగా మట్టి గోడలు విరిగి కింద పడడంతో పని నిమగ్నంలో ఉన్న గౌండ సోమన్న (38), బోయ మద్దు (25) అనే ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. వీరికి చికిత్స నిమ్మత్తం వెంటనే మండలంలోని పెంచికలపాడులో ఉన్న విశ్వభారతి ఆసుప్రత్తికి తరలించగా అప్పటికే వారు మృతి చెందారని అక్కడి డాక్టర్లు ధృవీకరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే గూడూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఆ తరువాత మృత దేహాలకు పోస్టు మార్టం నిమ్మత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో మరణించిన గౌండ సోమన్నకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

అలాగే బోయ మధుకు భార్య ఉంది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తమ వారు ఇంటి నిర్మాణంలో మృతి చెందిన కుటుంబాలకు పెద్దదిక్కు లేకుండా పోయిందని వారికి ఇక దిక్కెవ్వరని కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యంతమయ్యారు.

ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే చంద్రన్న భీమా కింద ఆర్థిక సహాయంను అందించాలని బాధిత కుటుంబాలు, గ్రామ పెద్దలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పరిశోధనా ఫలాలు రైతులకు అందాలి

**- జాతీయ సదస్సులో భారతీయ పరిశోధన మండలి డిప్యూటి డైరెక్టర్**



**తిరుపతి విద్య ఏప్రిల్ 22 ప్రభాత వార్త** క్షేత్రస్థాయిలో వ్యవసాయ పరిశోధనా ఫలితాలు త్వరితగతన రైతులకు అందించేలా చర్యలు చేపట్టాలని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్ బీర్ సింగ్ సూచించారు. ఎన్జీరంగా ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రెండు రోజులపాటు పీజీ విద్యార్థులకోసం బ్రిడ్జింగ్ సైన్స్ సస్టైనబులిటీ ఫుడ్ సెక్యూరిటీ అనే అంశంపై జరిగే జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన సంస్థలు, వ్యవసాయ విశ్వ విద్యాలయాల మధ్య సమన్వయంతో వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను అధికమించడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ పరిశోధనలలో రైతుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పరిశోధనా ప్రణాళికలలో వారి అనుభవాలను పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. వనరులకు అనుగుణంగా పరిశోధనలు సాగిస్తూ ఫలితాలను రైతులకు శీఘ్రంగా చేరవేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలన్నారు. అనంతరం మహారాష్ట్ర వసంతరావు నాయక్ మారట్వాడ కృషి విద్యాపీఠ్ వీసీ ప్రొఫెసర్ ఇంద్రామణి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను వ్యవసాయ పరిశోధనలతో అనుసంధానించడం ద్వారా వ్యవసాయ పరిశోధనలకు వెచ్చించే సమయాన్ని తగ్గించి తద్వారా మరిన్ని సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు చూపచ్చు అని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తి, నాణ్యమైన పోషక ఆహార ఉత్పత్తులు అందించడం, వాతావరణ మార్పుల ఆధారిత పరిశోధన వంటి మెరుగైన ఫలితాలు పొందవచ్చన్నారు. ఎన్జీరంగా వర్సిటీ వీసీ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ జాతీయ కాన్ఫరెన్స్ లలో పాల్గొనడం ద్వారా వ్యవసాయ విద్యార్థులు వివిధ పరిశోధనా సంస్థలు విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధన అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ రంగ సవాళ్లను సమగ్రంగా అధ్యయనం చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ సదస్సులో తంజావూరు నిఫ్టీ ఇన్ డైరెక్టర్ డాక్టర్ బి పలని ముత్తు, పీజీ డీన్ డాక్టర్ ఏవి రమణ, కళాశాల అసోసియేట్ డాక్టర్ ఎంవీ రమణ, డాక్టర్ డి సుబ్రహ్మణ్యం, ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ హరికిషన్ సుదిని, డాక్టర్ మనీష్ కే పాండే, ఏడీఆర్ డాక్టర్ సుమతి, డాక్టర్ రమణ మూర్తి, అధ్యాపకులు, పలు వర్సిటీల నుంచి 762 మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలలో యువకుడు ఆత్మహత్య

**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏ కారణాలో తెలియదు...ఎక్కడ నుండి వచ్చాడో చిరునామా లేదు. ఓ యువకుడు(26)తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో గుడ్డతో ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యానవనంలోపల యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మృతుని వద్ద ఎలాంటి ఆదారాలు గానీ లేవు. మృతుడు టీ చొక్కా, ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. కుటుంబకలహాలుగానీ, ప్రేమవిఫలంతోగానీ ఈ దారుణానికి పాల్పడివుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. టిటిడి విజిలెన్స్ ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## రాజధాని అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు!

విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:రాజధాని అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారుచేసేందుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ మేరకు డీపీఆర్ రూపకల్పన కోసం కన్సల్టెన్సీల నుంచి ప్రతిపాదనలు కోరుతూ ప్రకటన జారీచేసింది. రాజధానిలోని నీరుకొండ వద్ద ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. విగ్రహం తయారీతోపాటు సమీప ప్రాంతాల్లో ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను డీపీఆర్ లో పొందుపర్చాల్సిందిగా అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్‌లో కోరింది. మే 14 లోగా ఆర్ ఎఫ్ పీ సమర్పించాలని కోరుతూ ప్రకటన విడుదల చేసింది. విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్ తోపాటు రాజధానిలోని ప్రధాన ఆర్టిరియల్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసమూ డీపీఆర్ లు రూపొందించాలని నిర్ణయించారు.

# తిరుమల సమాచారం

## మే 6నుండి పద్మావతిపరిణయోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాత వార్తప్రతినిధి:** వైకుంఠం నుండి భూలోకానికి శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడుగా వేంచేసిన తొలిరోజుల్లో నారాయణ వనంలోని పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపిస్తూ తిరుమలలో మూడు రోజులు పద్మావతి పరిణయోత్సవాలు నిర్వహించడం పరిపాటి. మేనెల 6వతేదీ నుండి 8వతేదీ వరకు మూడురోజులు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో పరిణయోత్సవమండపంలో ఈ వేడుకలు జరిపిస్తారు. పరిణయోత్సవాల్లో తోలి రోజు మలయప్పస్వామి గజవాహనంపై, రెండవరోజు అశ్వవాహనంపై. మూడోరోజు గరుడ వాహనంపై పరిణయమండపానికి వేంచేపుచేస్తారు. మనోవైపు శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయమండపం చేరుకుంటారు. అక్కడ కల్యాణోత్సవ ఘట్టం, పూబంతులాట, నివేదనలు, కొత్తవస్త్రాలు ధరింపజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మూడురోజులు పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## గోవిందనిలయంలో స్తంభించిన లిఫ్ట్

**- లోపలే ఉండిపోయిన భక్తులు**



**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి** ఏడుకొండల వెంకన్న దర్శనార్థం వచ్చిన తమిళనాడు భక్తులు తిరుమలలో గోవిందనిలయం విశ్రాంతి భవనంలో గదిని పొందారు. మంగళవారం ఉదయం భక్తులు గదినుండి స్వామివారి దర్శనానికి వెళ్ళి తిరిగి రెండో అంతస్థులో గదికి చేరుకనేందుకు విశ్రాంతి భవనంలోని లిఫ్ట్‌ను ఎక్కారు. లిఫ్ట్ ఒక్కసారిగా ఆగిపోయింది. లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య కారణంగా మధ్యలోనే ఆగిపోవడంతో భక్తులు ఎటూ బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. దాదాపు పదినిమిషాలుపాటు లిఫ్ట్‌లోనే భక్తులు ప్రాణాలు బిక్కుబిక్కుమంటూ గడిపారు. కొంతసమయం తరువాత అక్కడే ఉన్న సిబ్బంది స్పందించి అతికష్టంపై లిఫ్ట్ తలుపులు తెరిచారు. ఒక్కసారిగా భక్తులు ప్రమాదం నుండి బయటపడ్డారు. సాంకేతిక సమస్య వల్ల లిఫ్ట్ ఆగిపోయినా ఆ విశ్రాంతి భవనం సిబ్బంది పట్టించుకోలేదని భక్తులు అసహనం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని వసతికల్పన విభాగం అధికారులకు ఫిర్యాదు చేశారు. లిఫ్ట్‌నుండి బయటకు వచ్చిన భక్తులు ఊపిరిపీల్చుకున్నారు.

## నేటినుండి గోవిందరాజస్వామి ఆలయంలో భాష్యకార్ల ఉత్సవం



**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో బుధవారం నుండి మేనెల 2వతేదీ వరకు భాష్యకార్ల (శ్రీరామానుజాచార్యులు)ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 7.30గంటలకు భాష్యకార్లును బంగారు తిరుచ్చిపై ఆలయ చిన్నమాఢవీధి ఉత్సవం,

సాయంత్రం 6.30గంటల నుండి పెద్దమాడ ఉత్సవం నిర్వహిస్తారు. ఉదయం ఊరేగింపు అనంతరం ఆలయంలో తిరుమంజనం, సాత్తుమొర ఆస్థానం జరుగుతుంది. మే 1వతేదీ భోగితేరు, 2న సాత్తుమొర నిర్వహిస్తారు. ఆలయంలో మేనెల 3వతేదీ గంధపొడి ఉత్సవం ఘనంగా జరిపిస్తారు.

# మేయర్ పదవికి ఎన్నిక.. నోటిఫికేషన్‌ను జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషనర్

**.విశాఖపట్నం , ఏప్రిల్ 22:** మహా విశాఖపట్నరపాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికను 2025 ఏప్రిల్ 28వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలను జారీ చేశారని విశాఖ జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సదరు నోటిఫికేషన్ ప్రకారం 24.04.2025 తేదీ లోపల మేయర్ ఎన్నికల షెడ్యూల్ ను ఫారమ్॥ ప్రకారం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ఎన్నికైన సభ్యులకు మరియు ఎక్స్ఆఫీషియో సభ్యులకు మేయర్ ఎన్నికల నిమిత్తం ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటీసు ఇవ్వడం జరుగునని , మేయర్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

# ఒబిసి, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లివ్వాలి

**ఒబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగీరేకుల వరప్రసాద్**




**విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఓబిసి, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని అఖిల భారత ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగీరేకుల వరప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్ లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల మాదిరి బిసి, ఒబిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లించేందుకు ఒబిసి వర్గానికి చెందిన ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యత తీసుకోవాలన్నారు. కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, అందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ చూపాలన్నారు. ఏపిలో బిసిలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బిసి రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓబిసి మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా శ్రీదేవి యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులిచ్చిన ఆయనకు శ్రీదేవి కృతజ్ఞతలు తెలుపారు. కార్యక్రమంలో ఓబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాన్‌సింగ్, విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి మాధవరావు, డిఆర్ యుసిసి సభ్యులు కాకు బాలనారాయణ, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం అంకమ్మ పాల్గొని శ్రీదేవిని సత్కరించారు.

# అన్ని శాఖల సమిష్టి కృషితో బ్రహ్మోత్సవాలు :ఆర్డీఓ నాగ అనూషా

**పెంచలకోన (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** అన్నిశాఖల సమిష్టి కృషితో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగా అనూషా కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం కోనలోని కాకతీయ కమ్మ సత్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ అనుషా మాట్లాడుతూ పెంచలకోన బ్రహ్మోత్సవాలు ఎంతో పవిత్రమైనవని ఈ బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరైతారని వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసి వారికి సులభతరంగా దర్శనం అయ్యేలా చూడాలని కోరారు. ఈ మేరకు రాష్ట దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణలు పలు సూచనలు చేసినట్లు ఆమె తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటి సమస్య లేకుండా చేయడం, పరిసరాలు పరిశుభ్రంగా వుంచడం, ఉత్సవాలలో నిరంతం విద్యుత్ సరఫరా వుండేలా చూడటం, భక్తులకు అవసరమైన వైద్యసేవలు అందించడం, భక్తులు తోపులాట లేకుండా క్యూలైన్ల ఏర్పాటు తదిర విషయాలపై ఆమె శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. దీంతో పాటు ఆదూరుపల్లి నుండి పెంచలకోన వరకు వున్న రోడ్డుకు తాత్కాలిక మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. కోనలో ఇటీవల చిరుతల సంచారం వున్నట్లు సమాచారం వుందని, అడవి జంతువుల వల్ల భక్తులకు ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలలో 6 రోజులు గోనుపల్లిలోని మద్యం దుకాణాన్ని మూసి వేసి డ్రై డేగా చేయాలని ఆమె ఎక్సైజ్ అధికారులకు సూచించారు. భక్తుల రవాణాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజా రావాణా సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసి వారికి సూచించారు. ఈ సందర్భంగా పలు శాఖలకు సంబందించిన వారు శాఖల వారిగా వారు చేపట్టే చర్యలను ఆర్డీఓకు వివరించారు. నేడు జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణాయాలపై మే నెల మొదటి వారంలో మారో మారు సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, రాపూరు తహశిల్దార్ లక్ష్మీ నరాపఉన్నారు.

# నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్ ఇకనుండి ప్రతి శుక్రవారం

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్‌ను ఇకపై ప్రతి శుక్రవారం నిర్వహిస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గతంలో గ్రీవెన్స్ ప్రతి బుధవారం నిర్వహించేవారమన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇన్ చార్జ్ లు ఎమ్మెల్యేల అభ్యర్ధన మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆయన ఆదేశాల మేరకు, గ్రీవెన్స్‌ను శుక్రవారానికి మార్చడం జరిగింది. నియోజవర్గాల్లో స్వీకరించిన వినతులను.. అలాగే పరిష్కరించిన సంఖ్య తదుపరి వారం నివేదికను టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలిజేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమావేశాల లక్ష్యం కార్యకర్తల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణం బలోపేతం, వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరుకు గుర్తింపు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpeta, Vijayawada-520002 (AP)

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

**NIT No. 03/PROC/MAU61-USIOHB(OTH)/137/2025-CETTDt.22.04.2025.**
**Name of Work:** "APCRDA-H&B- AP Secretariat- Preparatory works for Hon'ble PM visit- Providing BT Layer Renewal to the East side and South side Roads (AP Secretariat-Helipad-N9 Road) at AP Secretariat, Velagapudi"- **Est. Cost -20.00 Lakhs**
The bid can be downloaded on AP e-procurement portal from **23.04.2025 to 26.04.2025** up to **14.00** Hrs. Due date for submission of Bid **26.04.2025** up to **15.00** Hrs, Technical bid opening **26.04.2025 @ 16.00** Hrs. For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

**NIT No. 02/ MAU61-USIOHB(OTH)/104/2025-CETT Dt.22.04.2025.**
**Name of Work:** "Providing Glass Partition and supply of Work stations, Chairs, Storage Units and other miscellaneous works to the Waiting Hall at Chamber of Hon'bleMinister for BC Welfare, EWS Welfare, Handlooms and Textiles In front of RoomNo. 131, Ground Floor in Building 4 , A.P Secretariat, Velagapudi"- **Est. Cost -10.10 Lakhs**
The bid can be downloaded on AP e-procurement portal from **23.04.2025** to **01.05.2025** up to **14.00** Hrs. Due date for submission of Bid **01.05.2025** up to **15.00** Hrs, Technical bid opening **01.05.2025 @ 16.00** Hrs. For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- **Commissioner, APCRDA,** Vijayawada

వార్త

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.

-వివేకానందుడు

# కాలుష్య భారతం!

కాలుష్య నివారణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాలకులు కాలుష్య నివారణకు రూపొందిస్తున్న నిబంధనలను, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేకవ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికి పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్య మేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించేఅంశం. ప్రధానంగా నగరాల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. కేవలం వాయుకాలుష్యం కారణంగా పాఠశాలలకు ఏకంగా సెలవులు ప్రకటించాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోనే కాదు అనేక నగరాలలో కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నదని వార్తలు కలవరపరుస్తున్నాయి. కోల్‌కతా, ముంబాయి, నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలోనూ వాయు నాణ్యత క్షీణిస్తున్నది. పర్యావరణం నీటి,గాలి నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ, తదితర అంశాలపై దేశంలోనే ప్రముఖ నగరాల్లో జరిపిన సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదనే విషయం వెలుగు చూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయు కాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళి కణాలు అధికంగా ఉన్నట్లు బయటపడ్డాయి. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం ఒక క్రమబద్ధ ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటున్నా పెరిగిపోతున్న కాలనీలఅవసరాలు తీర్చలేకపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. 2019లో భారత్ ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాలు ముప్పను ఇరవై నుండి ముప్పై శాతంమేర తగ్గించడానికి జాతీయ వాయు శుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీమరో ముప్పై నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మ కణాలను నలభైశాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఏడువేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించినా పెద్దగా మార్పురాలేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో నిబంధనలను పట్టించుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా కూడా కాలుష్యం పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నది.


ప్రపంచ వాయుస్థితి నివేదిక ప్రకారం 2021లో ప్రపంచ వ్యాప్తంగా ఎనభైఒక్క లక్షల మంది కేవలం వాయుకాలుష్యం వల్లనే అసువులు కోల్పోయారు. మరణించిన వారిలో దాదాపు ఇరవైశాతం మంది భారతీయులే ఉన్నారు. భారతదేశంలో ప్రతిరోజూ నాలుగువందల అరవైనాలుగు మంది పసిపిల్లలు వాయుకాలుష్యానికి బలైపోతున్నారని ఆ నివేదిక వెల్లడించింది. అంతర్జాతీయంగా ముఖ్యంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టింది. అడవుల సంరక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రత్యేక దృష్టిసారిస్తున్నది. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించి పొగను వదులుతున్నవారి సంఖ్య కోట్లసంఖ్యలో ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలను విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అయినా యేడాది యేడాదికి కాలుష్యం పెరిగిపోతూనే ఉన్నది. వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆసిడ్, దుమ్ముధూళి అదుపు తప్పుతున్నది. పెట్రోలు, డీజిల్ లాంటి ఇంధనాల్లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. ఈకల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలోవెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. గతంలో ఒక విశ్వవిద్యాలయ పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాలకంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడైంది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుండి కేన్సర్‌దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి భావిభారత బాలబాలికల బతుకు దీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడుతుంది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ పక్షవాతానికి, ఊపిరితిత్తులకు కేన్సర్‌కు మూలమవుతుందనే విషయం ఆ పరిశోధనల్లో బయటపడింది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించడమేకాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణంపట్ల అన్ని వర్గాల ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రయత్నం చేయాలి.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

తన కోపాన్ని అదుపులో పెట్టుకోలేనివాడు తన మనస్సును శరీరాన్ని కూడా అదుపు చేయలేడు.



బైరన్

# భవిష్యత్తు పునరుత్పాదక వనరులదేనా?

**పారిశ్రామిక కాలుష్యాన్ని నియంత్రించడానికి కఠినమైన నిబంధనలు రూపొందించడమేకాదు! వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. నీటి సంరక్షణ పద్ధతులను అవలంబించాలి. కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి. 'చిన్న చిన్న రాళ్లే పెద్ద కొండను చేస్తాయి' అన్నట్లుగా ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేస్తే గొప్ప మార్పును తీసుకురావచ్చు. స్థిరమైన శక్తి వనరులను అభివృద్ధి చేయడం, శక్తి సామర్థ్యాన్ని పెంచడం, సహజ వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగించి మన భూమిని కాపాడుకోవచ్చు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించగలం. 'మనం మారితేనే యుగం మారుతుంది' అని గుర్తుంచుకోవాలి. 'చేయి కలిపితేనే విజయం'. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే స్వచ్ఛమైన శక్తి రంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించగలం.**

డి జె మోహన రావు

తల్లిని మించిన దైవం లేదు, భూమిని మించిన స్వర్గం లేదు. మన జీవనాధారమైన ఈ భూమిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం. తల్లి భూమిని కాపాడుకుంటేనే మనం సుఖంగా ఉండగలం. మన భూమి ఆరోగ్యం, మన శక్తి భవిష్యత్తు పరస్పరం ముడిపడి ఉన్నాయి. పునరుత్పాదక వనరులు అనగా సహజంగా తిరిగి నింపబడే శక్తి వనరులు. వీటిలో సౌరశక్తి (సూర్యకాంతి నుండి లభించే శక్తి), పవనశక్తి (గాలినుండి లభించేశక్తి), జలవిద్యుత్ (నీటి ప్రవాహం నుండి లభించేశక్తి), బయోమాస్ (సేంద్రియ పదార్థాల నుండి లభించేశక్తి), భూఉష్ణశక్తి (భూమి అంతర్గత వేడి నుండి లభించేశక్తి) ముఖ్యమైనవి. ఈ వనరులు శిలాజ ఇంధనాల (బొగ్గు, చమురు, సహజ వాయువు) వలె కాకుండా వినియోగించిన తర్వాతకూడా తిరిగి ఉత్పత్తి అవుతాయి. కాబట్టి ఇవి పర్యావరణానికి తక్కువ హాని కలిగిస్తాయి. దీర్ఘకాలికంగా స్థిరమైన శక్తిని అందిస్తాయి. మన దేశంలో పునరుత్పాదక వనరుల శాతం, భవిష్యత్తు ప్రణాళికలు పరిశీలిస్తే, ప్రస్తుతం భారతదేశంలో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలోపునరుత్పాదక వనరుల వాటా గణనీయంగా పెరుగుతోంది. 2024నాటికి ఇది సుమారుగా 42శాతానికి చేరుకుంది (ఇందులో పెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి). అయితే సౌర,పవన శక్తి వంటి ఇతర పునరుత్పాదక వనరుల వాటా ఇంకా తక్కువగా ఉంది. కానీ వేగంగా పెరుగుతోంది. భారతదేశం 2030నాటికి తన విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదక వనరుల వాటాను 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. అవి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టడానికి ఆర్థిక ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తోంది. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి అనుకూలమైన విధానాలను రూపొందిస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల నుండి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను సరఫరా చేయడానికి అవసరమైన గ్రిడ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోంది. కొత్త, మెరుగైన పునరుత్పాదక ఇంధన సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇస్తోంది. "నేడు నాటిన విత్తనం రేపటి ఫలం' అన్నట్లుగా పునరుత్పాదక ఇంధన రంగంలో మనం చేసే పెట్టుబడులు భవిష్యత్తులోస్వచ్ఛమైన శక్తిని, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిస్తాయి. పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను పెంచడం, సౌర, పవన, జల, బయోమాస్ వంటి స్వచ్ఛమైన ఇంధన వనరుల అభివృద్ధి వినియోగాన్ని ప్రోత్సహించడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పర్యావరణానికి హాని కలిగించని నేల ఆరోగ్యాన్ని కాపాడే వ్యవసాయ విధానాలను అవలంబించడం, హరిత రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పర్యావరణానికి హాని కలిగించని నేల ఆరోగ్యాన్ని కాపాడే వ్యవసాయ విధానాలను అవలంబించడం, ఎలక్ట్రిక్ వాహనాలు, ప్రజా రవాణా వ్యవస్థలను ప్రోత్సహించడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించడం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం, వ్యర్థాలను తగ్గించడం, వస్తువులను తిరిగి ఉపయోగించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా సహజ వనరులపై ఒత్తిడిని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ సాంకేతికతల్లో పెట్టుబడులను ఆకర్షించడం, పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడులను పెంచడం, సౌర, పవన, జల, బయోమాస్ వంటి స్వచ్ఛమైన ఇంధన వన



రుల అభివృద్ధి, వినియోగాన్ని ప్రోత్సహించడం. కాలుష్యాన్ని తగ్గించే వనరులను సమర్థవంతంగా ఉపయోగించే కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడం, అమలు చేయడం, లాంటి లక్ష్యాలున్నాయి. 2025 నాటికి ఈ దినోత్సవ లక్ష్యాలు మరింత నిర్దిష్టమైన చర్యలపై దృష్టిసారిస్తున్నాయి. ఇందులో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం, అటవీ నిర్మూలనను అరికట్టడం, నీటి వనరులను సంరక్షించడం, జీవవైవిధ్యాన్ని కాపాడటం వంటి అంశాలున్నాయి. దేశం తన జిడిపిలో సుమారు 2.5శాతం పర్యావరణ క్షీణతవల్ల నష్టపోతోందని అంచనా. పునరుత్పాదక ఇంధన వనరులలో పెట్టుబడులు పెట్టడం, స్థిరమైనపద్ధతులను అవలంబించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మనం ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించగలం. అయితే సౌర, పవనశక్తి వంటి వనరులు వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. నిరంతరాయంగా విద్యుత్‌సరఫరాను నిర్ధారించడం ఒక సవాలు. పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల కోసం తగినంత భూమిని గుర్తించడం, సేకరించడం కష్టంగా ఉంది. ఉత్పత్తి అయిన పునరుత్పాదక శక్తిని నిల్వ చేయడానికి సమర్థవంతమైన సరసమైన సాంకేతికతలను అభివృద్ధి చేయడం మరో సవాలు. పేదరికం నిరక్షరాస్యత వల్ల ప్రజల్లో పర్యావరణ స్పృహ తక్కువగా ఉండటం ఒక ప్రధాన సమస్య. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కావడంతో, పర్యావరణ నిబంధనలను అమలు చేయడంలో ఆర్థికాభివృద్ధిని కొనసాగించడంలో సమతుల్యతను సాధించడం కష్టంగా మారుతోంది. అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం కేటాయించే నిధులు, సాంకేతిక పరిజ్ఞానం కూడా పరిమితంగా ఉన్నాయి. "ఒక వైపు ఏరు, ఒకవైపు పులి' లా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేయడం ఒక క్లిష్టమైనపని. దేశంలో సుమారుగా 17శాతం అటవీ ప్రాంతం ఉంది. అయితే పెరుగుతున్న జనాభా, అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా ఈ శాతం తగ్గుముఖం పడుతోంది. "చెట్టు లేని చోట గాలి లేదు, నీరు లేదు, సుఖం లేదు" అని గుర్తించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచంలోని అత్యంత కాలుష్యపూరితమైన 30 నగరాల్లో 21 భారతదేశంలోనే ఉన్నాయి. "పొగలేని ఊరు, రోగం లేని మనిషి అరుదు" అనే సామెత ప్రస్తుత పరిస్థితికి అద్దంపడుతోంది. నీటి కొరత దేశంలో ఒకతీవ్రమైన సమస్యగా మారుతోంది. నీతిఆయోగ్ నివేదిక 2030నాటికి దేశంలోని అనేక ప్రాంతాలుతీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటాయి అని తెలిపింది. ఈ సవాళ్లను అధిగమించడానికి సమగ్రమైన వ్యూహాలను అమలు అవసరం. "నీరు లేని జీవితం నిస్సారం" అని గ్రహించాలి. "ఆదాయం కంటే ఆరోగ్యం మిన్న' అన్నట్లుగా పర్యావరణాన్ని కాపాడుకోవడం ఆర్థికంగా కూడా లాభదాయకం. పునరుత్పాదక శక్తిని సమర్థవంతంగా అనుసంధానించడానికి స్మార్ట్ గ్రిడ్ సాంకేతికతలను అభివృద్ధి చేయాలి. గ్రిడ్‌పై ఒత్తిడిని తగ్గించేందుకు చిన్నతరహా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ప్రోత్సహించాలి. బ్యాటరీ, ఇతర శక్తినిల్వ సాంకేతికతలలో పెట్టుబడులు పెట్టాలి. ఇతర దేశాల సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవాలి. వీటికి సమగ్రమైన, దీర్ఘకాలిక పరిష్కారాలను అమలుచేయడం అవసరం. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి సౌర, పవన, జల విద్యుత్ లాంటి పునరుత్పాదక ఇంధనవనరుల వినియోగాన్ని ప్రోత్సహించాలి. పారిశ్రామిక కాలుష్యాన్ని నియంత్రించడానికి కఠినమైన నిబంధనలు రూపొందించడమేకాదు! వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. నీటి సంరక్షణ పద్ధతులను అవలంబించాలి. కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి. 'చిన్న చిన్న రాళ్లే పెద్ద కొండను చేస్తాయి' అన్నట్లుగా ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేస్తే గొప్ప మార్పును తీసుకురావచ్చు. స్థిరమైన శక్తి వనరులను అభివృద్ధి చేయడం, శక్తి సామర్థ్యాన్ని పెంచడం, సహజ వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగించి మన భూమిని కాపాడుకోవచ్చు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించగలం. 'మనం మారితేనే యుగం మారుతుంది' అని గుర్తుంచుకోవాలి. 'చేయి కలిపితేనే విజయం'. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే స్వచ్ఛమైన శక్తి రంగంలో స్థిరమైన అభివృద్ధిని సాధించగలం. •

# ఆల్కహాల్ మత్తు వదిలేదెలా?

ఎల్. ఉపేందర్

ఆల్కహాల్ సేవించడం అనేది ఆయా దేశాల భిన్న సంస్కృతులు, నియమాలు, అక్కడి ప్రభుత్వాలా పాలసీల మీద ఆధారపడి ఉంటుంది. అందులో భాగంగానే తెలంగాణలో దేశంలోనే అన్ని రాష్ట్రల కంటే కొంత ముందు వరసలో ఉందని చెప్పవచ్చు. పురుషులు దాదాపు 46శాతం సేవిస్తే, మహిళలు 7శాతం సేవిస్తున్నారు. ఈ విషయంలో తగిన ఆలోచనలు, విశ్లేషణలు అవసరం. మానవ జీవితంలో ఆనందాన్ని అన్వేషించడం సహజం. కానీ కొన్ని సందర్భాల్లో, ఈ ఆనందాన్ని తప్పుదారి పట్టే మార్గాల్లో వెతకడం మన ఆరోగ్యానికే కాకుండా సమాజానికీ ముప్పుగా మారుతుంది. అలాంటి వాటిలో ఆల్కహాల్ మద్యం ఒకటి. ఇది ప్రస్తుత సమాజంలో మత్తుకు ప్రధాన పెనుభూతంగా నిలిచింది. అయితే, ప్రశ్న ఏమిటంటే – ఆల్కహాల్ మత్తుకు మందు ఏది? ఇది కేవలం శరీరాన్ని మాత్రమే కాక, మనస్సు, కుటుంబం, ఉద్యోగం, సమాజం ఇలా అన్ని కోణాల్లోనూ ప్రభావితం చేసే సమస్యగా మారింది. దీనికి పరిష్కారం శాస్త్రీయంగా, మానసికంగా, సమాజపరంగా, ప్రభుత్వ ఆలోచనలను వెతకాల్సిన అవసరంఉంది. ఆల్కహాల్ మత్తు అంటే, మద్యం సేవించడం వల్ల ఏర్పడే శారీరక, మానసిక ప్రభావాలు. మద్యం అతిగా సేవించడం వల్ల కేంద్ర నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మేదడలోని న్యూరో ట్రాన్స్ మీటర్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఫలితంగా మానసిక స్థితిలో మార్పులు వస్తాయి. చురుకుదనం తగ్గిపోవడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం తగ్గిపోవడం, స్థిరత్వం లేకపోవడం, దీర్ఘకాలంలో కాలేయం, గుండె, జీర్ణ వ్యవస్థ వంటి అవయవాలు కిడ్నీ, మెదడు వంటి అవయవాలను దెబ్బతీయగలదు. మానసికంగా డిప్రెషన్, ఎంగ్జైటీ వంటి సమస్యలకు కారణం అవుతుంది. చాలామందిమొదట మద్యం తాగడం ని 'ట్రై చేయడం'గా చూస్తారు. ఇది కొన్ని సందర్భాల్లో సరదా, ఒత్తిడి నుంచి రిలీఫ్ అనే మాయా భ్రమతో మొదలవుతుంది. స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా సినిమా, టీవీ మీడియా ప్రభావంవల్ల కూడా మద్యం వైపు ఆకర్షణ పెరుగుతుంది. ఒత్తిడి, డిప్రెషన్, ఉద్యోగ ఒత్తిడి, కుటుంబ సమస్యలు వంటి వాటినుంచి తప్పించుకోవడానికి తాత్కాలిక ఉపశమనం కోసం మద్యం వైపు వెళ్తున్నారు. మత్తు నుంచి బయటపడాలంటే మందు ఏంటి? ఆల్కహాల్ మత్తుకు మందు శారీరకంగా మాత్రమే కాకుండా మానసిక, సామాజిక కోణాల్లోనూ ఉండాలి. కాబట్టి దీన్ని విస్తృతంగా నాలుగు ప్రధాన మార్గాల్లో చూడొచ్చు. స్వీయ అవగాహన అవసరం. ముందుగా, మత్తు వల్ల కలిగే నష్టాన్ని పూర్తిగా గ్రహించాలి. ఇది జీవితాన్ని ఎలా నాశనం చేస్తుందో తెలుసుకోవాలి. ఒకసారి స్పష్టమైన అవగాహన వస్తే, మానసికంగా దాన్ని నివారించేందుకు చొరవ తీసుకోవచ్చు. "నాకు ఇది అవసరమా?' అనే ప్రశ్నను రోజూ అడుగుకుంటూ మద్యం మీద ఆధారపడే అలవాట్లను విడిచిపెట్టడం మొదలు పెట్టాలి. బాధ్యతాయుతంగా చెప్పాలంటే, ఆల్కహాల్ మత్తుకు శరీరంలో సహాయపడే కొన్ని ఔషధాలు ఉన్నాయి. ఇవి డిటాక్స్ ట్రీట్మెంట్ నుంచి బిహేవియరల్ థెరపీవరకు విస్తరించబడ్డాయి. ఉదాహరణకు నాల్ట్రెక్సోన్ ఇది మద్యం తాగాలనే ఆకాంక్షను తగ్గిస్తుంది. ఆకంప్రోసేట్ మానసికంగా మద్యం మీద ఉన్న ఆధారాన్ని తగ్గించేందుకు సహాయ పడుతుంది. డిసల్ఫిరామ్ మద్యం తాగిన తర్వాత శరీరంలో అసహన ప్రభావాలను కలిగించే ఔషధం. ఈ మందులను వైద్యుల పర్యవేక్షణలోనే వాడాలి. స్వీయ వైద్యం ప్రమాదకరం. కౌన్సెలింగ్, థెరపీ ఒక వ్యక్తి మత్తునుంచి బయట పడాలంటే, అతని మనస్తత్వాన్ని మార్చడం అత్యవసరం. మానసిక ఆరోగ్య నిపుణుల సహాయంతో కౌన్సెలింగ్ తీసుకోవడం, థెరపీలకు హాజరవడం వలన మత్తుకు పునరాగమనాన్ని అడ్డుకోవచ్చు. సైకోథెరపీ, బిహేవియరల్ థెరపీ, వంటి విధానాలు ఎంతోప్రయోజనకరంగా ఉంటాయి. సమాజ, కుటుంబ మద్దతు వ్యక్తి పునరుద్ధరణలో కుటుంబం, స్నేహితుల పాత్ర ఎంతోకీలకం. వారికి మద్దతుగాఉండటం, విముఖత చూపకుండా సానుకూలంగా సహాయం చేయడం, అతనిలో మార్పురావడానికి ఆత్మవిశ్వాసం నింపడం అవసరం. అలాగే, సమాజస్థాయిలో మత్తు వ్యసనంపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలి. ధ్యానం, యోగా, ఇవి మానసికంగా స్థిరత కలిగించి మత్తు మీద ఉన్న ఆకర్షణను తగ్గిస్తాయి. ఇది మత్తుమీద ఉన్న మక్కువను తగ్గించుతుంది. అవసరమైన సందర్భాల్లో రిహాబిలిటేషన్ సెంటర్లు, డీఅడిక్షన్ సెంటర్ల సహాయం తీసుకోవాలి. ప్రజల మానసిక, ఆరోగ్యస్థితులను బట్టి ప్రభుత్వాల ప్రచారాలు ఉండాలి. కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరగాలి. ఆల్కహాల్ మత్తుకు మందు ఏది?' అనేది కేవలం ఔషధంపైనో, ప్రభుత్వాల పైనో ఉండరాదు. వ్యక్తిగత సంకల్పం, కుటుంబ మద్దతు, వైద్య సహాయం సమాజ కట్టుబాట్లపై ఆధారపడు తుంది. మత్తు నుంచి బయట పడేందుకు శక్తివంతమైన మందు అంటే – అవగాహన, ఆశ, మారాలనే సంకల్పమే. అలాంటి సంకల్పం కలిగినప్పుడు ఎలాంటి మత్తు నుండి అయినా విముక్తి సాధ్యమే. •

# ప్రజావాక్కు



## మాట తప్పటం సరికాదు

**ఎమ్.పి.లు** అందరు లక్షాధికారులు. కోటీశ్వరులు వారికి జీతాలు కూడా లక్షల్లోఇస్తుంటారు. వాటిని తరచూ పెంచుతుంటారు. వారికి సకల సదుపాయాలు కల్పిస్తారు. రాజ భోగాలు అందిస్తారు. వారికి ఏచిన్న కష్టం రాకుండా చూస్తారు. అదే పేదవారికి సాయం చేయడానికి పాలకులకి మనసు రాదు. పది రూపాయలు ఇవ్వాలంటే పదిసార్లు ఆలోచిస్తారు. ఎన్నో ఆంక్షలుపెడతారు. సవాలక్ష కారణాలు చూపుతారు. ఎలాగోలా ఎగొట్టాలనిచూస్తారు. వారి ఖాతాల్లో 15 లక్షలు జమ చేయడం, పెన్షన్లను నాలుగువేలకు పెంచుతామనటం అంతా ఒట్టిదే. ఇచ్చిన మాట తప్పటం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఎస్జిటీలను నియమించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మోడల్ ప్రైమరీ స్కూల్‌లలో ప్రధానోపాధ్యాయులుగా సెకండరీ గ్రేడ్‌టీచర్లను మాత్రమే నియమించాలి. 6,7,8 తరగతుల ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌లను నియమించాలి. ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు ప్రతిపాదించిన ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిప్రకారమే పోస్టులు కేటాయింపును మోడల్ ప్రైమరీ, బేసిక్, ప్రైమరీ ఫౌండేషన్ స్కూళ్లకు వర్తింపజేయాలి. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:40 ఉండేలా స్కూల్ అసిస్టెంట్‌లను నియమించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## అవకాశవాదులు

**కొందరు** రాజకీయ నాయకులకి సిద్ధాంతాలు, నైతిక విలువలు అనేవి ఉండవు. గాలిఎటువైపు వీస్తే అటువైపు వెళతారు. పదవుల కోసం ఎవరితోనైనా స్నేహం చేస్తారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో కలిసి పనిచేస్తారు. వారి సాయంతో అధికారంలోకి వస్తారు. పదవులు పొందుతారు. ఆనకవారి అడుగులకి మడుగులొత్తుతు ఇంద్రుడని చంద్రుడని పొగడుతారు. బాకాలు ఊదుతూ వారి వెంట తిరుగుతారు. నీరున్న చెరువులోకి కప్పలు సిరిసంపదలు ఉన్నవారి వద్దకు బంధువులు చేరినట్లు ఎవరి వేవ్ ఉంటే వారితో జతకడతారు. రాజకీయాలు ఇలాంటి వారికె అనుకూలంగా ఉంటున్నాయి.

-మిథునం, హైదరాబాద్

## జీవ వైవిధ్యాన్ని కాపాడుదాం

**ఆధునిక** నిర్మాణాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో చాలా పక్షిజాతులు నశిస్తున్నాయి. అందులో పిచ్చుకలు అంతరించిపోయే పక్షి జాతుల్లో మొదటివరుసలో ఉన్నాయి. నగరీ కరణ, పల్లెల్లో కూడా మారుతున్న జీవన శైలి, పర్యావరణం వల్ల అంతటా ఈ ప్రమాదం ముంచుకు వస్తోంది. దానికి తోడు వాతావరణంలో మార్పులు, విపరీతమైన ఎండలు, తగ్గుతున్న హరితంవల్ల కూడా అవి అంతరించిపోయే దశ వేగవంతంగా తయారైంది. జీవవైవిధ్యం కోల్పోవడం మరిన్ని కొత్త ప్రకృతి పరమైన ఉపద్రవాలకు కారణభూతమోతుంది. ఉదాహరణకు కొన్ని పక్షులు కీటకాల సంతతిని అదుపులో ఉంచుతాయి. తద్వారా పంటల పెరుగుదలకు ఊతమిస్తాయి. ఒకపక్షిజాతిలేదా జంతుజాతి నశిస్తే, దానితోపాటు పర్యావరణ సమతుల్యత అదుపు తప్పుతుంది. మరిన్ని విపరిణామాల్ని మానవాళినెత్తిపై రుద్దుతుంది. కాబట్టిసమాజం అలాంటి విపత్తురాకుండా జాగ్రత్త వహించాలి.

- డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

## విలువల పతనం

**బిజెపి** నాయకులకి కావలసింది అధికారం దాని కోసం వారు ఏమయినాచేస్తారు. అడ్డదారుల్లో వెళతారు. అక్రమాలకు పాల్పడ తారు. ఎవరు ఏమనుకున్నా లెక్క చేయరు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేయడానికి వెనుకాడరు. అనేక రాష్ట్రాలలో వారు నడిపిన రాజకీయాలు గమనిస్తే వారికి అధికార దాహం ఎంతలా ఉందో అర్థం అవుతుంది. పార్టీల మధ్య చీలికలు తెచ్చి లబ్ధిపొందటంలో వారిని మించిన వారు మరొకరు లేరు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## రుణాలు మంజూరు చేయాలి

**ప్రభుత్వం** ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకం యువకులకు ఒక వెలుగు రేఖ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒక ఆశారేఖ ఒకవైపు కోటి మంది మహిళలను రుణాలు మంజూరు చేస్తూ యువకులకు రుణాలు మంజూరు చేస్తూ రాష్ట్రం సిద్ధించిన జూన్ 2న కొత్త ప్రయాణంలోకి యువకులను తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతున్నది. యువకులకు వివిధ అవకాశాలు వ్యాపారాలకు అధిపతులు చేసే ప్రయత్నం ఈ పథకం ద్వారా సాగుతుంది. దీనిప్రధాన ఉద్దేశం వినియోగాన్నిపెంచడం ద్వారా ఉత్పత్తికి అవకాశం కల్పించడమే. ఒకవైపు మహిళలకు రుణాల పంపిణీయువతి యువకులకు రుణాలపంపిణీ చేయడం ద్వారా యువ, మహిళ వికాసానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పుస్తకం మస్తిష్క వికాస సాధనం!

బి.మధుపాళి

స్మార్ట్‌ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత, తపన కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. నేటి డిజిటల్ యుగంలో లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకోవాలి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు అని నమ్మాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇవ్వాలి. వారు ఇతర ఆసక్తిగల అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాల ప్రాధాన్యం, వాటి అపార శక్తి సామర్థ్యాలను ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించేందుకు ప్రతి యేటా 23 ఏప్రిల్ రోజున ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం (వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే)" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 2025 వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ దినోత్సవ ఇతివృత్తంగా ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సాహిత్య పాత్ర" అని అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవ వేదికగా విద్య, సాహిత్యం, అవగాహన, సమగ్రాభివృద్ధి సాధనలో పుస్తకాల పాత్ర వెలకట్టలేనిది ప్రచారం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతున్నది. చదువును నమ్మినవాడు ఎన్నటికీ చెడిపోడని, మనం నేర్చుకున్న ప్రతి విషయం మనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యావేత్తలు మాత్రమే సమాజంలో గుర్తింపు, గౌరవాలను పొందుతారని తెలుసుకోవాలి. 'పుస్తకం ఓ నిశ్శబ్ద విజ్ఞాన విస్ఫోటనం' అని గుర్తించిన వారు జీవితంలో ఎత్తు పల్లాలను సునాయాసంగా అధిగమిస్తారు. ప్రముఖుల జీవిత చరిత్రలు చక్కని మార్గాన్ని చూపుతాయి. 'స్వానుభవంతో నేర్చుకున్న వారుఅవివేకులు, ఇతరుల తప్పుడు అనుభవాలతో నేర్చుకున్నవారు వివేకవంతులు" అనే నినాదం విన్నాం. నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే



సూత్రం పాటిస్తూ పుస్తకాలు కొనడానికి, వ్యక్తిగత లైబ్రరీ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది, మెదడు చురుకుగా పనిచేస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేధావుల జీవిత చరిత్రలు మనకు చక్కని మార్గనిర్దేశనం చేస్తూ, ప్రేరణగా నిలుస్తాయి. పుస్తక పఠనంతో విజ్ఞాన సముపార్జన జరిగి సరైన ఉద్యోగం, సమాజంలో గుర్తింపు దొరుకుతాయి. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో పౌర సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను, జీవన సాఫల్య ఫలితాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోయిన యెడల మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒకటి లేదా రెండు గంటలైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏటా వంద వరకు పుస్తకాలు చదివే విధంగా మనజీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి సగటున 10 గంటలు చదివే అలవాటు ఉన్నవారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్తక పఠనానికి అధిక సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదావృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి అలవాటు. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ ముక్క పెట్టి లేదా పేజీ మూల మలిచి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. •

## పొగాకు రైతాంగాన్ని అన్నివిధాల ఆదుకుంటాం: మంత్రి డోలా

**సంతనూతలపాడు, ప్రభాతవార్త**




పొగాకు రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రాన్ని మంగళవారం నాడు మంత్రి డోలా వీరాంజ నేయ స్వామి సందర్శించి అనంతరం రైతులతో మాట్లాడారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్. విజయ్ కుమార్ మంత్రి డోలా తో పాటు వేలం కేంద్రాన్ని పరిశీలించారు. వేలం కేంద్రంలో కొనుగోళ్ల ప్రక్రియను మంత్రి డోలా, ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి ఎమ్. రవికాంత్ పర్యవేక్షించారు. కొనుగోలు ప్రక్రియపై పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి రవికాంత్ లు మంత్రి డోలా, ఎమ్మెల్యే విజయ్ కుమార్‌లకు వివరించారు. వేలం కేంద్రాల్లో 40 శాతం మేరకు నోబిడ్స్ కావడం పట్ల మంత్రి



వీరాంజనేయ స్వామి ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక రాష్ట్రంలో ఆక్షన్ ముగిసినను రాష్ట్రంలో జరిగే పొగాకు కొనుగోళ్లు లలో బయ్యర్స్ అధికంగా పాల్గొనక పోవడం పై ఆయన మండిపడ్డారు. పొగాకు బోర్డు ఇడితో మంత్రి డోలా ఫోన్లో మాట్లాడి సమీక్షించారు. త్వరలో పొగాకు బయ్యర్స్‌తో సమావేశం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్టు మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాను కూడా పాల్గొని పొగాకు రైతాంగానికి ఒకపక్క గిట్టుబాటు ధరలు, మరొక ప్రక్క నోబిడ్స్ లేకుండా కొనుగోళ్లకు చర్యలు చేపడతామన్నారు. పొగాకు రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పనకు మొదటి నుండి టిడిపి, కేంద్రంలో గల ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నది అన్నారు. గతంలో పొగాకుకు గిట్టుబాటు ధరలు లభించని కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా క్వింటాలు పొగాకు కు అదనంగా 2000 రూపాయలను రైతాంగానికి సహాయంగా అందజేసినట్టు మంత్రి డోలా తెలిపారు. చరిత్రలో ఎన్డీఏ, టిడిపి ప్రభుత్వం పొగాకు రైతాంగానికి అన్ని విధాల అండగా నిలిచినట్టు మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా ఎక్సెస్ పొగాకుకు సంబంధించి అపరాద రుసుము లేకుండా పొగాకు కొనుగోళ్లకు చర్యలు చేపడతామన్నారు. పొగాకు బోర్డు వారి సూచనలు మేరకు వేలం కేంద్రాల్లో ఆయా క్వాలిటీ పొగాకును మాత్రమే కొనుగోలుకు తీసుకురావాలని మంత్రి డోలా రైతులకు విజ్ఞప్తి చేశారు. నో బిడ్స్ లేకుండా గత ఏడాది లభించిన పొగాకు ధరలు కల్పనకు కృషి చేయనున్నట్టు సంత నూతలపాడు శాసనసభ్యులు బి ఎన్. విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాది పొగాకు ఉత్పత్తికి రైతాంగానికి అధికంగా ఖర్చులు పెరిగినట్టు దీనిని దృష్టిలో పెట్టుకొని పొగాకుకు వ్యాపారస్తులు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ కోరారు. పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య బోర్డు డైరెక్టర్ పి. వరప్రసాద రావు, ఆర్ ఎం. లక్ష్మణరావు, సంతనూతల పాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, వేలం కేంద్రం రైతు సంఘం నాయకులు ఆళ్ల సుబ్బారావు, దాసరి రవి, ఎన్ మస్తాన్‌రెడ్డి, రావుల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పుగుండూరు పోలేరమ్మ తిరునాళ్ల

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్ల మహోత్సం మంగళవారం నాడు రాత్రి అత్యంత వైభవంగా పొట్టేళ్ల విద్యుత్ ప్రభలతో జరిగింది. పలు శతాబ్దాలుగా ఆనవాయితీగా కొనసాగుతూ వస్తున్న అమ్మవారి తిరునాళ్ల యాదవ సామాజిక వర్గానికి చెందిన వారి ఆధ్వర్యంలో సుమారు 16 విద్యుత్ ప్రభలతో గ్రామంలో జాతర నిర్వహించినట్లు పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సన్నాయి డప్పు వాయిద్యాలతో వీర తాళ్ళమోతలతో హుషారుగా నెలకొల్పే యువత నాట్యాలతో గ్రామ దేవత కొలుపులు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు అమ్మవారి మొక్కులు నిమిత్తం వారి వారి ప్రభలతో అమ్మవారి జాతరలో పాల్గొనడం జరిగింది. ఆ సామాజిక వర్గానికి చెందిన పలువురు భక్తులు పొట్టేళ్ల ప్రభలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం నాడు అమ్మవారికి పొంగళ్ల నైవేద్యాలుగా తిరుణాల ముగిసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ వైద్యశాల డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావుని కలిసిన మనం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు

**టంగుటూరు, ప్రభాతవార్త**



టంగుటూరులోని కొండపి రోడ్డులో గల నూతనంగా ప్రారంభించిన స్విమ్స్ వైద్యశాల డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావుని టంగుటూరు పరిసర ప్రాంతాల మనం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కలవడం జరిగింది. టంగుటూరు గ్రామంలో పేదలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందించుటకు ముందుకొచ్చిన డాక్టర్ ఏ.శ్రీనివాసరావు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వైద్య నిమిత్తం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి టంగుటూరులో హాస్పిటల్ స్థాపించినందుకు అభినందనలు తెలిపారు. అలానే మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు హాస్పిటల్‌కు వచ్చే విధంగా తమ ఆర్గనైజేషన్ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని ఆయనకు మనం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.సురేష్‌రెడ్డి, ఎస్కే మాబు సుభాని, దేవరపల్లి చంద్రకిరణ్, వినాయక ప్రసాద్, మాల్యాద్రి, వెంకటరావు, సంఘ సభ్యులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## రైతుల కష్టాలు తెలుసుకున్న బిజేపీ నేత ఎన్ కళ్యాణ్ చక్రవర్తి

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు వికసిత్ భారత్‌లో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఒంగోలు మండలంలోని సర్వేరెడ్డి పాలెం రైతులతో ముచ్చటించారు. ప్రకాశం జిల్లాలో ప్రధాన పంటలైన శెనగ, పొగాకు రైతులతో మాట్లాడారు. పంటలు వేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పొగాకు, శెనగ పంటకు ప్రస్తుతం ఉన్న గిట్టుబాటు ధర, వేలం జరుగుతున్న తీరు తదితర అంశాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పొగకు, శెనగ రైతులకు మరింత గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామని తెలియజేశారు. స్థానిక బిజెపి రాష్ట్ర, కేంద్ర నాయకులతో మాట్లాడి రైతులుకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని బీజేపీ కూటమి సభ్యులు తరుపున కళ్యాణ్ చక్రవర్తి కోరారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ చక్రవర్తితో పాటు గ్రామ నాయకులు పుచ్చకాయల సుబ్బారావు, మక్కెన శ్రీనివాసులు, మక్కెన వెంకట్రావు, పుచ్చకాయల శ్రీనివాసులు, ముప్పా సుధాకర్ రావు, మందపల్లి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులురాయపాటి అజయ్, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ఆదర్శం కావాలి -జిల్లా కలెక్టర్

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**



అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. కెవిపిఎస్ సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాలలో అంబేద్కర్ జీవిత చరిత్ర కళారూపకం పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నం స్ఫూర్తిదాయకం అన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం మాట్లాడుతూ మే 8న ఒంగోలు అంబేద్కర్ భవనంలో, 9న మద్దిపాడులోని నటరాజ కళాక్షేత్రం నందు కళారూపకం ప్రదర్శన ఉంటుందని, ప్రజలంతా వీక్షించి రాజ్యాంగ నిర్మాత కీర్తిని చాటాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు గుండెపోటు

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**



మాజీఎమ్మెల్యే ఈదర హరిబాబు గుండెపోటుకు గురైయ్యాడు. ఆయన మేనల్లుడు ఈదర వీరయ్యచైదరిని గుర్తుతెలియని దుండగులు హత్యచేయడంతో హుటాహుటిన ఆసుపత్రికి వచ్చి వీరయ్యచౌదరి మృతదేహాన్ని చూచి కంటతడిపెట్టుకుని భావోద్రేహానికి లోనైన హరిబాబు అక్కడికక్కడే కుప్పకూలడంతో ఆస్పుపత్రికి తరలించి వైద్యచికిత్స అందిస్తున్నారు. ఆయనను ఎమ్మెల్యేలు దామచర్ల, బియన్ విజయకుమార్, ఎంపి మాగుంటలు పరామర్శించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## సివిల్స్‌లో 225 ర్యాంకు సాధించిన పేర్నమిట్ట వాసి కౌశిక్

**సంతనూతలపాడు, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట గ్రామానికి చెందిన డి.ఎస్.పి అన్ను వేణుగోపాల్ కుమారుడు కౌశిక్ నరసింహ యుపిఎస్సి సివిల్స్‌లో ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ తదితర పోస్టులకు సంబంధించి భారతదేశ స్థాయిలో 2 25 ర్యాంకును సాధించారు. సివిల్స్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. కౌశిక్ తండ్రి వేణుగోపాల్ తెలంగాణ రాజధాని హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో డీఎస్పీగా పని చేస్తున్నారు. డీఎస్పీ వేణుగోపాల్‌కు ఒక కుమార్తె కుమారుడు కలరు. వేణుగోపాల్, అరుంధతి కుమారుడు కౌశిక్. సివిల్స్ లో కౌశిక్ 2 25 ర్యాంకును సాధించడం పట్ల పేర్నమిట్ట గ్రామంలో ఆనందోత్సవాలతో అభినందనలు తెలుపుతున్నారు.



ANNU KOUSIK NARASIMHA
11-2-2024

# మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరిని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేశారు. వీరయ్య చౌదరి టీడీపీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. ఒంగోలులోని ఆయన కార్యాలయంలో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ముసుగులతో వచ్చి ఒక్క సారిగా కార్యాలయంలో ప్రవేశించి 30 పైగా కత్తిపోట్లతో ఆయనపై దాడి చేశారు. రక్తపు మడుగులో ఉన్న వీరయ్య చౌదరిని ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు.

**యువనేతగా ఎదిగిన వీరయ్య చౌదరిః**

ఒంగోలు మాజీ శాసనసభ్యులు ఈదర హరిబాబు మేనల్లుడు చౌదరి అంచలంచలుగా జిల్లా స్థాయి నేతగా ఎదిగారు. తొలుత ఈదర హరిబాబు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన కార్యాలయంలో దరఖాస్తులు పరిశీలన ఎమ్మెల్యేకు అండగాఉండేవారు. అనంతరం సంతనూతలపాడు నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుని తెలుగుదేశంపార్టీ రాజకీయాల్లో చురుకైన యువనేతగా ఎదిగారు. జెన్కో వ్యతిరేక ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాల్లో యువ నేతకు మంచి గుర్తింపు వచ్చింది. నాగులుప్పలపాడు ఎంపీపీగా పని చేశారు. మండలంలో అనేక సాంఘిక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మండలంలో బలమైన ఓటు బ్యాంకుని ఏర్పరుచుకున్నారు.ప్రస్తుత రాజకీయాలలో యువతలో మంచి పట్టు ఉన్న నాయకుడిగా ఎదిగారు. తెలుగుదేశం పార్టీలో యువగళం పాద యాత్ర సంతనూతపలాడు నియోజకవర్గంలో యువనేతగా ముందుండి నడిపించారు. ప్రస్తుత శాసనసభ్యులు విజయ్‌కుమార్‌కు ముఖ్య నేతగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపుకు ఆయన కృషి చేశారు.



**రాజకీయంగా దూకుడుః**

సంతనూతలపాడు నియోజకవర్గంలో రాజకీయంగా దూకుడు గల యువనేతగా ముప్పవరపు వీరయ్య చౌదరి గుర్తింపు పొందారు. ఆయన నాలుగు మండలాల నాయకులతో పరిచయాలు ఉండేవి. మంచి నేతను కోల్పోయామని ఆ గ్రామాల్లో నేతలు, కార్యకర్తలు చెప్పడం విశేషం.

**ఘోరంః**

ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యతో నాగులుప్పలపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయన పటానికి దండలు వేయడం, నల్ల రిబ్బన్లతో నిరసనలు సంతాపాలు గ్రామాల్లో హోరెత్తుతున్నాయి.మండలంలో శాంతి పద్దతులు పర్యవేక్షించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

**పలువురు సంతాపంః**

నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్యచౌదరి హత్య జరగ దంతో ఆయనకు తెలుగుదేశం పార్టీ నేతలు, శాసనసభ్యులు పలు వురు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

**మృతదేహాన్ని సందర్శించిన నేతలుః**

ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రిలో మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి మృతదేహాన్ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌లు సందర్శించారు.







## నీటిఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

*- ఇబ్బందులు లేకుండా ప్రజలకు మంచినీరు అందించాలి*

*- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి*

**టంగుటూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**



కొండపి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. మంగళవారం నాడు తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి దృష్ట్యా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీరు అందించాలన్నారు. నియోజకవర్గంలో ఎంత నీరు అవసరం ఉంది. నీటి సరఫరాకు ఏమైనా సమస్యలున్నాయా అని సంబంధిత విషయాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి జన్మదిన వేడుకలు

*- సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహణ*

*- అనాథపిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు*

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పుట్టిన రోజు వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు పట్టణంలోని భాగ్యనరగ్ హౌసింగ్ బోర్డు కాలనిలోని బొమ్మరిల్లు అనాథాశ్రమంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసిన కల్యాణ్ చక్రవర్తి అనంతరం వారికి స్వీట్లు పంచిపెట్టారు. రూ.10,000 విలువగల నిత్యావసరాలను అందించారు. అనంతరం రామ్ నగర్ 3వ రోడ్డులోని బాలసదన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆయనే స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పురందేశ్వరికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పురందేశ్వరి మేడం నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఆమె నాయకత్వంలో పనిచేయడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని చెప్పారు. పురందేశ్వరిగారిని భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు న్యాయం చేయాలి

*- మాజీ మంత్రి మేరుగ నాగార్జున*

*- పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ నిరసన*

*- వెల్లంపల్లి పొగాకు బోర్డు వద్ద బైటాయించి మాజీ మంత్రి మేరుగ నాగార్జున*

*- కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి, రైతులను ఆదుకోవాలి*

*- పంట ఉత్పత్తులను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి*

**మద్దిపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**





పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ మంత్రి మేరుగ నాగార్జున రైతుల పక్షాన తెలిపారు. మంగళవారం మండలంలోని వెల్లంపల్లి పొగాకు బోర్డులో జరుగుతున్న వేలం పాటను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన రైతులతో వారి బాధలను, వేలం పాట జరుగుతున్న తీరును పొగాకు రైతులని అడిగి తెలుసుకున్నారు. అనంతరంఆయన పత్రికా విలేకర్ల సమావేశంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పంట వేసిన రైతు కూడా కూటమి ప్రభుత్వంలో సంతోషంగా లేరని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంట మద్దతు ధర కల్పించకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులందరూ తమ పంటలకు మద్దతు ధరలు లేక దళారుల పాలై విలవిల్లాడుతున్నారని అన్నారు. నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వరి పంట వేసిన రైతులు పంటను అమ్ముకోలేకపోతున్నారని, అదేవిధంగా గత ఏడాది మంచి ధర పలికిన మిర్చి ఈ సంవత్సరం ధరలు లేక మిర్చి రైతులు విలవిల్లాడిపోతున్నారని అన్నారు. దీనిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు మిర్చి యార్డు కొచ్చి మిర్చి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ప్రశ్నిస్తే ఆయన కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకున్నారని అన్నారు. వ్యవసాయ శాఖమంత్రి మిర్చి క్వింటాకు రూ.11వేల రూపాయల మద్దతు ధరను ఇస్తామని చెప్పి ఆ విషయాన్ని గాలికి వదిలేశారు. ఈ ప్రాంతంలో పండే శనగ, మొక్కజొన్న పంటలకు కూడా సరైన మద్దతు ధర లేక దళారులు అతి తక్కువ ధరకు అడుగుతున్న క్రమంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతంలో అత్యధికంగా పొగాకు పండించే రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి పాలన రైతులకు భాగా గుర్తుందని అన్నారు. రైతులకు వ్యవసాయం దండగా అని మాట్లాడినంటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడా అదే పందానం అనుసరిస్తున్నారని విమర్శించారు. గతంలో క్వింటా ధర రూ.36వేల రూపాయల వరకు కొనుగోలు చేసిన పొగాకు కంపెనీలు ఇప్పుడు రూ.23వేలకే కొనుగోలు చేయటా నికి తటపటాయిస్తున్నాయని ఆయన అన్నారు. వేలం కేంద్రానికి తీసుకొని వచ్చిన పొగాకు బేళ్లు సగానికి పైగా నోబిడ్ అవ్వడం అత్యంత దారుణం అని, పొగాకు పంటను వేసిన కౌలు రైతులు కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే ఈ కూటమి ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లే విధంగా తమ చర్యలు ఉంటాయని, అవసరమైతే ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని రైతులకు తెలిపారు. ఈ క్రమంలో ఆయన రైతులకు మద్దతు ధర కల్పించలేని కూటమి ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ వేలం కేంద్రం ఫ్లోర్లో బైటాయించారు. పలువురు పొగాకు రైతులు గత నాలుగు సంవత్సరాల నుంచి పొగాకు ఇతర పంటలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంచి గిట్టుబాటు ధరలు కల్పించబడ్డాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధరలు లేక అన్ని పంటల రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిట్టుబాటు ధరల నిధులను మంజూరు చేసి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు పోలవరపు శ్రీమన్నారాయణ, దుంపా చెంచిరెడ్డి, సీనియర్ నాయకులు గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నల్లమలపు కృష్ణారెడ్డి, వాకా కోటిరెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి గుంతోటి రవి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బెజవాడ శ్రీరామ్ మూర్తి(రాము), గుడ్డపాతల రవి, మద్ద లక్ష్మీనారాయణ, పల్లకి సత్యనారాయణరెడ్డి, వల్లంరెడ్డి బాల ఆంజనేయరెడ్డి, జవాజీ లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లల ఆంజనేయులు, వైఎస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, అన్వేష్, పిచ్చిరాజు, కొమ్మూరి సుధాకర్, పోలినేని కోటేశ్వరరావు, రజిని, సంధ్య, ఫ్లోర్ నాయకులు అబ్బూరి శేషగిరిరావు, రావి ఉమామేశ్వరరావు, తదితర రైతు నాయకులు పొగాకు రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం



**మార్టూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
మార్టూరు కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో బాపట్ల జిల్లా మార్టూరు వాస్తవ్యులు కీ.శే ముప్పనేని కోటేశ్వరరావు(స్టూడియో కోటి) 8వ వర్ధంతి సందర్భంగా భార్య ముప్పనేని అరుణకుమారి కుమార్తెలు ముప్పనేని త్రివేణి ముప్పనేని మాన్యశ్రీ, మామ్మర్ది వీరవల్లి శ్రీను, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్ట అయ్యప్పస్వామి, ముద్దన కిరణ్, ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్, ఇతరులు పాల్గొన్నారు.

# ఏపీలో జులైలో కొత్త పింఛన్ల మంజూరు

**దొనకొండ,ఏఫ్రిల్ 22,ప్రభాతవార్త**
ఏపీలో జులైలో కొత్త పింఛన్ల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ వారంలో మంత్రివర్గ ఉపసంఘం మరోసారి సమావేశమై కొత్త పింఛన్ల మంజూరుపై ప్రభుత్వానికి నివేదించనుంది. కొత్తగా వివిధ కేటగిరీల కింద 6 లక్షల వరకు దరఖాస్తులు వస్తాయని అంచనా. ప్రస్తుతం 63.32 లక్షల మందికి పింఛన్ల కోసం రూ.2,722 కోట్లు వెచ్చిస్తున్నారు. కొత్త పింఛన్లకు నెలకు రూ.250 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పంచండి

**- నియోజకవర్గాల ఏపీడీ బసవ సుబ్బారావు**




**సంతనూతలపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
ఉపాధి పనుల్లో ప్రధానంగా కూలీల సంఖ్యను మరింతగా పెంచాలని సంతనూతలపాడు, ఒంగోలు, కొండపి, తదితర పది మండలాల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ బి.బసవ సుబ్బారావు పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం సంతనూతలపాడు చీమకుర్తి మండలాల ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి సంతనూతలపాడు మండల ఏపీవో వాసంతి అధ్యక్షత వహించారు. ఈ వారంలో 6500 మంది కూలీలు టార్గెట్ కాగా సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల్లో రోజుకి 4700 కూలీలు పని చేస్తున్నట్లు ఏపీడీ సుబ్బారావు వెల్లడించారు. టార్గెట్ ప్రకారం ఆయా మండలాల్లో జరిగే ఉపాధి పనులు కూలీల సంఖ్యను దినసరి వారీగా పెంచాలన్నారు. అదే విధంగా రైతు వారి కుంటలు, ఇంకుడు కుంటలు, పశువుల నీటి తొట్టెలు నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కూలీలకు కనీస ధర రూ.290లభించేలా పనులు నిర్వహించాలన్నారు. ఉపాధి కూలీలకు వ్యక్తిగత ఇన్సూరెన్స్ కింద రూ.20రూపాయలు అదేవిధంగా రూ.436 చెల్లించాలని తద్వారా వారికి అన్ని విధాల ప్రమాద భీమా లభిస్తుదని ఏపీడీ బసవ సుబ్బారావు పేర్కొన్నారు. ఉపాధి కూలీలు వారి సొంతంగానే ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఏపీడీ సుబ్బారావు కోరారు. ఈ సమావేశంలో చీమకుర్తి మండల ఏపీవో రాఘవ రాజు, చీమకుర్తి మండల ఈసీ ప్రవీణ్, క్లస్టర్ ప్లాంటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వివాదస్పద డైరీ భూములను పరిశీలించిన జేసీ, ఆర్డీఓ బృందం



**సంతనూతలపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామ పరిధిలోని పాలకేంద్రం వెనుక ప్రాంతంలో గల దక్షిణం వైపున గల వివాదస్పద ఒంగోలు డైరీ భూములను మంగళవారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల్‌కృష్ణ, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీప్రసన్న తదితర అధికారుల బృందం పరిశీలించారు. 2006-08 సంవత్సరాల పరిధిలో సర్వే నెంబరు 140/1కి డైరీ భూములను కొందరు ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇందులో 22 మంది 46 ప్లాట్లను కొనుగోలు చేశారు. సుమారు రెండున్నర ఎకరాల డైరీ భూములను ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారు. ఆయా వ్యక్తులు నుండి డాక్యుమెంట్స్‌ను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించి వాటి కాపీలను తీసుకున్నారు. సదరు ప్రైవేటు వ్యక్తులు ఆయా వివాదస్పద డైరీ భూములను చదును చేశారు. ఈ డైరీ భూములను కొందరు దర్జాగా వీరికి విక్రయించారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, వెంట ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, సంతనూతలపాడు తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మీ, కమ్యూనిటీ సర్వే యుఆర్‌టీ కోటేశ్వరరావు, పేర్నమిట్ట వీఆర్వో కే.జాలయ్య పాల్గొన్నారు. డైరీ భూములను కొనుగోలు చేసిన ప్రైవేటు వ్యక్తుల నుండి అధికారులు బృందం పూర్తి వివరాలను సేకరించారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

## - గంటవానిపల్లెలో విషాధం



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లెలో విద్యుత్ షాక్‌తో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి జరిగిన సంఘటన జరిగింది. ఈ సంఘటనలో అదే గ్రామానికి చెందిన ఎలకపాటి ఏసుదాసు(40) మృతి చెందాడు. తన గృహంలో ఫ్యాన్ స్విచ్ ఆన్ చేస్తుండగా హై ఓల్టేజి రావడంతో చేతికి ఫ్యాన్ వైరు తగిలి కరెంటు షాక్ తగిలింది. ఒక్క సారిగా కింద పడిపోవడంతో ఎలకపాటి ఏసుదాసులో కుటుంబ సభ్యులు దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కుటుబ సభ్యులు, గంటవానిపల్లి గ్రామం శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడికి ఇద్దరుకుమారులు, కుమార్తె ఉన్నట్లు తెలుస్తుంది. పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం తరలించారు.

## దేవప్రసాద్ సతీమణి మృతదేహానికి నివాళులర్పించిన బూచేపల్లి



**దర్శి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గాలిముట్టి దేవప్రసాద్ సతీమణి మేరి గిస్మ అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు వెన్నపూస వెంకటరెడ్డి, సోము దుర్గారెడ్డి, పోశం మధుసూదన్‌రెడ్డి, పాలపోగు డగ్లస్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

**సంతాపం తెలిపిన దళిత సంఘం నాయకులు :**
వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బ్రదర్ గాలిముట్టి దేవప్రసాద్ సతీమణి మేరిగ్రేష్మ అకాల మృతికి దర్శి నియోజకవర్గ దళిత సంఘాల నాయకులు గర్నెపూడి ప్రేమ్‌కుమార్, రాచపూడి మోషే, కువలకుంట్ల గోవింద ప్రసాద్‌మాదిగ, ఇతర దైవజనులు తదితరులు నివాళులర్పించారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య



**దర్శి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
దర్శి మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో గల చింతలపాలెం కు త్రీఫేస్ కరెంటు అందించే క్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న త్రీఫేస్ కరెంట్ లైన్ పనులను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య ఈ వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకే త్రీఫేస్ కరెంటును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఉమామేశ్వరరావు, ఎలక్ట్రిక్ ఏఈ అంకబాబు, 20వ వార్డు కౌన్సిలర్ కనకం శ్రీను,నక్కరంగా, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగం బలోపేతానికి తక్షణ ఆర్థిక సాయం అవసరం - మంత్రి గొట్టిపాటి



**అద్దంకి , ఎఫ్రిల్ 22, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని ఎపి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేంద్రాన్ని కోరారు. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో రాయక్‌కు మెమోరాండాన్ని అందజేశారు. ఎపి పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారీడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం కేంద్రం అందించాలని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్‌ను జాతీయ గ్రీడ్‌కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ (ఆర్ఇఎంజడ్) ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. (ఆర్ఇఎంజెడ్) ద్వారా గ్రీన్ ఎనర్జీ వనరుల అంచనా, షెడ్యూలింగ్, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్.పికుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్ పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్(జిఎన్ఎ) చార్జీల నుండి మినహాయించాలని కేంద్రమంత్రి నాయక్‌కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్టు




**కురిచేడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
ఈనెల 13వ తేదీ కురిచేడు పొలాల్లో జరిగిన ఓ మహిళ హత్య కేసుకు సంబంధించి నిందితుడిని మంగళవారం నాడు కురిచేడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. త్రిపురాంతకం సీఐ జి.హసన్ కథనం మేరకు.. ఈనెల 13వ తేదీన కురిచేడు నుండి దర్శి వెళ్లే రహదారిలో గల పొలాల్లో ఓ మహిళ మృతి చెంది ఉండటం గుర్తించడం జరిగింది. మృతదేహాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా దర్శికి చెందిన ఏడుకొండలు అనే వ్యక్తి ఆమెతో కొన్నేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. ఇతను పొదిలి ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఇటీవల ఆమె మరొకరితో అక్రమసంబంధం ఉన్నట్లుగా నిందితుడు అనుమానాన్ని కలిగిఉన్నాడు. దీంతో ఆమెను నమ్మకంగా కురిచేడు పొలాల్లోకి తీసుకెళ్లి బండరాయితో తలపై తీవ్రంగా గాయపరిచి హత్య చేశాడు. నిందితుడిని మంగళవారం నాడు వెంకటాచలంపల్లి- దొనకొండ అడ్డరోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసును త్వరగా ఛేధించినందుకు కురిచేడు ఎస్సై ఎన్.శివ, ఇతర స్టేషన్ సిబ్బందిని అభినందించారు.

# సర్వేల నుండి మినహాయింపు ఇవ్వాలి



**కురిచేడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
తమకు రెవెన్యూయేతర సర్వేల నుండి మినహాయింపు కల్పించాలని కురిచేడు మండల వీఆర్వోలు, సర్వేయర్లు కురిచేడు ఎంపీడీఓకు విన్నవించుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కురిచేడు ఎంపీడీఓ సతీష్‌బాబును మంగళవారం నాడు కలిసి ఓ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు అందులో కొన్ని విషయాలను ప్రస్తావించారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఇచ్చినటువంటి సర్క్యూలర్ ప్రకారం వీఆర్వోలకు రెవెన్యూకు సంబంధం లేని సర్వేల నుండి మినహాయింపు ఇచ్చే విధంగా ఆదేశాలు ఉన్నాయన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం తాము నీటి పన్ను వసూళ్ల తదితర రెవెన్యూ విధుల్లో బిజీగా ఉన్నందున ఈ సర్వేల నుండి మినహాయింపు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కే.నాగరాజు, శేషగిరి, ఆంజనేయులు, రాజ్యలక్ష్మీ, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై అవగాహన



**కురిచేడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయబోతున్న సబ్సిడీ రుణాలపై కురిచేడులో మంగళవారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగినఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్అర్జున్‌నాయక్ హాజరయ్యారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సతీష్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, పలువురు దరఖాస్తు దారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను వేగవంతం చేయండి



**తాళ్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
మండలంలో ఉపాధి పనులను వేగవంతం చేయాలని ఆ పథకం దర్శి అదనపు ప్రాజెక్టు డైరక్టర్ ఆర్.లలిత కుమారి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మండల స్థాయి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉపాధి పనులకు సంబంధించి కూలీలకు రోజుకు రూ.300లు వేతనం లభించేలా ఉపాధి సిబ్బంది కొలతలివ్వాలని సూచించారు. ఉదయాన్నే పనులకు వెళ్లి 10 గంటల్లోపు ఇంటికి చేరుకుంటే ఎండ వేడిమి నుండి తప్పించుకోవచ్చని సూచించారు. ప్రతి రోజు ఉపాధి కూలీల సంఖ్య పెంచాలన్నారు. ఫారం పాండ్స్, సోక్ పిట్స్, క్యాటిల్ షెడ్లలో ఫోగ్రెస్ పెంచాలన్నారు. ఉపాధి పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల దాహం తీర్చేందుకు మండలానికి 14 తొట్టెలు మంజూరు కాగా 6 తొట్టెలు పూర్తయ్యాయి. మిగిలిన 8 వివిధ దశలలో ఉన్నాయన్నారు. అనంతరం తూర్పు గంగవరంలో నిర్మాణంలో ఉన్న తొట్టిని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు అశోక్, నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌లో కులాలు ఇవే



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
30 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసిన మందా కృష్ణ మాదిగ ఎమ్మార్పిఎస్ ఉద్యమ ఫలితంగా ఎస్సీ 59 కులాలలో వర్గీకరణ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌తో రిజర్వేషన్ ఫలితాలు ఆయా కులాలకు ఇలా వర్తిస్తాయి. ఎస్సీ గ్రూపు-1లో 12 కులాలకు 1 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది. 1 శాతం వర్తించే కులాలు



ఇవే. భావురి, చాచాతి, చండాల, దర్వాసి, దోమ్మ(దొంబార, పైడి, పనో), (మోటి, తోటి) పమిడి, రెల్లి, సప్రూ, అలాగే ఎస్సీ గ్రూపు-2లో 18 కులాలు కలిపి 6.5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఆ కులాలు ఇలా ఉన్నాయి. అరుంధతియ, బిండ్ల, చమర్(మోచి, ముచి, చమ్మర్, రవిదాసు, చమ్మర్, రోహిదాస్)చంబారు, డక్కల్ డక్కల్వార్, ధోర్, గోదారి, గోసంగి, జగ్గలి, జాంబవులు, కొలుపుల వాన్లు,



(పంబడ, పామబండ,మాదిగ, మాదిగ దాసు(మాస్టిన్), మంగు, మంగుగారోడి, మాతంగి, సమగర సింధు, (సింధోలు) మున్నగు 18 కులాలు ఎస్సీ గ్రూపు-2 లో రిజర్వేషన్లు పొందుతారు. అలాగే ఎస్సీ గ్రూపు-3లో 29 కులాలు కలిపి 7.5శాతం రిజర్వేషన్ కల్పించారు. ఆ 29 కులాలు ఇలాగ ఉన్నాయి. ఆది ద్రావిడ, అనాముఖ, ఆర్యమాల, అరవమాల,బరికి, బైగార(బైగారి) చలవాది, ఎల్లామాల్వార్, ఎల్లమాలవాండ్లు, హోలేయ, హోలేయదాసరి, మాలదాసరి, మాలదాసు, మాలహన్నాయ్, మాలజంగము, మాలమస్తీ, మాలసాలె(నెట్కానీ), మాలసన్యాసి, మన్నె, ముండ్ల, సంబాన, ఎతల, వలువన్, ఆది ఆంధ్ర, మాస్తి, మిత అయ్యల్వారు, పంచమ(పర్వ) కులాలు ఎస్సీ గ్రూపు 2 ద్వాఅ రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఏదీ ఏమైనప్పటికి ఎస్సీ వర్గీలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంద కృష్ణమాదిగకు ఎస్సీ జాతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మారుతున్న నేటి సమాజంలో ఈ కులాలను ఆదుకున్న ఆధునిక దేవుళ్ళుగా వీరిని ఎస్సీ జాతులు హృదయపూర్వకంగా ఆరాధిస్తున్నారు.

# 457 పొగాకు బేళ్ళకు విక్రయాలు

**సంతనూతలపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు-1వ పొగాకే వేలం కేంద్రంలో మంగలశారం జరిగిన వేలంలో 457 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగాయి. గురవారెడ్డిపాలెం క్లస్టర్ పరిధిలోని 728 పొగాకు బేళ్ళను వేలానికి అనుమతించారు. వీటిలో 271 పొగాకు బేళ్ల వివిధ కారణాలచే తిరస్కరింపబడినవి. పొగాకు కిలో వక్కింటికి అత్యధిక ధర రూ.280 పలికాయి. కనిష్ట ధర రూ.210 లభించాయి. సరాసరి దర పొగాకు కిలో వక్కింటికి రూ.249.40 పైసలు లభించాయి. వేలాన్ని నిర్వహణ అధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

**- 25 రోజులకు రూ.7,68,597 లు ఆదాయం**



**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ హుండీలెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఆర్ రమణమ్మ శ్రీశైల దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఆలయకార్యనిర్వహణాధికారి గోలమారిశ్రీనివాసరెడ్డి ఆధ్వర్యం లో స్వామి హుండీలెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో స్వామి హుండీ ఆదాయం 25రోజులకుగాను రూ.7,68,597 లు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి గోలమారి శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు సహాయ సహకారాలు అందించిన శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ సహదిత్ వెంకటత్రివినాగ్‌లకు, అదేవిధంగా అన్ని శాఖల అధికారులకు, పట్టణ ప్రముఖులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బాల్యంతో అనాధ పిల్లలను గుర్తించాలి

**- జిల్లా నోడల్ అధికారి గిరిధర్ శర్మ**



**రాచర్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు బాల్యం ద్వారా అనాధ పిల్లలను గుర్తించి వారికి ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తుకు బాటలు వేయాలని బంగారు బాల్యం జిల్లా నోడల్ అధికారి గిరిధర శర్మ అన్నారు. బంగారు బాల్యం అనే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ఈ కార్యక్రమం ద్వారా అనాధ పిల్లలను తల్లి లేదా తండ్రి లేని పిల్లలను, తల్లిదండ్రి లేని పిల్లలను, బాల కార్మిక పిల్లలని, ఎయిడ్స్ బాధిత పిల్లలను, అంగవైకల్యం కలిగిన పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా మొట్టమొదట రాచర్ల మండలాన్ని ట్రయల్ రన్ మండలంగా ఆమె ఎంపిక చేసిందని, ఆమె ఆదేశాల మేరకు రాచర్ల మండలంలో మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ, దిక్కులేని, తల్లితండ్రి లేని, ఎయిడ్‌బాధిత, అంగవైకల్యం కలిగిన పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, అదేవిధంగా వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని వారికి ప్రభుత్వ పథకాలు తప్పకుండా అందే విధంగా చూడాలనేదే ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాన్ని కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన ప్రత్యేక అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు, పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, తదితర సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మన మండలంలో ఈ కార్యక్రమం ఫలితాలు ఎలా ఉన్నాయో పరిశీలించి అనంతరం ఈ కార్యక్రమాన్ని జిల్లా అంతటా అమలు చేయాలని ప్రణాళికలు రూపొందించుకోవడం జరిగిందని అన్నారు. సిబ్బందిపై తెలిపిన పిల్లలను గుర్తించి వారి వివరాలను సంబంధిత యాప్ నందు జాగ్రత్తగా నమోదు చేయాలని, నమోదు చేసిన సమచారాన్ని ఈనెల ఆఖరులోపు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ బంగారు బాల్యంలో అందరూ భాగస్వాములు కావాలసిన అవసరత గురించి వివరించారు. సచివాలయ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు బాధ్యతగా ఈ కార్యక్రమంలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. ఎస్సై పి కోటేశ్వరరావు మాట్లాడుతూ బంగారు బాల్యం మంచి కార్యక్రమమని, ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారిస్తే మంచి ఫలితాలు వస్తాయని కాబట్టి సిబ్బంది ఈ కార్యక్రమంపై విజయవంతమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం వసంతకుమారి, రాచర్ల జడ్‌పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బిఎల్ రామానాయక్, ఎన్జీవో ప్రతినిధులు ఇల్లూరి ప్రేమ్ కుమార్, కత్తి అనోజి రావు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్‌ఓడి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరెడ్డి, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. బంగారు బాల్యం నోడల్ జిల్లా అధికారిగా బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా రాచర్లకు విచ్చేసిన గిరిధర్ శర్మను సంబంధిత అధికారులు ఘనంగా సన్మానించారు.

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో

# ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలి

**- ఉపవిద్యాశాఖ అధికారి బి శామ్యూల్ జాన్**



**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా మార్కాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం మంగళవారం ఉప విద్యాశాఖ అధికారి బి శామ్యూల్ జాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తమ పాఠశాలల పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పూర్వ విద్యార్థుల సహకారంతో అందరినీ సమన్వయం చేసుకుంటూ పాఠశాలలో విద్యార్థుల నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా తమతమ పరిధిలోని గృహాలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల వసతులు, వనరులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య, ఇత్యాది అంశాలను వివరించాలని తెలిపారు. విద్యార్థుల నమోదును పెంచాలని, ఒక టార్గెట్‌ను ఏర్పాటు చేసుకొని సదరు టార్గెట్‌ను అందిపుచ్చుకునేలా కృషిచేయాలని సూచించారు. అలాగే తమ క్లస్టర్ పరిధిలోని అంగన్ వాడీ, ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు నూరుశాతంపై తరగతులలో చదువుకొనసాగేలా 100శాతం ట్రాన్సిషన్ జరిగేలా చూడాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో ప్రవేశించిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నూతనంగా ఉపాధ్యాయుల నియామకం చేపడుతున్న ప్రభుత్వ ప్రకటన గురించి విస్తృత ప్రచారం చేసి నిరుద్యోగులకు చక్కటి మార్గదర్శనం చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల వివరాలు సేకరించి ధృవీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మే నెలల్లో రిటైర్మెంట్ కానున్న ఉపవిద్యాశాఖ అధికారి బి శామ్యూల్ జాన్, మరో ముఖ్య అతిథి ఒంగోలు ఉపవిద్యాశాఖ అధికారి ఎ చంద్రమౌళీశ్వర్, ఏప్రిల్, మేనెలల్లో రిటైర్మెంట్ కానున్న ప్రధానోపాధ్యాయులు కె కాశయ్య, కె తిరుపతిరెడ్డి, డి గురుస్వామి, సుబ్రహ్మణ్యం, డి వరలక్ష్మీ తదితరులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని ఆర్థిక సహాయం



**గిద్దలూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
కొమరోలు మండలం దద్దవాడ పంచాయితీ కంకరవానిపల్లె గ్రామ ఎస్సీ పాలెంకు చెందిన మట్టెమల్ల సుజాత పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధితురాలు మట్టెమల్ల సుజాత పక్షవాతానికి గురై చాలాకాలంగా మంచానికి పరిమితమై ఉంది. ఇటీవల కాలంలో ఆమె భర్తకు కాలు విరగడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం అందించుకోలేక కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులతో కలిసి మంగళవారం కంకరవానిపల్లె గ్రామానికి వెళ్ళి బాధితులకు గ్రామ పెద్దల సమక్షంలో రూ.10వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవాసంస్థ కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సెక్రటరీ పందనబోయిన భూపల్ యాదవ్, మల్లిఖార్జున రెడ్డి, నారాయణ, బాల వెంకటరెడ్డి, కృష్ణ, కాశిరావు, నరసింహ, బాలసుబ్బయ్య, సుబ్బరాయుడు, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి జన్మదిన వేడుకలు



**కొనకనమిట్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ కేంద్ర మంత్రి దగ్గుపాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు మంగళవారం పొదిలి బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ముస్లిం మైనార్టీ మోర్చా కన్వీనర్ ఎస్‌డీ ఖాదర్ భాషా, బీజేపీ పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, పొదిలి మండలబీజేపీ నాయకులు భాష, రఫీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామేపల్లిలో భక్తి శ్రద్ధలతో పోలేరమ్మ వార్షిక ఉత్సవం



**సంతమాగులూరు ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

మండలంలోని కామేపల్లి లో వేంచేసి యున్న పోలేరమ్మ ఆలయ వార్షిక ఉత్సవాన్ని మంగళవారం భక్తి శ్రద్దలతో జరిపారు. ఉదయం నుండే భక్తులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. కామేపల్లితో పాటు పరిసరగ్రామ భక్తులు కూడా ఈ ఆలయ వార్షిక వేడుకలో పాల్గొన్నా అమ్మవారికి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నేడు ఐసీడీఎస్ కార్యాలయంలో పోషణ్ పక్వాడా - సీడీపీఓ సుధ



**సంతమాగులూరు, ఏప్రిల్ 22 ,ప్రభాతవార్త**

సంతమాగులూరు ఐసీడీఎస్ కార్యాలయంలో ప్రాసెక్ట్ స్థాయి పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు సీడీపీఓ సుధ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పరిధిలోని సంతమాగూరు, బల్లికురవ మండలాలలోని అన్ని అంగనవ్డాఈ కేంద్రాల కార్కర్తలు , మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్బవతులకు సామూహిక శ్రీమంతాలజరపడం జరుగుతుందన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**సీఎస్‌పురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మంగళవారం శీలంవారిపల్లె గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించి, రోడ్లను మురుగునీరు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ ఫౌడర్ చల్లారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలోని మురుగు నీరు కాలువలు లేకుండా చూడాలని, మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుఎన్ఎస్ఎస్ ఫోగ్రాం ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీవిద్యా ఆధ్వర్యంలో నిర్వహించారు.

## క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించాలి

### - డీటీసీపీ శ్రీవాణి



**పొన్నలూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

స్థానిక ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం వైద్య సిబ్బందితో పలు రకాల ఆరోగ్య సమస్యలపై సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా డీటీసీపీ శ్రీవాణి పలు ఆరోగ్య అంశాలపై ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఉన్న ఆరోగ్య సిబ్బంది మొదటిగా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామాలలో క్షయ, కుష్టు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగు పరీక్షలు నిర్వహించి, కావాల్సిన మందులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కృష్ణచైతన్య, రవి కిరణ్, మల్లిఖార్జున ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిజియోథెరపిపై అవగాహన



**వెలిగండ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా పర్యవేక్షణలో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కి చెందిన ఫిజియోథెరపి డాక్టర్ వెంకటరమణ ఫిజియోథెరపిపై సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపి అనేది శారీరక కదలికలను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సమస్యలను చికిత్స చేయడానికి, నివారించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది వ్యాయామం, మసాజ్, ఇతర పద్ధతుల ద్వారా నొప్పి, దృఢత్వం, చలనం కోల్పోవడం వంటి సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుందని తెలిపారు. ఫిజియోథెరపి ద్వారా రోగులు రోజువారి కార్యకలాపాలను మరింత సులభంగా చేయగలుగుతారని తెలిపారు. ప్రతి సచివాలయ సిబ్బంది ఫిజియోథెరపిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అఇవృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, ఫిజియోథెరపి డాక్టర్ వెంకటరమణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీఓ



**వెలిగండ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలంలోని రామ గోపాలపురం, రామలింగాపురం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్‌తోకలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా వీలుదేని మస్టర్లలో ఎటువంటిఅవినీతిజరగకూడదని,ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పని చేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. అనంతరం పంచాయతీలో నిర్మిస్తున్న నీటి తొట్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలాజీ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యాచకురాలు మృతి



**బల్లికురవ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

అద్దంకి నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై మండలంలోని వి.కొప్పెరపాడు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని యాచకురాలు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం గుర్తు తెలియని మహిళ గత కొంతకాలంగా కొప్పెరపాడు దుకాణాల వద్ద యాచిస్తూ పొట్ట పోసుకుంటుంది. అయితే ఆమె రోడ్డు దాటే క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. సంఘటన స్థలంలోనే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, మృతురాలి వివరాల కోసం ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాయలసీమ సీనియర్ నేత ఆదోని ఎమ్మెల్యేని కలిసిన నలమాల తిరుపతిరావు



**మార్టూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

బాపట్లలో కాపు కళ్యాణమండపంలో భారతీయ జనతా పార్టీ బాపట్లజిల్లా నూతన అధ్యక్షులుగా కొండముది బంగారు బాబు ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసిన ఏపీ రాయలసీమ ముఖ్యనేత ఆదోని ఎమ్మెల్యే బీజేపీ పార్టీ పీవీ పార్థసారథి ని బీజేపీ పార్టీ బాపట్ల జిల్లా నాయకులు నలమాల తిరుపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.వెంకటరావు, సిద్ది ఆత్మలింగారావ్, గోనుగుంట్ల వెంకట సుబ్బారావు, గుంటూరు శంకరరావు, దారా సురేష్, దారా అనిల్, గుంటూరు హనుమంతరావు, మార్టూరు మండల అధ్యక్షుడు నాగహరగోపాల్, చేబ్రోలు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నాగంపల్లి, నాయుడుపేట గ్రామాల్లో ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్



**కొనకనమిట్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

మండలంలోని నాగంపల్లి, నాయుడుపేట గ్రామాల్లో ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 నరసింహారావు మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు, 5 తరగతులకు 5 గురు టీచర్ల నియామకం, విద్యార్థులకు కలిగే ప్రయోజనం గురించి తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు వివరించారు. నాగంపల్లిలో ప్రతిపాదిత ఉన్నత పాఠశాల గురించి వివరించి విద్యార్థులను అందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా అందించే వివిధ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జేవీ నాయక్, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, సీఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడితే తప్పకుండా గుర్తింపు లభిస్తుంది

### - కో- ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా ఎంపికైన రంగారెడ్డి



**అర్ధవీడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

పార్టీకోసం కష్టపడితే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్‌గా ఎంపికైన కొనతం రంగారెడ్డి అన్నారు. అర్ధవీడు మండల కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్‌గా ఆయన ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆశీస్సులతో ఆయనకు ఈ పదవి లభించిందని అన్నారు. మంగళవారం గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకోసం నిజాయితీగా పనిచేశానని, తన నిజాయితీని, తన కష్టాన్ని గుర్తించిన పార్టీ అధిష్టానం, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్‌గా ఎంపిక చేశారని అన్నారు. తెలుగుదేశంపార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తనను ఏకంగా సొసైటీ బ్యాంకు ఛైర్మన్‌గా ఎంపిక చేశారని ఇది తన జీవితంలో మరచిపోలేని రోజు అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణ కలిగి చిత్తశుద్ధితో పార్టీ అభివృద్ధికోసం పనిచేస్తే ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అందుకు నిదర్శనం తన ఎంపికే అని అన్నారు. తనపై నమ్మకముంచి తనకు బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తానని అన్నారు. సొసైటీ బ్యాంకు ఛైర్మన్‌గా ఎంపికైన రంగారెడ్డిని మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అభినందించారు.

## 3 నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసీ ఆవరణములో డిపోకు కేటాయించిన 3నూతన ఆర్టీసీ బస్సులను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మొదటగా టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. పచ్చజెండా ఊపి మూడు నూతన బస్సులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1977లో గిద్దలూరు ఏపిఎస్ ఆర్టీసీ డిపో ఏర్పడిందని, అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు 3నూతన ఏపిఎస్ ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో ఏపిఎస్ ఆర్టీసీ బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామని, ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను అన్నిరూట్లకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో, యూనియన్ నాయకులతో, డిపో మేనేజర్, సిబ్బందితో కలిసి గిద్దలూరు డిపో అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. గత ప్రభుత్వం కేవలం ఏపిఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయితీ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, ఆర్టీసీ డిఎం చంద్రశేఖర్, జడ్‌పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బైలడుగు బాలయ్య,సొసైటీ బ్యాంకు ఛైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య,మండలపార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేషావలి, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, మహిళా కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ నేషనల్ క్రీడలకు ఎంపికైన పాండు నాయక్

### - రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

అస్సాం రాష్ట్రంలోని డిస్పూర్ పట్టణంలో ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరగనున్న రగ్బీ నేషనల్స్ క్రీడలకు ప్రకాశం జిల్లా నుండి ఎంపికైన గిద్దలూరు మండలం వెల్లుపల్లె గ్రామానికి చెందిన కీ.శే. జరుబుల రమణనాయక్ కుమారుడు పాండు రంగ నాయక్ మంగళవారం ఉదయం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి యువకుడు పాండురంగనాయక్‌ను ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో జరిగే క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలని, తనవంతు సహకారం తప్పకుండా చేస్తానని అన్నారు. అస్సాం రాష్ట్రంలో జరిగే క్రీడల్లో పాల్గొనేందుకు ప్రోత్సాహకంగా రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ప్రతిభ కనబరచి, గ్రామానికి, నియోజకవర్గానికి, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకుని రావాలని యువకునికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్లుపల్లె గ్రామ నాయకులు బద్రి గోపాల్ రెడ్డి, కంకర వెంకటరెడ్డి, కంకర రామశంకర్ రెడ్డి, సుగాలి వెంకటేశ్వర నాయక్, దొంతర రామయ్య, తిరుపతయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన

## అనుములపల్లెవాసి డా. పి మనోజ్ కుమార్







**గిద్దలూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

సంగీత కార్యక్రమంలో రాచర్ల మండలం అనుములపల్లె గ్రామానికి చెందిన డా.పి మనోజ్ కుమార్ గిన్నిస్ ప్రపంచ రికార్డులో స్థానం సంపాదించారు. 2024 డిసెంబర్ 1వ తేదీన నిర్వహించిన ప్రపంచ స్థాయి సంగీత కార్యక్రమంలో 18దేశాల నుండి మొత్తం 1090 మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా కీబోర్డుపై సరళిస్వరాలు వాయించగా 1046మంది విద్యార్థులు అర్హత సాధించారు. ప్రపంచ గిన్నిస్ బుక్ అధికారులు దీనిని గిన్నిస్ ప్రపంచ రికార్డుగా గుర్తించారు.14 ఏప్రిల్ 2025న హైదరాబాదులోని దిలైఫ్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఈ గిన్నిస్ రికార్‌కు సంబంధించి సర్టిఫికేట్‌ను గిన్నిస్ అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. డా. పి మనోజ్ కుమార్ సంగీతంపై ఆసక్తి ఉండడం ద్వారా హల్లేల్ మ్యూజిక్ స్కూల్ వారు నిర్వహించే ఉచిత సంగీత శిక్షణ కార్యక్రమంలో చేరారు. అగస్టిన్ దండింగి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణ ద్వారా స్వరాలు మరియు కీబోర్డు వాయిద్యంపై నైపుణ్యం సంపాదించారు. ఈయన ప్రస్తుతం రాచర్ల మండలం అనుములపల్లె గ్రామంలోని గ్రేస్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి నందు దేవుని సేవ చేస్తున్నారు. అద్భుత ప్రతిభను ప్రదర్శించి గిన్నిస్ ప్రపంచ రికార్డులో స్థానం సంపాదించిన డాక్టర్ పి మనోజ్ కుమార్‌ను సంగీత బోధకులు, సంఘస్తులు, స్థానిక ప్రముఖులు, పలువురు విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు, ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ గుర్తింపు స్థానిక ప్రాంతానికి కూడా ఎంతో ఘనతను, గౌరవాన్ని తీసుకువచ్చిందని వారు తెలిపారు.

## మండల పదవులు స్వీకరించిన వారికి ప్రత్యేక అభినందనలు



**మద్దిపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ఇటీవల మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలలో ఎంపిక అయిన వారిని సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మంత్రి మేరుగ నాగార్జున అభినందించారు. వైఎస్సార్‌సీపీ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా మండవ బాలచంద్రమౌళి, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా రాయపాటి విల్సన్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా పి.సంధ్య ఎంపికైన నేపధ్యంలో మంగళవారం మద్దిపాడు వద్ద ఉన్న సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మేరుగ నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో ఆయన పార్టీలో కష్టపడి పని చేసే వారికి పదవులు దక్కుతాయని అన్నారు. పార్టీని బలోపేతం చేసే విధంగా తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. పదవులు చేపట్టినటువంటి పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ మేరుగ నాగార్జున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ ఉపాధ్యక్షుడు వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, రామాంజనేయులు, నాదెండ్ల మహేష్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పొదిలి మండల ఎంజీఎన్‌ఆర్ఈజీఎస్ ఏపీవోగా మహాలక్ష్మీ



**కొనకనమిట్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

పొదిలి మండల మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా మహాలక్ష్మీ బాధ్యతలు చేపట్టారు. ఈమె కొండపి మండలంలో పని చేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఏపీవో వెంకట్రావు, ముండ్లమూరు మండలానికి బదిలీ అయ్యారు.

## నూతన విద్యార్థులకు ఆనంద స్వాగతం

### - మండల విద్యాశాఖాధికారి పి.ఆజనేయులు




**యర్రగొండపాలెం,ఏప్రిల్22,ప్రభాతవార్త**

మండంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఆరోతరగతిలో చేర్చేందుకు పట్టణంలోని ఎస్‌సి పాలెం,బీసి స్కూలు, మొగుళ్లపల్లి(యం)పాఠశాలలనుంచి సుమారు 25మంది విద్యార్దులు వారి తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి మంగళవారం రావడం జరిగిందని యంఇవో పి.ఆంజనేయులు తెలిపారు. వైపాలెం పాఠశాల సిబ్బందికొత్తగా ఆరోతరగతిలోకి వచ్చిన విద్యార్థులకు స్వీట్స్ ఇచ్చి ఆనందంగా స్వాగతం పలికారు. చిన్నారులు పాఠశాలలో ఉత్సాహంగా , ఆనందంగా గడిపారు. ఐఎఫ్‌పీల ద్వారా పాఠ్యాంశాల బోధన ఎలా ఉంటుందో టీచర్లు వివరించారు. ప్రభుత్వం...విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఒక పండుగ వాతావరణంలో విద్యార్థులను చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ2 మల్లునాయక్ మాట్లాడుతూ...ఈనెల 24నుంచి వేసవి సెలవులు ఇవ్వనున్న సందర్భంగా ఐదేళ్లు నిండిన వారందరిని ప్రాథమిక పాఠశాలలోనూ, ఆరోతరగతి పూర్తయిన వారిని ఉన్నత పాఠశాలలోనూ వందశాతం చేరేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎంఈఓ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యయురాలు నాగరాణితో పాటు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు... జె.వెంకటేశ్వర్లు, కృష్ణారావు, లక్ష్మీ, నందగోపాల్, శేషారావు, జేమ్స్‌పాల్,సాదిక్, బాలీబాయి, శ్రీకాంత్, సీఆర్ఎం కోటేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేళాపాళాలేని విద్యుత్ కోతలు...ఉక్కపోతతో అల్లాడుతున్న జనం!

### - సకాలంలో స్పందించని విద్యుత్ సిబ్బంది...నిరుపయోగంగా ఉన్న వీసీబీ!





**యర్రగొండపాలెం,ఏప్రిల్22,ప్రభాతవార్త**

యర్రగొండపాలెంలో పట్టణంలో ఎలాంటి ఈదురు గాలులు లేకున్నా రోజులో పదుల సార్లు కరెంట్ కోతలు విధిస్తున్నారు. దీంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారు. పట్టణాన్ని రెండు ఫీడర్లుగా విభజించి యర్రగొండపాలెం, మిల్లంపల్లి సబ్‌స్టేషన్ల నుంచి విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. సోమవారం రాత్రి మిల్లంపల్లి ఎస్ఎస్ పరిధిలో పదే పదే కోతలు విధించారు. దీంతో ఉక్కపోత, దోమల బారినుంచి తప్పించుకునేందుకు రోడ్లపైకి చేరారు. కరెంట్ అన్నిసార్లు ఎందుకు పోతుందో అర్థంకాక తలలు పట్టుకున్నారు. ఇక మంగళవారం సాయంత్రం వైపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోనూ కరెంట్ చాలాసార్లు పోయింది. కరెంట్ డిమాండ్‌ను తట్టుకునేందుకు వీలుగా 2020లోనే 11కేవీ వీసీబీ తీసుకొచ్చినా నేటికి దానిని బిగించకుండా నిరుపయోగంగా ఉంచారు. దాని ఫిట్ చేసినట ్లయితే కరెంట్ కోతలనుంచి కాస్తైనా ఉపశమనం దక్కేదని వినియోగదారులు వాపోతున్నారు. కనీసం దీనినైనా తొందరగా ఫిట్ చేస్తే కరెంట్ కోతలనుంచి కొంతైనా సాంత్వన దక్కేదని అంటున్నారు. దీనిపై విద్యుత్ ఏఈ అల్లూరయ్యను సంప్రదించగా... అధిక లోడ్ కారణంగా తరచూ లైన్లు ట్రిప్ అవుతున్నాయని...దీంతో సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయని ఆయన తెలిపారు.

## ఉపాధి కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### - వ్యకాసం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు



**సంతనూతలపాడు ,ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ఉపాధి కూలీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సంతనూతలపాడు మండలంలోని మద్దులూరు గ్రామంలో మంగళవారం ఉపాధి పనుల దగ్గరకు వెళ్లి అక్కడ కూలీలతో మాట్లాడారు. ఈసందర్భంగా వారు 13 వారాల నుండి ఉపాధి వేతనాలు ఇవ్వలేదని చెప్పారన్నారు. ఇన్ని రోజులు డబ్బులు ఇవ్వకపోతే ఉపాధి కూలీలు ఎలా బ్రతకాలని వెంకటేశ్వర్లు వాపోయారు. ఇలా బకాయిలు పేరుకుపోతే భవిష్యత్తులో ఉపాధి కూలీలు పనులకు ఎలా వస్తారని ఆయన ప్రశ్నించారు. గ్రామాణ ప్రాంతాల్లో వ్యవసాయ సీజన్ పూర్తయిన తర్వాత పేదలకు ఉపాధి హామీ పథకం జీవనాధారం అని దాన్ని నిర్వీర్యం చేస్తే గ్రామ ఆర్థిక వ్యవస్థ కూడా ముందుకు పోదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఏ ఉద్దేశంతో ఏర్పాటు చేశారో దాన్ని బీజేపీ ప్రభుత్వం నీరుగారుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అన్నవరపు శేషారావు, నాయకులు నాగూరు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కిల్కారి సేవలు గర్భిణీకి వరాలు

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

కిల్కారి సేవలు గర్భిణీకి వరాలు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మార్కాపురం డివిజన్ ఆశా నోడల్ ఆఫీసర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీ, బాలింతల కోసం కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ప్రవేశపెట్టిందని, గర్భిణీకి నాలుగో నెల మొదలుకుని బిడ్డకు ఏడాది వయస్సు వచ్చే దాకా కిల్కారి కాల్స్ వస్తాయని, వారానికి ఒక మారు వాయిస్ కాల్స్ ద్వారా తల్లిబిడ్డల ఆరోగ్య క్షేమ సమాచారం నమోదు అవుతుందన్నారు.కిల్కారి కాల్ నెంబర్ 01244451660ను గర్భిణీ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకుంటే సమాచారం వినవచ్చని, మరలా వినాలి అనుకుంటే టోల్‌ఫ్రీ నెంబర్ 14423కి కాల్ చేయవచ్చన్నారు. అన్ని జాతీయ కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని, వడదెబ్బ నివారణకై ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుంచుకోవాలన్నారు.

## జంగిల్ క్లియరెన్స్ చేపట్టిన అధికారులు

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఉప్పుగుండూరు జంక్షన్, నాగులుప్పలపాడు జంక్షన్, చదలవాడ క్రాస్ జంక్షన్ రోడ్డుకి ఇరువైపులా మంగళవారం అధికారులు జంగ్లిల్ క్లియరెన్స్ చేపట్టారు. నేషనల్ హైవే 216 పీడీ సాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఈ రవి, సూపర్‌వైజర్ మున్నాలు ప్రొక్లైన్ ద్వారా ఈ జంగిల్ క్లియరెన్స్ పనులు నిర్వహించారు.

## యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి డోలా

**టంగుటూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో యానాది సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రిమిటివ్ ట్రైబల్ జాబితాలో తమను చేర్చాలని కోరారు. జనాభా దామాషా ప్రాతిపదికన చట్టసభల్లో యానాది సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ మేరకు వారు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ యానాదుల సంక్షేమానికి కూటబి ప్రభుత్వం కృషి చేస్తోందని, యానాది సంక్షేమానికి కూటబి ప్రభుత్వం కృషి చేస్తుందని, యానాది సామాజిక వర్గానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. యానాదుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు.

## 26న ఉచిత కంటి పరీక్షలు

**టంగుటూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన టంగుటూరులోని బ్రహ్మంగారి మఠంలో రావూరి వెన్నెల మెమోరియల్ ఆధ్వర్యంలో ఈనెల 26న ఉచిత కంటి పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలకు నిపుణులైన డాక్టర్లు విచ్చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తారు. ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

వైద్య ఆరోగ్యశాఖలో ఎన్‌హెచ్‌ఎం క్రింద సిహెచ్‌ఓలుగా పనిచేస్తున్న వారు గత రెండేళ్లుగా జీత భత్యాల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం సహకరించకపోవడంతో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం సిహెచ్‌ఓలను క్రమబద్ధీకరించాలని, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులతో సమానంగా వేతనాలు, పని ఆధారిత ప్రోత్సాహకాలు ఇవ్వాలని, ఇపిఎఫ్‌ఓ పునరుద్ధరించాలని, జాబ్‌ఛార్ట్ ఇచ్చి ఎఫ్ఆర్ఎస్ నుండి సిహెచ్‌ఓలను మినహాయించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా శిబిరానికి ఒంగోలు తాలూకా ఎన్‌జిఓల సంఘం అధ్యక్షులు మంగేష్, మహిళా విభాగం ఛైర్‌పర్సన్ కోటేశ్వరమ్మ విచ్చేసి తమ సంఘీభావం తెలిపారు.

# పొగాకు రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి

## - పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య




**మద్దిపాడు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త**
పొగాకు రైతులకు అన్ని విధాల న్యాయం జరిగే విధంగా పొగాకు బోర్డు ఉన్నతాధికారులను కలిసి విన్నవిస్తామని పొగాకు బోర్డు ఉన్నతాధికారులను కలిసి విన్నవిస్తామని పొగాకు బోర్డు వైస్‌చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రం కార్యాలయం వద్ద విలేకర్లతో మాట్లాడారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున హంగామా చేసిన ఆందోళన చేసిన పొగాకు బోర్డు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. వైసీపీ నాయకులు హంగామా చేసినంత మాత్రాన పొగాకు వేలం కేంద్రంలో రేట్లు పెరగక పోగా రైతులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. మేలిమీ పొగాకుకు గిట్టుబాటు ధర కల్పిస్తారని తెలిపారు. రైతుల పక్షాన ఆందోళనలో చేయాలి కానీ రైతులకు నష్టం జరిగే విధంగా చూడకూడదన్నారు. పొగాకు బోర్డు విధివిధానాలు ఉంటాయని వ్యాపారులను సమన్వయం చేసుకుంటే ఫలితం ఉంటుందన్నారు. పొగాకు బోర్డు ఉన్నతాధికారులు దృష్టికి రైతులు సమస్య తీసుకెళ్లి వ్యాపారులతో సమావేశాలు నిర్వహిస్తే కొంతమేర ప్రయోజనం ఉంటుందన్నారు. పొగాకు 280 గరిష్ట కాగా కనిష్ట ధర రూ.230 పలుకుతుందని పొగాకు బెల్టు తిరస్కరణ ఎక్కువగా ఉంటుందన్నారు. పొగాకు బోర్డు మెంబర్ బొడ్డువ ప్రసాదవరావు మాట్లాడుతూ వేలం కేంద్రంలో పొగాకు బేళ్ల తిరస్కరణ రైతులకు ఇబ్బందికరంగా ఉంటుందని, దానిపై దృష్టి సారిస్తామని తెలిపారు. మాజీ మంత్రిమేరుగ నాగార్జున పొగాకు వేలం కేంద్రంలో ఆందోళన చేయటం ఆక్షేపనియమన్నారు. రైతు సమస్యలు పరిష్కరించే దిశలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తన వంతు కృషి చేస్తున్నాయని తెలిపారు. అసత్య ప్రచారాలతో రైతులకు ఇబ్బందులే కానీ రైతులకు మేలు జరగదన్నారు. ఈ కార్యక్రమంలో పొగాకు వేలం కేంద్రం రైతు అధ్యక్షుడు అబ్బూరిశేషగిరిరావు, రావి ఉమామహేశ్వరరావు, మండువ శ్రీరామమూర్తి, ఎం.గోవిందరాజులు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ వర్ధంతి






**కనిగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం చివరి వరకు జీవితాన్ని అర్పించిన ప్రజా ఉద్యమ నేత కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ 34వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక 10వ వార్డులోని హనీఫ్ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమానికి డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్ర బాబు మాట్లాడుతూ హనీఫ్ నిజమైన ప్రజా సేవకుడిగా కమ్యూనిస్టు సిద్ధాంతాలను చాటి చెప్పారని ప్రశంసించారు. చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ హనీఫ్ కనిగిరిలో ఉప సర్పంచ్‌గా రెండు దశాబ్దాల పాటు సేవలందించారని, అనేక ప్రజా రహిత కార్యక్రమాలు చేపట్టారన్నారు. మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాశం పిచ్చయ్య, పీర్ల మస్తాన్ వలి, ఎస్‌డీ షాహిద్, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్, గుజ్జుల బాలిరెడ్డి, పోతల ప్రభాకర్, సీహెచ్ పవన్ కళ్యాణ్ తదితరులు మాట్లాడుతూ భూ ఉద్యమాలు, సాగర్ కుడి కాలువ, వెలిగొండ జలాల సాధనలో హనీఫ్ పోషించిన పాత్రను గుర్తు చేశారు. వర్ధంతిని పురస్కరించుకుని హనీఫ్ కుటుంబ సభ్యులు మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ, అల్పాహారం, మొక్కల నాటుట వంటి సేవాహిత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## వక్ఫ్‌చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లిం ఆధ్వర్యంలో ర్యాలీని జయప్రదం చేయండి



**దర్శి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులోని గల మర్కస్ మసీద్‌లో మంగళవారం ముస్లిం పెద్దలు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దర్శి నియోజకవర్గ ముస్లిం సోదరి, సోదరులు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు దర్శి పట్టణంలో మర్కస్ మసీద్ నుండి గడియారస్తంభం సెంటర్ వరకు భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించబోతున్నామని తెలిపారు. భారతదేశంలో ముస్లిం హక్కులను హరిస్తున్నారని, ముస్లింల వారి ఆస్తిపై కోసం ఏర్పాటు చేసుకున్న వక్ఫ్ భూములను ఆస్తులను చట్ట రూపంలో ప్రభుత్వం దోచుకోవడానికి తెరతీసిందన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర సభ్యుల నియామకమును తమ హక్కులను భంగం కలిగించే విధంగా ఉందన్నారు. చట్టం అందరికీ ఒకేలాగా ఉంటుందని చెప్పిన తరుణంలో కేంద్ర ప్రభుత్వం ముస్లిం ల విషయంలో మాత్రం మరోలా ఎందుకు వ్యవహరిస్తుందని, రాజ్యాంగంలో ఇవ్వబడినటువంటి మత స్వేచ్ఛను మత కార్యకలాపాల విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. లౌకిక వ్యవస్థ ఉన్న దేశమని, ఈ దేశంలో హిందూ, ముస్లిం భాయ్ భాయ్‌గా ఉంటున్న తరుణంలో ఇలాంటి సున్నితమైన అంశాలు పట్ల చట్టాలను తీసుకొని వచ్చి ముస్లిం సమాజంలో భయం రేకెత్తించే విధంగా ఉన్న చట్టాన్ని తమందరం వ్యతిరేకిస్తున్నామన్నారు. రేపు జరుగబోయే శాంతియుత భారీ ర్యాలీలో దర్శి నియోజకవర్గ ముస్లిం సోదరి, సోదరులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మసీదుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సానికొమ్ము తిరుపతిరెడ్డి మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొన్న బూచేపల్లి





**దర్శి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
దర్శిలోని పొదిలి రోడ్డులో గల ప్రముఖ వ్యాపారవేత్త ఎస్‌టీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మాజీ నెట్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి మాతృమూర్తి వెంకట సుబ్బమ్మ దశదిన కర్మ మంగళవారం బాలాజీ వెంచర్‌లో జరగగా వెంకట సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో వైసీపీ నాయకులు వెన్నపూస వెంకటరెడ్డి, కేసరి శ్రీనివాసరెడ్డి, సోము దుర్గారెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, చింతలపూడి శ్రీనివాస్‌రెడ్డి, కేసరి రాంభూపాల్‌రెడ్డి, మేడం మోహన్‌రెడ్డి, పోశం మధుసూదన్‌రెడ్డి, బండి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ల బ్యాటరీ దొంగలు అరెస్టు



**దర్శి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
ఇటీవల కాలంలో ముండ్లమూరు పోలీసు స్టేషన్ పరిధిలో సెల్ టవర్లకు సంబంధించిన బ్యాటరీలు దొంగతనం నికి గురి కావడంతో పై అధికారుల ఆదేశాలతో దర్యాప్తు చేపట్టిన ముండ్లమూరు ఎస్సై కే.కమలాకర్ తన సిబ్బందితో కలిసి రాబడిన సమాచారం మేరకు సోమవారం (21వ తేదీ) ముండ్లమూరు-అద్దంకి రోడ్డులో వేంపాడు జంక్షన్ వద్ద నలుగురు ముద్దాయిలు జే.పంగులూరుకు చెందిన కారుమంచి కాశీం, ఇంకొల్లు మండలం గంగవరం గ్రామానికి చెందిన షేక్ జాన్‌వలి, షేక్ జయలుద్దీన్, మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన కాటూరి జాలయ్యలను అదుపులోకి తీసుకుని విచారించగా వారు ముండ్లమూరు మండలంలోనే కాకుండా బాపట్ల జిల్లా చిన్నగంజాం, ఇంకొల్లు, పర్చూరు మండలాలలో కూడా సెల్ టవర్లకు సంబంధించిన బ్యాటరీలను దొంగిలించినట్లు తేలింది. వారి వద్ద నుండి రూ.4,40,000 విలువ కలిగిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన ముండ్లమూరు ఎస్సై కే.కమలాకర్‌ని, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి

## - దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్



**దర్శి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
దర్శి నియోజకవర్గంలోని 5 మండలాల పార్టీ శ్రేణులు అధ్యక్షులతో దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మంగళవారం దర్శి పార్టీ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు మండల పార్టీ అధ్యక్షులు కృషి చేయాలని అన్ని మండల కమిటీలు అనుబంధ సంఘ కమిటీలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన మండల నాయకులు అందరూ కలసికట్టుగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, యన్నా బత్తిన సుబ్బయ్య, చింతా శ్రీనివాసరెడ్డి, తూము సుబ్బారెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షులు ముత్తినీడి సాంబ, జడ్పీటీసీలు రత్నరాజు, నాగిరెడ్డి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మారెడ్డి, దర్శి వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, ఇత్తడి దేవదానం, వీరగంధం కోటయ్య, మాజీ స్టేట్ బ్యూటీషన్ డైరక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నిమ్మకాయల రాజయ్య, కౌన్సిలర్స్ మేడగం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కుట్టు మిషన్లు

### - బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వర్లు




**దర్శి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
మహిళలు ఆర్థికంగా వృత్తి చెందేలా కుటుంబానికి చేదోడుగా ఉండేలా ప్రభుత్వం కుట్టు మిషన్లు శిక్షణ ఇస్తుంది, అందులో భాగంగా దర్శి మండలంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒకటి దర్శి సచివాలయం - 1 పరిధిలో దర్శి మున్సిపాలిటీలోని మహిళలు శిక్షణ పొందుటకు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రెండవది దర్శి సచివాలయం-2 దర్శి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలోని మహిళలు శిక్షణ పొందుటకు ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వర్లు మంగళవారం శిక్షణ తరగతులను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. శిక్షణ తరతులకు హాజరయ్యే వాళ్ల 75 శాతం హాజరు శాతం ఉంటేనే ఉచితంగా కుట్టు మిషన్ అందజేయడంతో పాటు భవిష్యత్తులో వారికి స్వయం స్వశక్తితో ఎదిగేందుకు వీలుగా రుణాలు మంజూరు చేస్తాం అని తెలిపి ఉన్నారు. శిక్షణ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు ఉండేలాగా చూడాలని అధికారులకు ఆదేశించిఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుబీసీకార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వర్లు, దర్శి మండల ఎంపీడీఓ ఎల్.కృష్ణ మూర్తి, నగర పంచాయతీ కమీషనర్ మహేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 4వ వార్షికోత్సవ వేడుకలు




**దర్శి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
దర్శిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 4వ వార్షికోత్సవ, తృతీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ కవిత పాల్గొని కళాశాలలో ఈ సంవత్సరం బీఏ, బికామ్, బీఎస్సీ 100 శాతం రిజల్ట్ వచ్చాయని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్.కోటయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ కాలేషా వలి, గురువులు ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక సేవకులు జీవీ రత్నం, విద్యార్థులకు నైపుణ్యం, క్రమశిక్షణ ప్రాధాన్యత గురించి వివరించారు. విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రభుదాసు, బి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రాస కళాకారుడు, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాల వార్షికోత్సవం



**మార్టూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
మండలంలోని వలపర్ల గ్రామం నందున్న ఉర్దూ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు అధిక భారం లేకుండా చేయటానికి ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, తదితర విద్యా మిత్ర అంశాలలో సమూల మార్పులు చేసి, విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, కావున ప్రతి ఒక్కరూ కూడా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకుని డబ్బును ఆదా చేసుకుని ప్రభుత్వం కల్పించేటువంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి ప్రేమజంట ఆత్మహత్య





**చిన్నగంజాం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
ప్రేమించుకుని , కలిసి జీవించాలి అనుకున్న ఓ ప్రేమ జంట, ఇంట్లో పెద్దలను ఒప్పించే ధైర్యం లేక రైలు కిందపడి అర్ధాంతరంగా తనువు చాలించిన ఘటన బాపట్ల జిల్లా కబవకుదురు రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా... చిన్నగంజాం కొత్తపాలెం గ్రామం చెందిన రాజు చంద్రారెడ్డి కుమారుడు రాజు మణికంఠరెడ్డి(21) ఐటీఐ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన బక్కజాల రాంరెడ్డి కుమార్తె బక్క జాహ్నవి ఇంటర్ పూర్తి చేసుకుందని గ్రామస్తులు తెలియజేశారు. ఆర్‌పీఎఫ్ ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన వివరాలు ప్రకారం వీళ్లిద్దరూ ఉదయం 6గంటల సమయంలో కడపకుదురు రైల్వే స్టేషన్ వద్ద పట్టాలపై ఇద్దరి శవాలని రైల్వే పోలీసులు కనుగొన్నారు. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. జీఆర్‌పీ ఎస్సై కొండయ్య, ఏఎస్సై శ్రీనివాసరావు, ఆర్‌పీఎఫ్ ఎస్సై శ్రీనివాస్‌ఎడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న సైనిక చర్యలను వెంటనే ఆపాలి



**చీరాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
యానాది సంఘాల మహాకూటమి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు మాట్లాడుతూ చత్తీష్‌గడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర రాష్ట్రాలలో ఉన్న సహజ వనరులైన ఖనిజ సంపదను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ జాతి కంపెనీలతో తోడై ఇతర దేశాలకు తరలిస్తున్నారు. ఈ విషయాన్ని వ్యతిరేకిస్తున్న గిరిజనులపై మావోయిస్టులని ముద్ర వేసి ఆపరేషన్ కగార్ అనే పేరుతో ఆదివాసీలపై మారణకాండ సృష్టించడం ఎంతో బాధాకరం. సహజ ఖనిజ సంపద మన దేశానికి మాత్రమే ఉపయోగపడాలి, కానీ ఇతర దేశాలకి తరలించడం సరైన నిర్ణయం కాదని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం వారు మావోయిస్టు పార్టీతో శాంతియుత చర్చలు జరిపి నిజమైన గిరిజనులకి న్యాయం చేసి భవిష్యత్ తరాలకి సహజమైన ఖనిజ సంపద ఉపయోగపడేలా చేయాలని ఆ యొక్క రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. లేదంటే ఆయా రాష్ట్రాల్లో ఆదివాసీలు పోరాటం చేస్తున్న వారికి మా యానాది సంఘాల మహాకూటమి మద్దతు ఇవ్వడం జరుగుతుందని వేటగిరి సంజీవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ఆర్గనైజర్ గంధళ్ళ నరేష్, వేటగిరి ఆదెమ్మ, చౌటూరి లక్ష్మీ, అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

# శ్రీ అఖిల భారత అయ్యప్ప దీక్ష



**దర్శి, ఏప్రిల్ 22 ,ప్రభాతవార్త**
హైదరామాద్ రతన్ మ్యాక్స్ ఫంక్షన్ హాల్ కార్వాన్‌లో సోమవారం కేరళ విషు పండుగ పురస్కరించుకుని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి ఘనంగా 5 వేల మంది భక్తులతో శ్రీ అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షుడు రాజు దేశ్ పాండే జాతీయ సలహాదారులు కేశవ్ గురు స్వామి ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ గాంధీ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి, వాసు గురు స్వామి, ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ ఏడుకొండలు, గురు స్వామి, భాగ్యనగరం సతీష్ , గురుస్వామి, తదితరులు విజయవంతం చేయడం జరిగింది.

# డిగ్రీ ఫలితాల్లో ఆల్ఫా విద్యార్థుల హవా







**కనిగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్ష ఫలితాల్లో కనిగిరి పట్టణానికి చెందిన ఆల్ఫా డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు. మొదటి సెమిస్టర్‌లో ఆల్ఫా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారు. బీఎస్సీ అగ్రికల్చర్‌లో ముందపాటి రిషిక రాణి యూనివర్సిటీలో మొదటి ర్యాంకు సాధించగా ఆవుల ఉమామహేశ్వరి రెండో ర్యాంకు సాధించింది. అలాగే బీఎస్సీ కంప్యూటర్‌లో బద్దల కళ్యాసి టౌన్ ఫస్ట్, బీకాం కంప్యూటర్ నందు ఆరికాండ లక్ష్మీ ప్రసన్న టౌన్ సెకండ్ సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను ఆల్ఫా విద్యా సంస్థల చైర్మన్ జి.మాలకొండారెడ్డి, చెంచుబాబు, సమీర్, పాపిరెడ్డి, జ్యోతి, గని అభినందించారు.

# డిగ్రీ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన

# జీసీ అండ్ వైపీఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు



**కనిగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
ఆంధ్రకేసరి యూనివర్సిటీ డిగ్రీ పరీక్ష ఫలితాల్లో కనిగిరి పట్టణానికి చెందిన జేసీ అండ్ వైపీఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు. ఇటీవల జరిగిన మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో బీఎస్సీ జువాజిలో దొగుపర్తి నాగూర్ బి 400 మార్కులకు గాను 348 మార్కులు సాదించి ప్రథమ స్థానంలో నిలిచారు. బాటనీలో తమ్మిశెట్టి సుస్మిత 400 మార్కులకు గాను 317 మార్కులు సాధించడం జరిగింది. బీఎస్సీ కంప్యూటర్స్‌లో మాదాల తరుణి 343 మార్కులు సాధించడం జరిగింది. బీకాం కంప్యూటర్స్‌లో రావి జ్యోతి 309 మార్కులు సాదించి టాపర్‌గా నిలిచారు. బీఏ పాలిటిక్స్‌లో చిలక ప్రణతి, గొల్ల వెంకట స్వరూప విద్యార్థులు 400 మార్కులకు గాను 323 మార్కులు సాధించి జిల్లా స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్వీరెడ్డి, కరస్పాండెంట్ సుబ్బారావు అభినందించారు.

## రామాలయం గుడి నిర్మాణానికి రూ.3 వేలు

## అందజేసిన యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్



**ముండ్లమూరు, ఏప్రిల్22, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలో శ్రీనివాసనగర్‌లో రామాలయం గుడికి నిర్మాణానికి రాష్ట్ర మాజీ మంత్రి కుమారుడు రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్‌కుమార్ బాబు ఆధ్వర్యంలో గ్రామస్తులకు రూ.30వేలు విరాళంని మంగళవారం గ్రామస్తులకు అందజేసిన దర్శి నియోజకవర్గ శిద్దా కార్యాలయం మేనేజర్, ప్రతినిధి మండాది సుబ్బారావు చేతుల మీదుగా గ్రామ పెద్దలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయం వెంకటేశ్వరరెడ్డి, తాళ్ల ఇంద్రసేనారెడ్డి, నాగసాని రఘుపతిరెడ్డి, కర్నాటి సాయికుమార్‌రెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి హైస్కూల్లో ఎర్త్‌డే



**వేటపాలెం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
జిల్లా పరిషత్ హైస్కూల్ పందిళ్లపల్లిలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా మనం నివసిస్తున్న భూగోళం ఏ విధంగా కాలుష్య కోరలలో చిక్కుకుందో, మన కోసమే కాకుండా భవిష్యత్తు తరాల కోసం కూడా ఈ భూమి మీద జీవ వైవిధ్యం మనుగడ సాగించాలంటే మానవులు తీసుకోవాల్సిన పరిరక్షణ చర్యల గురించి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులను చైతన్య పరచడం జరిగింది. ముందుగా ప్రధానోపాధ్యాయులు ఎం.శేఖర రావు ఆధ్వర్యంలో భూగోళం పరిరక్షణకు సంబంధించిన నినాదాలతో పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహన్‌రావు, ఎస్.లలితా పరమేశ్వరి, ఉమ్మిటి వేణుగోపాల్‌రావు, సీహెచ్ భవానీ దేవి, కటకం నారాయణ, వై.రత్నం, గుంటూరు శివశంకర్, నాగరాజు, బుద్ధి ప్రసన్నాంజనేయులు, తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎండాకాలం నేపథ్యంలో చలివేంద్రం ప్రారంభం



**చీరాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
వేసవి కాలం ప్రారంభమై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు అలాంటి వారి అవసరాలను గుర్తించి ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేటపాలెం సెంటర్ నందు చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య.ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో గొంతు ఎండిపోతుంటుంది. అందుకే చుక్క నీటి కోసం అల్లాడిపోతుంటాం, ఇక రోడ్డుపైకి వస్తే మండుటెండలో దాహార్తి వేస్తూ ఉంటుంది. అందుకని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సామాన్య ప్రజలకు, పాదచారులకు, అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, చీరాల పర్చూరు తెలుగుదేశం, జనసేన సమన్వయకర్త పొగడదండ రవికుమార్ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, పల్లపోలు శ్రీనివాసరావు, శివ నాగమల్లేశ్వరి, బాలకృష్ణ, నాగు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**చీరాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
చీరాలలో ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేరాల పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా వాకింగ్ సభ్యులు బీఎస్ రవి ఆర్థిక సహకారంతో రూ.4వేలు విలువ గల మజ్జిగ ఉచితంగా 600 మంది భక్తులకు అందజేసి, వేసవి దాహార్తి తీర్చారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, రవి, ముంగిర శ్రీనివాసరావు, నిత్యానందలాల్ పాల్గొన్నారు.

23-4Pg5exJQEMW.qxd:23-4Pg5exJQEMW.qxd 01/01/01 8:38 AM Page 1



# కార్నీతో పుంజుకున్న లిబరల్ పార్టీ

## కెనడా పోల్ సర్వేలో వెల్లడి




**ఒట్టావా, ఏప్రిల్ 22:** దశాబ్దకాలం పాటు కెనడాకు ప్రధానిగా ఉన్న జస్టిన్ ట్రూడోకు సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రధాని పదవితోపాటు, పార్టీ నాయకత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో నూతన ప్రధాన మంత్రి మార్క్ కార్నీ నియమితులయ్యారు. అయితే ట్రూడో నిష్క్రమణ తర్వాత లిబరల్ పార్టీ తిరిగి పుంజుకున్నట్లు పలు ఒపీనియన్ పోల్స్ వెల్లడిస్తున్నాయి. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో మార్క్ కార్నీ తనదైన మార్క్‌ను చూపిస్తున్నారని రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. ట్రూడో నుంచి మార్క్ కార్నీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పార్టీకి ప్రజాబలం క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 28న కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. నెల రోజుల క్రితం ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ కంటే చాలా వెనకబడిపోయిన లిబరల్స్ ఎన్నికలకు ముందు తిరిగి పుంజుకోవడంతో ఆ పార్టీ మరోసారి అధికారం చేపట్టే అవకాశం ఉన్నట్లు పోల్స్ పేర్కొంటున్నాయి. తాజాగా విడుదలైన నానోస్ పోల్స్ లిబరల్స్‌కు 43.7 శాతం ప్రజామద్దతు లభించగా.. కన్జర్వేటివ్స్‌కు 36.3 శాతం మద్దతు ఉన్నట్లు వెల్లడించాయి. ఓటింగ్ రోజు వరకు ఈ మద్దతు ఇలాగే ఉంటే 343 మంది సభ్యులున్న కెనడియన్ పార్లమెంట్‌లో లిబరల్ పార్టీ అధిక మెజారిటీతో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనా వేశాయి. కార్నీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కెనడా అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా తమ దేశంపై అమెరికా అధ్యక్షుడు విధించిన టారిఫ్‌లను ధీటుగా ఎదుర్కోవడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. కెనడా అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకొని, తన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించుకో వాల్సిన అవసరం గురించి ప్రజలకు పిలుపునిచ్చారు. కెనడాను తమలో కలుపుకుంటామని అగ్రరాజ్యం చేస్తున్న బెదరింపులను ఎదుర్కోవాలంటే దేశంలో బలమైన పార్టీ అధికారంలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. కెనడా పార్లమెంట్‌లోని 338 స్థానాలకు ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రధాని కార్నీ కెనడా రాజధాని ఒట్టావా నుంచి బరిలోకి దిగుతున్నారు. అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై మార్చి 4 నుంచి అమెరికా 25 శాతం సుంకాలు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా యుఎస్‌లో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రంప్ ఆ దేశానికి హెచ్చరికలు చేశారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో ఆ దేశంలో జరగనున్న ఎన్నికలు కీలకంగా మారాయి.



## ప్రధాని మోడీ విమానానికి సౌదీ జెట్ విమానాల భద్రత

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం సౌదీ అరేబియా చేరుకున్నారు. సౌదీలో ప్రధాని మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం రెండురోజుల పర్యటన కోసం జెడ్డాలో అడుగుపెట్టారు. ప్రధాని విమానానికి రాయల్ సౌదీ వైమానిక దళానికి చెందిన ఎఫ్ 15 విమానాలు భద్రత కల్పించాయి. మోడీ సౌదీ గగనతలంలోకి ప్రవేశించగానే ఆదేశ రక్షణరంగ అత్యాధునిక జెట్ విమానాలు ప్రధాని మోడీ విమానానికి భద్రతగా వెంట వచ్చాయి. ఇదొక అపూర్వమైన ఘట్టంగా విదేశాంగశాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఈ పర్యటన 40 సంవత్సరాలలో ఒక భారత ప్రధానమంత్రి జెడ్డాకు చేసిన మొదటి పర్యటన. భారతదేశం, సౌదీ అరేబియా మధ్య పెరుగుతున్న సంబంధాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సౌదీ అరేబియాను విశ్వసనీయ స్నేహితుడుగా, వ్యూహాత్మక మిత్రదేశంగా అభివర్ణించారు. 2019లో వ్యూహాత్మక భాగస్వామ్య మండలి ఏర్పడినప్పటి నుండి, ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయమైన విస్తరణ జరిగిందని ఆయన అన్నారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్, ప్రధానమంత్రి హిజ్ రాయల్ హైనెస్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు తన రెండు రోజుల సౌదీ అరేబియా పర్యటన గురించి ప్రధాని నరేంద్ర మోదీ ఒక పోస్ట్‌లో తెలియజేశారు. ప్రధానమంత్రి మోదీ తన రెండు రోజుల గల్ఫ్ దేశ పర్యటనలో భాగంగా త్వరలో జెడ్డా చేరుకుంటారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, ప్రజల మధ్య సంబంధాల రంగాలలో రెండు దేశాలు పరస్పరం ప్రయోజనకరమైన, బలమైన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు.

భారతదేశం - సౌదీ అరేబియా కలిసి ముందుకు సాగుతాయని ప్రధాని మోదీ చెప్పినట్లు అరబ్ న్యూస్ తెలిపింది. ఇరు దేశాల ప్రజలకే కాకుండా మొత్తం ప్రపంచం కోసం శాంతి, పురోగతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేస్తారన్నారు.

సౌదీ అరేబియా రక్షణ మార్కెట్‌పై గ్లోబల్‌డేటా సమాచారం ప్రకారం, మధ్యప్రాచ్య ప్రాంతంలో బోయింగ్‌నిర్మిత రక్షణ వేదికల అతిపెద్ద ఆపరేటర్లలో కింగ్‌డమ్ ఒకటి. దాని రాయల్ ఎయిర్ ఫోర్స్‌లో 207 ఎఫ్15 శ్రీతి , 62 ఎఫ్15 ఈగిల్ జెట్ ఫైటర్లు ఉన్నాయి. ప్రధాని మోదీ ఏప్రిల్ 22 - 23 తేదీలలో సౌదీ అరేబియా పర్యటనలో ఉంటారు.

ప్రధానమంత్రి మోదీ, క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ భారతదేశంసౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలి రెండవ సమావేశానికి సహ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాలలో కొత్త అధ్యాయాన్ని జోడిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. సౌదీ అరేబియాతో తన దీర్ఘకాల, చారిత్రక సంబంధాలకు భారతదేశం గొప్ప ప్రాముఖ్యతను ఇస్తుందని బయలుదేరే ముందు ప్రధానమంత్రి మోదీ అన్నారు. రక్షణ, వాణిజ్యం, శక్తి, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాలలో భాగస్వామ్యం కొత్త ఊపు సాధించింది.

# బోనస్ ఐదువేల డాలర్లు..

## జనాభా పెంపుపై యుఎస్ దృష్టి



**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** దేశంలో జననాల రేటు తగ్గుదలపై అమెరికా ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎక్కువ మంది పిల్లలను కనేలా ప్రోత్సహించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా జన్మనిచ్చిన మహిళకు 5వేల డాలర్ల 'బేబీ బోనస్' వంటి అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నట్లు అమెరికన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. క్షీణిస్తున్న జననాల రేటును అధిగమించేందుకు అవసరమైన ప్రణాళికలకు సంబంధించి వైట్‌హౌస్‌లో ఇటీవల అంతర్గతంగా ఓ కీలక సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. సంతాన సాఫల్యంపై మహిళలకు అవగాహన, బిడ్డల్నికనే కుటుంబాలకు ప్రోత్సాహకాలు చర్చకు వచ్చాయి. ఇందులో భాగంగా బిడ్డకు జన్మనిచ్చే ప్రతి అమెరికన్ మాతృమూర్తికి 'బేబీ బోనస్' కింద 5వేల డాలర్లు, పన్ను మినహాయింపుల వంటి అంశాలు ప్రతిపాదించినట్లు తెలిసింది. వివాహం చేసుకున్న లేదా పిల్లలున్న వారికి ప్రతిష్ఠాత్మక స్కాలర్‌షిప్‌లలో 30 శాతం స్లాట్లు కేటాయించాలనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ వీటిపై కొంత వివాదం నడుస్తున్నట్లు సమాచారం. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, బిలియనీర్ ఎలాన్ మస్క్ వంటి నేతలు పాల్గొన్న ఈ సమావేశంలో జనాభా పెరుగుదలపై ప్రణాళికకు సంబంధించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోనప్పటికీ.. దీనిపై అనేకమంది ఆసక్తి కనబరిచినట్లు తెలుస్తోంది. దేశంలో క్షీణిస్తున్న సంతానోత్పత్తిపై పలు సందర్భాల్లో ప్రస్తావించిన వాన్స్ నాగరికత సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎలాన్ మస్క్ కూడా అధిక సంతానానికి మద్దతు తెలుపుతున్న సంగతి తెలిసిందే.

**క్షీణిస్తోన్న జననాల రేటు:** అమెరికాలో 1990ల నుంచి జననాల రేటు క్రమంగా క్షీణిస్తోంది. సిడిసి నివేదిక ప్రకారం 2023లో సంతానోత్పత్తి రేటు 1.62గా ఉంది. రీప్లేస్‌మెంట్ రేటు కంటే చాలా తక్కువ. పెరుగుతున్న జీవన వ్యయం, శ్రామిక రంగంలో మహిళలు భాగస్వామ్యం పెరగడం, సామాజిక విలువల్లో మార్పులు వంటివి ఈ తగ్గుదలకు కారణంగా నిపుణులు పేర్కొంటున్నారు.



## నిన్నుకూడా చంపేస్తాం

### సిద్ధిఖీ తనయుడికి ఇమెయిల్ బెదరింపులు..

**ముంబయి, ఏప్రిల్ 22:** మహారాష్ట్ర మాజీమంత్రి, ఎన్సీపీ నేత బాబాసిద్ధిఖీ హత్య తర్వాత ఇపుడు ఆయన కుమారుడు జీషాన్ సిద్ధిఖీని లారెన్స్ గ్యాంగ్ లక్ష్యంగా చేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు జీషాన్‌కు మెయిల్స్ పంపుతూ బెదిరిస్తున్నారు. జీషాన్ సిద్ధిఖీకి బెదిరింపు మెయిల్స్ వచ్చాయని, నీతండ్రిలాగే నిన్నూ చంపేస్తాం అని అలా కాకూడదంటే రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రతి ఆరుగంటలకు ఒక బెదిరింపు మెయిల్‌ను పంపిస్తున్నారని దీనిపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని ఇక ఈ బెదిరింపులపై జీషాన్‌మాట్లాడుతూ 'డీ' అనే కంపెనీనుంచి ఈ మెయిల్ వచ్చిందని తెలిపారు. గత ఏడాది అక్టోబరులో సిద్ధిఖీ హత్యజరిగింది. తన కుమారుడి ఆఫీసులోనే ఈ హత్యజరిగింది. గుర్తుతెలీని దుండగులు ఆయనపై కాల్పులు జరిపి హత్య చేసారు. ఆరురౌండ్లు కాల్పులు జరపడంతో బాబా సిద్ధిఖీ స్పాట్‌లోనే చనిపోయారు. అదే సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణాసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు రాలేదు. ఈ హత్య తామే చేసామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ వెల్లడించింది. సుమారు 20 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. ప్రధాన షూటర్ అని భావిస్తున్న శివకుమార్ కూడా పోలీసులకు చిక్కాడు. అయితే బిష్ణోయ్‌గ్యాంగ్‌తో తనకు సంబంధం ఉందని విచారణలో అంగీకరించాడు. అన్మోల్ బిష్ణోయ్ ఆదేశాల మేరకే హత్య చేసామని పోలీసుల వద్ద అంగీకరించాడు.




## జూన్ 30నుంచి మానససరోవర్ యాత్ర

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ఐదేళ్ల విరామం తర్వాత కైలాస మానసరోవర్ యాత్ర ప్రారంభం కానుంది. జూన్ 30న దిల్లీ నుంచి 50 మందితో కూడిన తొలి బృందం కైలాస శిఖర దర్శనానికి వెళతాయని కేంద్రం ప్రకటించింది. ఉత్తరాఖండ్‌లోని పిథోర్‌గఢ్ జిల్లాలో ఉన్న లిపులేక్ పాస్ గుండా యాత్ర కొనసాగుతుందని వెల్లడించాయి. యాత్ర ఏర్పాట్లపై చర్చించేందుకు దిల్లీలో కేంద్ర విదేశాంగ శాఖ, ఉత్తరాఖండ్‌కు చెందిన అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తీర్థయాత్ర నిర్వహణను కుమావ్ మండల్ వికాస్ నిగమ్‌కు అప్పగించాలని నిర్ణయించారు. మెత్తం ఐదు గ్రూపులు కైలాస యాత్రకు వెళతాయని అధికారులు తెలిపారు. ఒక్కో గ్రూపులో 50 మంది ఉంటారని వెల్లడించారు. మొదటి బృందం జూలై 10న లిపులేఖ్ పాస్ ద్వారా చైనాలో ప్రవేశిస్తుంది. చివరి బృందం ఆగస్టు 22న తిరిగి వస్తుంది. దిల్లీనుంచి బయలుదేరినప్రతిబృందం టనక్‌పూర్, ధార్చులాలో ఒక్కొక్క రాత్రి, గుంజీ, నభిదాంగ్ లో రెండు రాత్రులు బస చేసిన తర్వాత చైనాలోకి ప్రవేశిస్తుంది. కైలాస యాత్ర తర్వాత తిరిగి చైనా నుంచి బయలుదేరి బుండి, చౌకోరి, అల్మోరాలో ఒక రాత్రి బస చేసిన తర్వాత దిల్లీకి చేరుకుంటుంది. మొత్తం యాత్ర పూర్తవడానికి ఒక్కో బృందానికి 22 రోజుల సమయం పడుతుంది. కైలాస మానసరోవర్ యాత్రకు వెళ్లే భక్తులకు దిల్లీతో పాటు ఉత్తరాఖండ్‌లోని గుంజిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అధికారులు చెప్పారు. ఏటా నిర్వహించే కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు పర్యటనలను కొవిడ్ కారణంగా 2020లో నిలిపివేశారు. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడం వల్ల యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. తాజాగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ చర్యలకు మార్గం సుగమైంది. అయితే, ఈ యాత్రలో పాల్గొనేందుకు వయసు 1870 సంవత్సరాల వరకు ఉండొచ్చు. కానీ ఫిట్‌గాఉంటేనే ఈ యాత్ర చేయాలి. రిజిస్ట్రేషన్లు అధికారిక ఎంఇఎ పోర్టల్ ద్వారా నిర్వహించబడతాయి. ఇక ఈ యాత్ర ప్రాథమికంగా రెండు మార్గాలద్వారా నిర్వహిస్తుంది. వాటిల్లో యాత్రికులు ఏదైనా ఎంచుకోవచ్చు. ఒకటి లిపులేఖ్ పాస్(ఉత్తరాఖండ్), నాథులా పాస్(సిక్కిం). అయితే ఎంచుకున్న మార్గం బట్టి ఖర్చులు ఉంటాయి. లిపులేఖ్ పాస్‌రూట్ అయితే ఒక్కొక్కరికి రూ.1.8 లక్షలురూ.2లక్షలు, నాథు లా పాస్ అయితే రూ.2.2 లక్షల రూ.2.4 లక్షల వరకు ఉండొచ్చు. అయితే మూడో మార్గం నేపాల్ నుంచి ఉంటుంది కానీ, ఖర్చు రూ.3.2 లక్షలు, అంతకంటే ఎక్కువగా ఉంటుంది.

# ఏకకాలంలో ఆరు జంటలకు పెళ్లిళ్లు



**హిస్సార్(హర్యానా), ఏప్రిల్ 22:** హంగు ఆర్భాటాలతో భారీ ఎత్తున జరిగే పెళ్లిళ్ల ఇటీవలి కాలంలో భారీ స్థాయిలోను సంఖ్యాపరంగా కూడా చూస్తున్నాం. 16 రోజుల పెళ్ళిళ్లు కూడా జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో హర్యానాకు చెందిన ఓ కుటుంబం తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాలను ఆనందింపచేస్తోంది. హర్యానాలోని హిసార్ జిల్లాలోని గవాడ్ గ్రామంలో ఈ నెల 18, 19వ తేదీల్లో పెళ్లిళ్ల జరిగాయి. మొత్తం 6 పెళ్లిళ్ల జరగ్గా అందులో నలుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. ఇందులో విచిత్రం ఏంటంటే వారంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడం గమనార్హం. ఆ గ్రామానికి చెందిన పూనియా కుటుంబంలోని అన్నాదమ్ముల పిల్లలకు ఒకే మండపంలో రెండు రోజుల్లో ఆరు పెళ్లిళ్ల జరిపించారు. దీంతో గవాడ్ గ్రామంలో ప్రత్యేకమైన సందడి నెలకొంది. రాజేష్ పూనియా, అమర్ సింగ్ పూనియా అనే ఇద్దరు అన్నాదమ్ములకు మొత్తంగా ఆరుగురు పిల్లలు ఉన్నారు. ఒక్కొక్కరికీ ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. అయితే వీరిద్దరి అన్నాదమ్ములకు చెందిన ఆరుగురు పిల్లలకు ఒకేసారి పెళ్లిళ్ల చేయాలని వారు నిర్ణయించుకున్నారు. దీంతో డబ్బు, సమయాన్ని కూడా ఆదా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వీరి కుటుంబంలోని ఇద్దరు కుమారుల పెళ్లి ఏప్రిల్ 18వ తేదీన జరగ్గా ఆ తర్వాతి రోజు అంటే ఏప్రిల్ 19వ తేదీన నలుగురు కుమార్తెల వివాహాలు అదే కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఇక పూనియా ఇంట పెళ్లి బాజాలకు ఈ గవాడ్ గ్రామం మొత్తం తరలివచ్చింది. పూనియా కుటుంబం చేసిన ఈ కుటుంబ పెళ్లిళ్లపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. తాను కూడా ఇలాగే పెళ్లిళ్ల చేస్తానని గవాడ్ గ్రామ నివాసి అయిన రమేష్ హవల్దార్ మీడియాకు వెల్లడించారు. తాము కూడా భవిష్యత్‌లో అలాగే చేస్తామని ఇలా కుటుంబాలు కలిసి వివాహం చేసుకోవడం ద్వారా డబ్బు ఆదా కావడమే కాకుండా, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే సందేశం ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ద్రవ్యోల్బణం తట్టుకోవడానికి, సమయాన్ని ఆదా చేసుకోవడానికి కలిసి నిర్ణయాలు తీసుకోవడం చాలా అవసరం అని రమేష్ హవల్దార్ తెలిపారు. తాము గ్రామంలోని గుడిసెల్లో నివసిస్తున్నామని తమ ఊరికి చెందిన సోదరులు రాజేష్ పూనియా, అమర్ సింగ్ పూనియా తమ ఆరుగురు కుమారులు, కుమార్తెలను ఒకేసారి వివాహం చేశారని స్థానికులు చెబుతున్నారు. రాజేష్ పూనియాకు కవిత, ప్రియాంక అనే ఇద్దరు కుమార్తెలు సందీప్ అనే కుమారుడు ఉన్నాడు. అమర్ సింగ్ పూనియాకు మోనికా, ప్రీతి కుమార్తె, సంజయ్ అనే కుమారుడు ఉండగా వారి పెళ్లిళ్ల ఈనెల 18, 19 తేదీల్లో జరగ్గా ఆ వివాహాలకు ఊరంతా హాజరయ్యారై తమ సంపూర్ణ మద్దతు పలికి కానుకలు ఇచ్చారు.



## ఠారెత్తిస్తోన్న ఎండలు

### పలు రాష్ట్రాల్లో వడగాడ్పులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య భారతదేశంలో వీటి ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో దక్షిణ ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియాణా, విదర్భ ప్రాంతాలు ఉన్నాయి. వీటికి ఏప్రిల్ 25 వరకు యెల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్రతో పాటు మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వడగాలులు ప్రభావం ఉంటుందని ఐఎండి తెలిపింది. ఏప్రిల్ 25 వరకు వేడి, ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని వివరించింది. అయితే, ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మణిపుర్, మేఘాలయ్, నాగాలాండ్, త్రిపుర, మిజోరంలో భారీ వర్షాలు పడనున్నట్లు తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో బలమైన ఎదురుగాలు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ పిడుగుల పడే ఛాన్స్ ఉందని చెప్పింది. వర్షాలు పడుతాయట. మరోవైపు ఇటీవలే వ్యవసాయ రంగానికి తీపి కబురు చెప్పింది భారత వాతావరణ శాఖ ఐఎండీ. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలం అంటే జూన్ నుంచి సెప్టెంబరు నెలల్లో దేశ వ్యాప్తంగా సాధారణానికి మించి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి వానలు పడే అవకాశంఉందని ప్రటించింది. 1971 నుంచి 2020వరకు ఉన్న గణాంకాలను పరిశీలిస్తే దేశవ్యాప్తంగా దీర్ఘకాలంలో సగటున 87 సెంటీమీటర్ల వర్షం కురుస్తోందని, ఇప్పుడు అందులో 105 దాకా ర్షాలు పడొచ్చని అంచనా వేసింది. అలాగే సాధారణానికి మించి, అధిక వర్షపాత అంచనాలను కలిపి చూస్తే 56.మంచి వర్షాలకు అవకాశం ఉందని చెప్పింది. అలానే ఈ ఏడాదిలో ఎల్‌నినో ఏర్పడే పరిస్థితులు లేవని వివరించింది. డిసెంబరుమార్చి మధ్య హిమాలయాలు, యూరో ఏసియా ప్రాంతంలో మంచు తక్కువగా ఉందని, ఇవన్నీ మంచి వర్షాలు కురవడానికి శుభపరిణామాలని ఐఎండి వివరించింది. అలాగే ఈశాన్యరాష్ట్రాలు, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్, తమిళనాడు, బీహార్‌లలో సాధారణం కంటే తక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. మిగిలిన అన్ని ప్రాంతాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువ వానలు కురిసే వీలుందని వివరించింది.

# అంబర్‌కోటను సందర్శించిన జెడివాన్స్ ఫ్యామిలీ



**జైపూర్, ఏప్రిల్ 22:** నాలుగురోజుల పర్యటనలో భాగంగా అమెరికా ఉపాధ్యక్షుడు జెడావాన్స్ కుటుంబంతో సహా సోమవారంనుంచి భారత్‌లో పర్యటిస్తున్నారు. మంగళవారం వాన్స్ దంపతులు తమ కుమారులు ఇవాన్ వివేక్, కుమార్తె మీరాబెల్‌లతో జయపురలోని అంబర్‌కోటను సందర్శించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, డిప్యూటీ సీఎం దియాకుమార్ వారికి స్వాగతం పలికారు. చంద, పుష్ప అనే ఏనుగులతో వారికి ప్రత్యేక ఆహ్వానాన్ని ఏర్పాటు చేసారు. కోటలోప్రదర్శించిన పలు రాజస్థానీ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను వీక్షిస్తూ వాన్స్ కుటుంబం కోటను సందర్శించారు. అనంతరం ఆయన రాష్ట్రగవర్నర్ హరిబావు కిషన్‌రావ్ బగాడేతో సమావేశం మధ్యాహ్నం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రసంగించనున్నట్లు సమాచారం. సోమవారం ఢిల్లీ చేరుకున్న వాన్స్ దంపతులు ప్రధాని మోడీని కలిసారు. ఆయనతో విందు అనంతరం సోమవారం రాత్రికే జయపురలోని విలాసవంతమైన రాంబాగ్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్నారు. 23వ తేదీ ఉదయం వాన్స్ కుటుంబం ఆగ్రాకు వెళుతుంది. అక్కడ తాజ్ మహల్‌ను భారతీయ కళలకు సంబంధించి శిల్పాగ్రామ్‌ను సందర్శిస్తారు. అదేరోజు మధ్యాహ్నం తర్వాత మళ్లీ వారు జయపురకు వెళతారు. 24న జయపురనుంచి బయలుదేరి అమెరికాకు వెళతారు.

# పార్లమెంటే సుప్రీం: ధన్‌ఖడ్ వ్యాఖ్యల దుమారం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించలేదంటూ ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అంతేకాకుండా మంగళవారం మరోసారి ఆయన సంచలన వ్యాఖ్యలుచేసారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. ఎమర్జెన్సీని విధించిన ప్రధాని అయినా సరే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం, రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్‌కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. పార్లమెంటేసుప్రీం అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడాధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలోప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందన్నారు. రాష్ట్ర గవర్నర్‌పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని గడువు ఇస్తూ ఇటీవల తీర్పునిచ్చింది. దీనిపై ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రజాస్వామ్యం అనేది ప్రజలకోసం మాత్రమే. అది ఎన్నికైన ప్రతినిధులకు రక్షణ కల్పించే ఓ భాండాగారం అని ధన్‌ఖడ్ మరోసారి తెగేసి చెప్పారు. రాజ్యాంగం ఎలా ఉండాలో నిర్ణయించడంలో ఎన్నికైన ప్రతినిధులే అంతిమ యజమానులు. పార్లమెంట్‌కంటే ఎక్కువ అధికారం ఉన్న వ్యవస్థ గురించి మన రాజ్యాంగంలో లేదు. కనుక మనం దేశంలో పార్లమెంటే సుప్రీం అని ధనఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసి మరోసారి విపక్షాలకు అస్త్రం అందించారు. మరో అడుగు ముందుకేసి రాజ్యాంగ అధికారిగా తాను మాట్లాడే ప్రతిమాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ స్పష్టం చేసారు. సుప్రీంకోర్టుపై తానుచేసిన వ్యాఖ్యలకు విమర్శించిన వారిపై ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించ కూడదని న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థపరిధిలోకి తలదూర్చకూడదని అలా జరిగితే అది రాజ్యాంగ విరుద్ధం అవుతుందని ధన్‌ఖడ్ అన్నారు.

## ఓం ప్రకాష్ హత్య కేసులో సంచలన నిజాలు

### హత్య కోసం గూగూల్‌లో శోధించిన భార్య పల్లవి


భార్య పల్లవితో కర్నాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్(ఫైల్)

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కర్నాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్ దారుణ హత్యలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓం ప్రకాష్‌ను హత్య చేసిన ఆయన సతీమణి పల్లవి ఇందుకోసం గూగుల్‌లో శోధించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక మనిషిని చంపాలంటే ఒంటిపై ఏ ఏ భాగాలలో కత్తితో పొడవాలి, ఒంట్లోని ఏ ఏ భాగాల్లో గల నరాలను, రక్త నాళాలను తెంపాలి...? రక్తస్రావం ఆగకుండా వుండాలంటే? ఎలా ఎలాంటి ఆయుధం వాడాలి? అనే వి షయాలను పల్లవి గూగుల్‌లో శోధించినట్లు ఈ కేసును విచారిస్తున్న బెంగళూరు పోలీసుల విచారణలో తేలింది. ఆదివారం తెల్లవారుజామున ఓం ప్రకాష్ బెంగళూరు లోని హెచ్‌ఆర్‌ఎస్ లే అవుట్‌లోని తన నివాసంలో హత్యకు గురవడం తెలిసిందే. మొదట అనుమానాస్పద మృతిగా భావించిన పోలీసులు ఆనక ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, తన భర్తను చంపాక కొందరి ఫోన్లకు ఓం ప్రకాష్ భార్య పల్లవి పంపిన సందేశాల ఆధారంగా ఆమె స్వయంగా ఈ దారుణానికి ఒడిగట్టిందని పోలీ సులు నిర్ధారణకు వచ్చారు. ఈ దారుణంలో పల్లవికి కూతురు కృతి కూడా సహకరించిందని తేలింది. దీనిపై మరిన్ని విషయాలను వెలికి తీసేందుకు ఆదివారం నాడే తల్లి, కూతుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారించగా కొత్త విషయాలు వెలుగు చూశాయి. కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్న పల్లవికి ఇంట్లోనే వైద్యం అందిస్తున్నారు. అయితే దీనిని ఆమె హౌస్ అరెస్టుగా భావించి భర్తపై అనుమానాలు పెంచుకుంది. ఇదే సమయంలో ఉత్తర కన్నడ జిల్లా దండేలి వద్ద ఓం ప్రకాష్‌కు వున్న 17 ఎకరాల భూమిని తన సోదరి సరిత, కుమారుడు కార్తికేష్ పేరిట బదలాయించాలని ఆయన నిర్ణయించడం పల్లవికి నచ్చలేదు. దీంతో పాటు ఓం ప్రకాష్ తన ఇంట్లో కంటే సోదరి సరిత, కుమారుడు కార్తికేష్ వద్ద ఎక్కువగా వుండేవారు. ఇది కూడా పల్లవికి నచ్చలేదు. ఈ కారణాల వల్ల పల్లవి తన భర్త ఓం ప్రకాష్‌ను హత్య చేసేందుకు నిర్ణయించుకుంది. ఇందుకు తన కుమార్తె కృతి సహాయాన్ని తీసుకుంది. ఇద్దరు కలిసి ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమ యంలో పథకం ప్రకారం ఓం ప్రకాష్‌తో మొదట గొడవపడి ఆ తరువాత కళ్లలో కారం చల్లి, అనంతరం తాడుతో బంధించి, కత్తితో, బీరు బాటిల్‌తో ఒంటిపై ఇష్టాను సారం పొడిచి చంపేశారు. భర్తను చంపాక పల్లవి ఈ విషయాన్ని కొందరు ఐపిఎస్ అధికారుల భార్యలకు ఫోన్‌లో మెసేజ్‌లు పంపడంతో ఈ విషయం బయటకు వచ్చింది. దీంతో ఓం ప్రకాష్‌ను ఆయన భారన్య పల్లవి హత్య చేసిందని పోలీసులకు బలమైన సాక్ష్యం లభించింది. ఈ కేసులో ఓం ప్రకాష్ భార్యను పోలీసులు కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం 14రోజుల రిమాండు విధించడంతో జైలుకు తరలించారు. కుమార్తె కృతిని ఇంకా విచారిస్తున్నారు. మరోవైపు ఓం ప్రకాష్ భౌతిక కాయానికి సోమవారం సాయంత్రం బెంగళూరులో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి, ఆయన కుమారుడు కార్తికేష్ తండ్రికి అంత్యక్రియలు జరిపారు.

23-4Pg6exHMNWJQE.qxd:23-4Pg6exHMNWJQE.qxd 01/01/01 9:53 AM Page 1



# ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం మీడియా

## - ఈ ఏడాది మెరిట్ సాధించిన జర్నలిస్టుల పిల్లలకు రూ.2 లక్షలు ఆర్థిక సహాయం

## - జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం మీడియా అని సమాజంను ముందుకు తీసుకెళ్ళే మార్గదర్శకులుగా పాత్రికేయులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. జడ్పీ సమావేశభవనంలో మంగళవారం చిత్తూరు జిల్లా ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాల్గవ మహాసభలు జరిగాయి. ఈ సమావేశానికి హాజరైన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మాట్లాడుతూ మీడియా వృత్తి మహోన్నతమైనదని, కార్గిల్ యుద్ధం లాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి పాత్రికేయులు వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. లాబాపేక్ష లేకుండా సమాజం పట్ల అవగాహన కలిగి, ప్రేమతో సేవలు అందిస్తున్నారన్నారు. పాత్రికేయులు సమాజంను ముందుకు నడిపించడానికి మార్గర్శకులుగా వుండాలన్నారు. ఈ ఏడాది మెరిట్ సాధించిన జర్నలిస్టుల పిల్లలకు తన వంతు సహాయంగా 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వార్తలు ప్రచురించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేలా వార్తా ప్రసారాలు వుంటే ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం జర్నలిస్టులకు గృహ నిర్మాణం, హెల్త్ కార్డులను సమకూర్చనుందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒత్తిడి లేకుండా పూర్తి స్వేచ్ఛతో పని చేయాలని, కచ్చితమైన సమాచారంతో వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. సామాన్య ప్రజానీకం సమాచారం కోసం వార్త పత్రికలు, న్యూస్ ఛానల్స్ ఆశ్రయిస్తుంటారని, పూర్తి సమాచారంతో వార్తలను ప్రసారం చేయాలన్నారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకువచ్చి పరిష్కారం చూపేలా వార్తలు వుండాలన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి వుందని, ఎదైనా సమస్యలు వుంటే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ సమాజంలో జరిగే వాస్తవాలను ప్రచురించడం ద్వారా పాత్రికేయ విలువలు పెరుగుతాయని, నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి సిఎం దృష్టికి తీసుకెళ్తామని, భయం, పక్షపాతం లేకుండా కులం, మతం, పార్టీలకు అతీతంగా వార్తలు ప్రచురించే స్వేచ్ఛ పత్రికారంగానికి వుండాలన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ సమాజంలో మేల్కొలపడంతో పత్రికారంగం ముందుండాలని, సమాజంలోని వాస్తవ పరిస్థితులను ప్రజలను వివరించి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల సిఎం నారా చంద్రబాబునాయుడు బాధ్యతతో వ్యవహరిస్తున్నారని, పాత్రికేయ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న సంస్కరణలు రానున్న రెండు దశాబ్దాల కాలం వరకు పాత్రికేయులకు రక్షణ కవచంగా పని చేయనుందన్నారు. పాత్రికేయులను సమాజం గొప్ప దృష్టితో చూస్తుందన్నారు. వ్యవస్థలు గాడితప్పే సమయంలో మీడియా వ్యవస్థ దారిలో పెట్టిన సందర్భాలు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తన సొంత నిధులతో 400 మంది పాత్రికేయుల హెల్త్ ఇన్సురెన్స్‌కు సంబంధించి రూ.5.20 లక్షలు చెక్కును పాత్రికేయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు వెంకటరావ్, జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, జిల్లా ఎపిడబ్ల్యుఎఫ్ నాయకులు, పెద్ద ఎత్తున విలేకరులు పాల్గొన్నారు.




రాష్ట్ర ఎపిడబ్ల్యుజెఎఫ్ నాల్గవ మహాసభలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

# కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటుపరం చేస్తోంది

## - కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ధ్వజం

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలిందని, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగదారులపై బాదుదు కార్యక్రమం చేస్తుందని, వైసీపీ ప్రభుత్వం కంటే ఎక్కువ అప్పులు చేస్తోందని మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. వైకాపా, టిడిపిలు రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయని, రెండు పార్టీలు దొందూ దొందే అన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జగన్ అర చేతిలో వైకుంఠం చూపిస్తే..చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందన్నారు, వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా తయారు చేసి వెళ్లి పోయిందన్నారు. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది చంద్రబాబు ప్రభుత్వం పని తీరు ఉందన్నారు. మండలానికి నాలుగు మద్యం షాపులు నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారైందన్నారు. పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయన్నారు. అప్పుల విషయంలో కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది అని చెప్పారు. బాదుడు కార్యక్రమం భారీగా సాగుతోంది అని, సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం మోపిందని ఆయన ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు అని, యువతను నమ్మించి మోసగించడం జరిగింది అన్నారు. వైద్య విద్యను అమ్మకానికి పెట్టింది అని, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్య విద్యను లేకుండా చేసింది అని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్ర సచివాలయం విషయంలో డబ్బు దుర్వినియోగం జరుగుతోంది అని, కేవలం రూ.616 కోట్లతో తెలంగాణా రాష్ట్ర సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించారు కానీ ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక సచివాలయానికి రూ.1151 కోట్లు ఖర్చు చేశారు. మళ్ళీ రూ.4689 కోట్లు అప్పు తెచ్చి పర్మినెంట్ బిల్డింగ్ అంటూ ఇప్పుడు నిర్మాణాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోడీ రాజధాని అమరావతికి శంఖు స్థాపన చేశారు. మళ్ళీ 2025 మే 2న శంఖు స్థాపన చేయబోతున్నారు అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర యువజన హామీలపై ప్రధాని మోడీ స్పందించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ దాదా గాంధీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, జిల్లా ఓ.బి.సి. చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, సేవాదళ్ నాయకులు హరి రాయల్, సీనియర్ నాయకులు కొండారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

# అధునాతన సౌకర్యాలతో సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం

## - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,ఏప్రిల్22.ప్రభాతవార్తప్రతినిధి:** అధునాతన సౌకర్యాలతో నూతన సంక్షేమ హాస్టళ్లు నిర్మించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి డోలా సమీక్షా సమావేశం నిర్వహించారు. హాస్టళ్ల మరమ్మతులు, కొత్త హాస్టళ్ల నిర్మాణంపై అధికారులతో చర్చించారు, డిజైన్లు పరిశీలించి చర్చించి పలు డిజైన్లు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ. అధునాతన సౌకర్యాలతో హాస్టళ్ల భవనాలు నిర్మించాలి. కొత్తగా నిర్మించే ప్రతి హాస్టల్లో రీడింగ్ రూమ్, జిమ్, ఎయిర్ వెంటిలేషన్ తప్పనిసరిగా ఉండాలి. ఈ ఏడాది నవంబర్ లోపు హాస్టళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. ఎం నాయక్, ఏపీ, ఎస్. ఐడిసి ఎండీ దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం సచివాలయంలోనే మన్య డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కుల ధ్రువీకరణ పత్రాల అప్పీల్లపై హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా స్థాయి స్క్రూటీని కమిటీలో సహేతుకంగా, సమగ్రమైన, నిష్పక్షపాత విచారణ చేయాలన్నారు. తప్పుడు ధ్రువీకరణాలు పత్రాలు జారీచేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# రైలు కిందపడి వ్యక్తి మృతి

**బిట్రగుంట (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని తలమంచి కొడవలూరు రైల్వే స్టేషన్ ల మధ్య కె ఎమ్ నెం 186/సి13-సి14 పోస్టుల మధ్య మూడవ లైన్ లో మంగళవారం సుమారు 40-45 సంవత్సరాలు వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి రైలు క్రింద పడి మృతి చెందారని కావలి జిఆర్పి ఎస్ఐ రమాదేవి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి పింక్, పసుపు రంగు నిలువు చారలు కలిగిన నిండు చేతుల చొక్కా, సిమెంట్ రంగు లుంగీ, మహా సిమెంట్ కంపెనీ పసుపు రంగు టి షర్ట్ ధరించి ఉన్నారన్నారు.

# కూటమి ప్రభుత్వం కుళ్లు రాజకీయాలు చేస్తోంది

## - మాజీ మంత్రి రోజా



**విజయ వాడ, ఏప్రిల్22 ,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వం కుళ్ళు రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి ఆర్కె రోజా ఆరోపించారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే ఆర్కె రోజా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా కూటమి ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి అరెస్టులకు పాల్పడుతున్నారని ఆమె మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఖిడర్టీ డైవర్షన్ పాలిటిక్స్‌ఖిగా అభివర్ణించిన రోజా, ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టిన చంద్రబాబు, ఇప్పటివరకు దాన్ని ఎందుకు అమలు చేయలేదు? ఆ సంతకం చిత్తు కాగితంతో సమానమా?" అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. హామీలు నెరవేర్చలేని నిస్సహాయతతోనే, ఎదురుదాడి చేసేందుకు, భయభ్రాంతులకు గురిచేసేందుకు వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇలాంటి వాటికి ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో ఉంటే, గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపిస్తున్న ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లపై విచారణ జరిపించాలని రోజా సవాల్ విసిరారు. అమరావతి టెండర్ల వ్యయాన్ని రూ.36 వేల కోట్ల నుంచి రూ.77 వేల కోట్లకు ఎందుకు పెంచారని నిలదీశారు. ఇది కేవలం దోపిడీకి సిద్ధమవ్వడమేనని, దీనిపై ప్రధాని మోదీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు రాష్ట్రాన్ని ఏటీఎంలా వాడుకుంటున్నారని స్వయంగా ప్రధాని అన్న మాటలను ఆమె గుర్తు చేశారు. టీటీడీ గోశాలలో వందలాది ఆవులు, శ్రీకూర్మంలో తాబేళ్లు చనిపోయిన ఘటనలపై పవన్ కళ్యాణ్ మౌనం వహించడాన్ని రోజా తప్పుబట్టారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్, ఈ ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేవలం చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడటమే పవన్ పని అని, ప్రజా సమస్యలను పట్టించుకోరని విమర్శించారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణాలు తగ్గిస్తే, టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు వాటిని పెంచుతూ లంచాలు దండుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డిపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మద్యం పాలసీతో ముడిపెట్టి కేసులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకుని, ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని రోజా హితవు పలికారు. అక్రమ కేసులతో వైసీపీ నేతల స్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఆమె హెచ్చరించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుపతి,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక విప్లవం తరువాత అభివృద్ధి ,సంపద సృష్టి కారణంగా వర్ణాలు పెరగడానికి వాతావరణంలో 50శాతం కార్బన్ వ్యర్థాలు పెరిగాయని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా వివిధ దేశాలు తీసుకుంటున్న జాగ్రత్తలు వివరించారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యతను గుర్తుచేస్తుందని ఆయన వివరించారు.మంగళవారం తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం పరిశోధన అభివృద్ధి ,సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ భూదినోత్సవం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అధ్యక్షత వహించగా ప్రకృతిని కాపాడుకుందాం,భూమికి పునరుజ్జీవం ఇవ్వమని పిలుపునిచ్చారు. ఈ విప్లవంలో మనం కూడా బాధ్యత తీసుకుని పాటించడానికి సంకల్పం చేద్దామన్నారు. ప్రకృతిలో జీవరాశులన్నీ భూమిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి ఉన్నాయన్నారు.భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం వర్సిటీ ఆవరణలో వేప,మామిడి,చింత, ఉసిరి, రాగిచెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజినీ,సైన్స్‌సిటీ సిఇఒ కేశినేని వెంకటేశ్వర్లు, సేవ్ సోయిల్ ఎన్‌జిఒ ప్రతినిధి దామోదరంనాయుడు, పి.మార్కండేయులురెడ్డి, విజయకుమార్‌నాయుడు, ఆచార్య ఆర్.రమణమూర్తి, ఆచార్య ఆర్.ఉష, సభ్యులు,విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆంధ్ర ఛాలెంజ్ 2కె 25 పోస్టర్లు ఆవిష్కరించారు.

# నాపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారు

## - అనంతపురంలో బోరుగడ్డ అనిల్ వ్యాఖ్యలు

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** పోలీసులు తప్పుడు కేసు పెట్టారని, నేనెలాంటి దొంగ సర్టిఫికెట్లు పెట్టలేదు అని, నేను తప్పు చేయలేదని న్యాయస్థానంలో నిరూపించుకుంటానని వైసిపి నేత బోరుగడ్డ అనిల్ వ్యాఖ్యానించారు. ఒక చర్చ్ వివాదంలో అనంతపురం సీఐని బెదిరించిన కేసులో బోరుగడ్డ అనిల్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి అనంతపురం మూడవ పోలీస్ స్టేషన్‌కు విచారణ నిమిత్తం పిటి వారెంట్‌పై ఇక్కడికి పోలీసులు తరలించారు. అనంతపురం కోర్టులో విచారణను ఈనెల 30కి వాయిదా వేస్తూ అప్పటివరకు బోరుగడ్డ అనిల్‌ను అనంతపురం జిల్లాలోనే ఉంచాలని జడ్జి ఆదేశించినట్లు సమాచారం. అందులో భాగంగా కోర్టు విచారణ ముగించుకొని బయటికి వచ్చిన సమయంలో బోరుగడ్డ అనిల్‌తో మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా నేను 30 కేజీల బరువు తగ్గాను అని, నేను ఎలాంటి దొంగ సర్టిఫికెట్స్ పెట్టలేదు అని, గుంటూరు డాక్టర్ రాఘవ శర్మ నే సర్టిఫికెట్స్ ఖచ్చితంగా ఇచ్చాడు అన్నారు. పోలీసుల అనవసరంగా తప్పుడు కేసులు పెట్టారని, సర్టిఫికెట్స్ విషయంలో న్యాయస్థానాలపై నమ్మకం ఉంది అని, కోర్టు లను ఆశ్రయిస్తానని ఆయన వెల్లడించారు. గుంటూరు డాక్టర్ రాఘవ శర్మ సర్టిఫికెట్లు ఇచ్చిన విషయంపై అవసరమైతే సీసీ కెమెరాల ఫొటోస్, గూగుల్ టేకౌట్స్ తిస్తాం అని బోరుగడ్డ అనిల్ వెల్లడించారు .

# యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పై వీగిన అవిశ్వాసం

**రమాకుమారిఅనకాపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు వైసీపీ భంగపాటుకు గురైంది. రెండూ కూడా అవిశ్వాస తీర్మానానికి సంబంధించినవి కావడం విశేషం. విశాఖ మహానగర మేయర్ పై కూటమి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం, దీనికి వైసీపీ కార్పొరేటర్లు దుమ్మా కొట్టడం, ఎట్టకేలకు కూటమి నాయకులు విజయం సాధించడం తెలిసిందే. కానీ ఎలమంచిలి లో మాత్రం సీన్ రివర్స్. ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పై వైసీపీకి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. మంగళవారం ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానం కు వైసీపీ కౌన్సిలర్లు మూకుమ్మడిగా దుమ్మా కొట్టడంతో అవిశ్వాసం వీగిపోయింది. ఎందుకు అవిశ్వాసం పెట్టినట్లు ? ఎందుకు దుమ్మా కొట్టారో తెలియదు కానీ రెండు సార్లు వైసీపీ భంగపాటు కు గురైంది. మున్సిపాలిటీలో గతంలో జరిగిన ఎన్నికల్లో 25 కౌన్సిల్ మెంబర్లకు 23 వైసిపి, 1 టిడిపి 1 ఇండిపెండెంట్ గెలుచుకున్నారు. అప్పుడు ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా పిల్లా రమాకుమారి ని ఎన్నుకున్నారు. అయితే ఇటీవల మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి బిజెపి లోకి చేరడంతో. మార్చి 27న వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు,

అర్రేపు గుప్త ఆధ్వర్యంలో 18 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి మున్సిపల్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ లకు చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఏప్రిల్ 22న అవిశ్వాసానికి సమయం ఇచ్చారు. అయితే అవిశ్వాసంలో 17 మంది కౌన్సిలర్లు ఎటువైపు ఉంటే వారిదే గెలుపు, ఈలోగా క్యాంప్ రాజకీయాలు జరగడంతో వైసీపీకి 10 మంది కౌన్సిలర్లే మిగిలారు. దీనిపై 22 మంగళవారం ఆర్డీవో, ప్రిసైడింగ్ ఆఫీసర్ వివి రమణ ఆధ్వర్యంలో అవిశ్వాసానికి సమావేశం ఏర్పాటు చేయగా, 10.30 వరకూ చూసిన ఆర్డీవో వివి రమణ ఎవరు రాకపోవడంతో అవిశ్వాసానికి అవసరమైన కోరం రాలేదని 12 గంటలకు వాయిదా వేశారు. 12 గంటలకు కూడా ఎవరు రాకపోవడంతో అవిశ్వాస వీగిందని యధావిధిగా చైర్ పర్సన్ రమాకుమారి కొనసాగుతారని ప్రిసైడింగ్ ఆఫీసర్ వివి రమణ, కమిషనర్ ప్రసాద్ రాజు ప్రకటించారు.

# సిఎం చంద్రబాబును కలిసిన బిజెపి సీనియర్ నేత విష్ణు వర్ధన్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్.విష్ణు వర్ధన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును మంగళవారం ఢిల్లీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 20 సంవత్సరాల విశిష్ట సేవలను విశ్లేషించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆయనకు బహూకరించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో ప్రతినిధులతో మాట్లాడిన విష్ణు వర్ధన్‌రెడ్డి మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటనలో భాగంగా దాదాపు రూ.50 వేల కోట్ల నిధులతో ప్రారంభం కాబోతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో శుభసూచకమై ఉంటాయి. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ప్రజల స్వప్న నగరంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి పట్టుదలతో పాటు, ప్రధానమంత్రి మోదీ గారి సహకారం కూడా కీలకంగా ఉంది అని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవల ప్రవేశపెట్టిన పి4 పథకం పేదల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ పథకం ధనవంతుల సహకారంతో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించబడిందని పేర్కొన్నారు. ఇది పేదరిక నిర్మూలనలో గేమ్ ఛేంజర్ అవుతుందని అభిప్రాయపడ్డారు.

# బొంతవారిపాలెంలోతాగునీటికి కటకట

## ఎమ్మెల్యేకి చెప్పినా ఒక్క రోజే సరఫరా

**వలేటివారిపాలెం (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త** :మండలంలోని బొంతవారిపాలెంకు గత నెలరోజులుగా రక్షితనీరు అందడం లేదు. ఆర్‌డబ్లుఎస్ ఇంజనీర్ అసమర్ధత, కాంట్రాక్టర్ల, ఉన్నతాధికారులు అశ్రద్ధ, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం తదితర కారణాల వలన ప్రజలు తాగునీటికి నానా తంటాలు పడుతున్నారు.చుండి-చెర్లోపాలెం రక్షిత పథకం పనిచేయనందున తమ గ్రామానికి నీరు రావడం లేదని గ్రామస్తులు లబోదిబో అంటున్నారు.దీంతో రక్షితనీటికి నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి పలువురు గ్రామస్తులు తీసుకెళ్లారు. ఆయన చొరవతో ఒక్క రోజు మాత్రమే నీటి సరఫరా జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఆ తరువాత మామూలే అయింది.వేసవిలో తాగునీటి సౌకర్యం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇబ్బందులు ఎదురువుతున్నాయని వాపోయారు.తగిన చర్యలు తీసుకొని రక్షితనీటిని నిరంతరం సరఫరా మండలంలోని బొంతవారిపాలెం గ్రామ రక్షిత నీటికోసం 10ఏళ్ల కిందట రూ.10లక్షలు వెచ్చించి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు.ఇది ఉత్సవ విగ్రహంగానే మిగిలిపోయింది. ఈ గ్రామాన్ని చుండి-చెర్లోపాలెం రక్షితపథకానికి అనుసంధానం చేశారు.పైప్‌లైన్‌ను నేరుగా ఇంటింటికి అమర్చారు.ఈ పథకం సైతం అరకొరగా సాగుతుంది. తరచూ మోటార్లు పాడైపోవడం, విద్యుత్ సరఫరాలోపించడం, పైప్‌లైన్ లీకేజి కావడం తదితర కారణాల వలన సక్రమంగా నీరు రావడం లేదు.దీంతో స్థానికంగా బోర్,మోటారుతో మరొక పథకం ఏర్పాటు చేశారు.ఈ రెండు పథకాల ద్వారా ప్రజలు కాలం గడుపుకుంటున్నారు.తాజాగా చుండి -చెర్లోపాలెం పథకం పూర్తిగా నిలిచిపోయింది. భూగర్భజలాల సామర్థ్యం అడుగుంటిపోవడంతో స్థానిక పథకం పూర్తిస్థాయిలో చాలడంలేదు.పైగా ఇది కొత్త కాలనీకి దూరంగా ఉంది.కూలీనాలీ చేసుకునే జనం తాగునీటికి గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుందని సాదం వెంకటేశ్వర్లు, పెరుగు నాగేంద్రరావు, పెరుగు హరికృష్ణ తదితరులు వివరించారు. ఈవిషయం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినట్లు పలువురు తెలిపారు.అయినా ఒక్క రోజే సరఫరా చేశారని, ఆ తరువాత మామూలైందని ఆయన తెలిపారు.పలు సభలు సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే వేసవిలో తాగునీటి అమలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులుకు సూచిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు.ప్రభుత్వం తాగునీటి కోసం లక్షలాదిరూపాయలు వెచ్చిస్తుంటే స్థానిక అధికారుల అశ్రద్ధ,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయం నిర్వీర్యం అవుతుంది. గత 26 రోజులుగా రక్షిత నీటి సరఫరా పూర్తి నిలిచి పోయింది.అంతకు ముందు అప్పుడప్పుడు అరకొరగా వస్తుండేది. దీంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు.

## తగ్గని రాహుకేతుదోష నివారణ పూజలు - మంగళవారం అయినా రద్దీ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.మంగళవారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది.మంగళవారం అయినా భక్తుల సంఖ్య తగ్గటం లేదు.ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలకు రద్దీ తగ్గటం లేదు. మంగళవారం అయినా 4వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. ఓ వైపు ఎండలు దడపుట్టిస్తున్నా లెక్క చేయక హాజరయ్యారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు మంగళవారం కూడా సుమారు 20వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆలయంలో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు.

# ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత లోపించింది - మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ నిర్ణయాలలో పారదర్శకత లోపించిందని మాజీ సీఎం జగన్ విమర్శించారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు పెరిగిపోయాయని, వ్యవస్థలను దిగజార్చుతున్నారని ఆరోపించారు. విశాఖపట్నంలో సుమారు రూ. 3 వేల కోట్ల విలువైన భూమిని ఎలాంటి గుర్తింపు లేని సంస్థకు కేవలం ఒక్క రూపాయికే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా, లులూ గ్రూపునకు రూ.2,000 కోట్ల విలువైన భూమిని అప్పగించారని మండిపడ్డారు. ఎంపీ మిథున్ రెడ్డిని, పెద్దిరెడ్డి కుటుంబాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని, లేనిపోని ఆరోపణలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కీలక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి అరెస్టులు, ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మద్యం విధానం విప్లవాత్మకమైనదని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీని పూర్తిగా పక్కనపెట్టారని, రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాల కింద గత ఏడాది రూ. 3,900 కోట్లు బకాయి పెట్టారని, ఈ ఏడాది కూడా చెల్లింపులు జరగడం లేదని తెలిపారు. పెన్షన్ల సంఖ్యను తగ్గించారని, కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. తాము గతంలో సంక్షేమ పథకాలకు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడానికి బటన్ నొక్కామని, ఇప్పుడెందుకు అలా చేయడం లేదని జగన్ ప్రశ్నించారు. బటన్ నొక్కితే డబ్బులు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళతాయని, మధ్యలో దోచుకోవడానికి ఏమీ ఉండదనే ఉద్దేశంతోనే చంద్రబాబు బటన్ నొక్కడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయం తగ్గిపోతుండగా, ప్రభుత్వ పెద్దల జేబులు నిండుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పీఏసీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని జగన్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, ప్రభుత్వ వైఫల్యాలను, అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వైసీపీకి మీడియా బలం తక్కువగా ఉన్నందున... సోషల్ మీడియాను, ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ను ఒక ఆయుధంగా వాడుకోవాలనే విషయంపై కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో కాంగ్రెస్‌ను వీడినప్పుడు కూడా ఇలాంటి దుష్ప్రచారాలు ఎదుర్కొన్నామని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరని, ప్రజల అంతిమ తీర్పును ఎవరూ మార్చలేరని ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలోనే నాయకులు ఎదుగుతారని, ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

రాజధాని అమరావతిలో నిర్మాణ పనుల అంచనాలను భారీగా పెంచి, ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. గతంలో రూ. 36 వేల కోట్లుగా ఉన్న పనుల అంచనాలను, సిమెంట్, స్టీల్ ధరలు పెరిగాయనే సాకుతో ఇప్పుడు రూ. 77 వేల కోట్లకు పెంచారని జగన్ ఆరోపించారు. జ్యుడీషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ వంటి పారదర్శక విధానాలను తొలగించి, మొబిలైజేషన్ అడ్వాన్సులను తిరిగి తీసుకురావడం ద్వారా దోపిడీకి ఆస్కారం కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని, తమ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను లక్ష్యంగా చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఆయన ఖండించారు. ఇది కక్ష సాధింపు రాజకీయాలకు పరాకాష్ఠ అని అన్నారు.

# ఉపాధ్యాయురాలిపై విద్యార్థిని దాడి

## ఫోన్ తీసుకొని ఇవ్వలేదని కళాశాల గ్రౌండ్‌లో చెప్పుతో కొట్టిన విద్యార్థిని

**తగరపువలస ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మానవ సంబంధాలను సెల్ఫోన్ నాశనం చేస్తుంది. విద్యార్థిని విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసై విచక్షణ మరచిపోతున్నారు. సెల్ ఫోన్ లేకపోతే ఉండలేమన్న పరిస్థితుల్లో విద్యార్థులు దిగజారి పోతున్నారు. ఇందుకు నిదర్శనమే భీమునిపట్నం మండలం దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం

జరిగిన సంఘటనలో ఎన్సీసీ టీచర్ గాపనిచేస్తున్న ఉపాధ్యాయురాలను అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థిని చెప్పుతో కొట్టడం చాలా బాధాకరమైన విషయం. సెల్ ఫోన్ మాట్లాడుతూ పెద్దగా అరుస్తుందని కళాశాలలో పనిచేస్తున్న ఎన్సీసి టీచర్ ఆ విద్యార్థిని మందలించడానికి సెల్ ఫోన్ లాక్కుంది.

# చిన్నారుల పై పిచ్చి కుక్క దాడి

## -పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసి చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే గల్లా మాధవి



**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్22,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని ఏటి అగ్రహారం శ్రీరామ్ నగర్ లో ఒక పిచ్చి కుక్క వీధుల్లో ఆడుకుంటున్న చిన్నారులపై దాడి చేసింది. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గల్లా మాధవి వెంటనే స్థానిక పార్టీ నేతలను అప్రమత్తం చేసి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుటాహుటిన ఎమ్మెల్యే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రి సూపరిండెంట్ తో మాట్లాడి చిన్నారులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. చిన్నారులను పరామర్శించి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో పిచ్చికుక్కల సంచరిస్తున్న కూడా అధికారులు ఏమి చేస్తున్నారని చరవాణిలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల పై మండి పడ్డారు. వెంటనే ఈ కుక్కలను నియంత్రించి, ప్రజలను రక్షించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు .

# బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించండి: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి బ్రహోత్మవాలను అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేవిధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. వచ్చే నెల 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరిగే శ్రీ భావదేవుని బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. దేవాలయానికి, ఉత్సవాలకు పూర్వ వైభవం వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. గత పాలకుల హయాంలో దేవాలయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. దేవాలయం పాలనను గాడిలో పెట్టేవిధంగా అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. అవసరమైతే జిల్లాలోని వివిధ దేవాలయాల నుంచి అర్చకులను, సిబ్బందిని డిప్యూటేషన్‌పై ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఉత్సవాలలో ఎలాంటి వెలితి కన్పించడానికి వీలులేదన్నారు. స్వామివారికి జరగాల్సిన కైంకర్యాలన్నీ సక్రమంగా జరిగితేనే లోకం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన ప్రతికను ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు అందజేశారు. తప్పకుండా ఉత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నరేంద్రకుమార్‌ను కార్యనిర్వహణాధికారి కోరారు.

# పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన పల్నాడుజిల్లా ఎస్పీ

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 1,2 పట్టణ పోలీస్‌స్టేషన్ లలో తనిఖీలు జరిగాయి. ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించా లన్నారు. దొంగతనం కేసుల్లో రికవరీపై దృష్టి సారించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో ప్రజలకు చేరువ కావాలన్నారు. మహిళలు స్టేషన్‌కు వస్తే మహిళా కానిస్టేబుల్‌తో వివరాలు తీసుకొని రశీదు ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు, ఫోక్సో కేసుల విచారణను వేగవంతం చేయాలన్నారు. రౌడీషీటర్లపై నిరంతర నిఘా ఉండాలని సూచించారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు వెంట డిఎస్పీ కె.నాగేశ్వరరావు, సి.ఐ.లు ఎం.వి.చరణ్, ఎం.హైమారావు, ఎస్.ఐ.లు వంశీకృష్ణ, ప్రియాంక, అశోక్‌బాబు లు ఉన్నారు.



# గురజాల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాసరావు



**గురజాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో మంగళవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షునిగా చీతిరాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కత్తి చలమరాజు, ఉప సహాయ కార్యదర్శిగా లింగరాజు ఎన్నికయ్యారు. వీరికి పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు కళాకారులు వినతిపత్రం అందజేత



**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు మంగళవారం కళాకారులు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో భజనల నిర్వహణకు, సంగీత విభాగం పాట కచేరీలకు తాము హాజరౌతుంటామని తెలిపారు. నరసరావుపేట సాంస్కృతిక విభాగానికి చెందిన తాము బలహీన వర్గాలవారికి చెందినవారమన్నారు. ఇళ్ళ స్థలాల కొరకు ఇళ్ళు కట్టించుకునేవారికి ప్రభుత్వం సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ తప్పకుండా కళాకారులను ఆదుకుంటామన్నారు. స్థలాలు ఉన్నవారికి ఇల్లు కట్టించే విధంగా సహకరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తు గడువు ఏప్రిల్ 25వ తేది వరకు పొడిగింపు

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తు గడువు ఏప్రిల్ 25వ తేది వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రక్షణ శాఖ వివిధ దళాల రిక్రూట్మెంట్‌లో నూతనంగా ప్రవేశా ఎట్టిన అగ్ని పథకంలో భాగంగా ఆర్మీ నందు ఉద్యోగాల ప్రకటన జారీ అయిందని ఆయన అన్నారు.అగ్ని జనరల్ డ్యూటీ,అగ్ని వీర్ టెక్నికల్, అగ్ని వీర్ ఆఫీస్ అసిస్టెంట్,స్టోర్ కీపర్ టెక్నికల్ అగ్నివీర్ ట్రేడేస్మెన్ విభాగాలలో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నా యని అర్హులైన యువత నుండి ఆన్‌లైన్ ద్వారా



దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆయన తెలిపారు. వ్రాత పరీక్షను ఆన్‌లైన్ ద్వారా జూన్‌నెలలో నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆసక్తిగల యువకులు ఏప్రిల్ 25వ తేది లోపు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జాయిన్ ఇండియన్‌ఆర్మీ.నిక్.ఇన్ వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాల న్నారు.ఈ అవకాశాన్ని యువత తమ భవితకు మార్గం సులభం చేసుకోవా లన్నారు.కేవలం ప్రతిభ, మార్కుల ప్రాధాన్యత మేరకే నియామకం జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తుల మాటలు వినవద్దని ఆయన కోరారు.

# ప్రజల సమస్యలేకే ప్రాధాన్యం

## -బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** ప్రజల మధ్య పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే తాను పని చేస్తున్నానని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.మంగళవారం మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమములో భాగంగా బాపట్ల పట్టణంలోని 3వ వార్డులో పర్యటించి,ప్రజల సమస్యలను



స్వయంగా తెలుసుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారుమురుగు నీటి కాలువలు డ్రైనేజీ వ్యవస్థ కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు. డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మరియు వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

# డీ సిల్టింగ్ పనులు నిరంతరం జరుగుతూ ఉండాలి : విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** నగరంలో డీ సిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు నిరంతరం జరుగుతూ ఉండాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. మంగళవారం తన పర్యటనలో భాగంగా ఒన్‌టౌన్,డ్రైన్ వీధి,సుబ్బరామయ్య వీధి,నెహ్రూ రోడ్డు,బాబూ రాజేంద్రప్రసాద్ రోడ్,గాంధీజీ మహిళా కళాశాల అన్న క్యాంటీన్,యంజి రోడ్డు,ఈట్ స్ట్రీట్ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీ సిల్టింగ్ పనులను నిరంతరం చేస్తూ,శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రెయిన్ వీధి,వన్‌టౌన్‌లోని డ్రైన్‌ను పరిశీలించి అక్కడున్న ఫ్లోటింగ్ వ్యర్థాలు,డీ సిల్టింగ్ పనులను శరవేగంగా పూర్తి చేయాలన్నారు. గాంధీజీ మహిళా కళాశాల వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహార నాణ్యత,పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీటి,వాడుక నీటి సరఫరా వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు ఎప్పటికప్పుడు తమ తమ అన్న క్యాంటీన్‌లను పరిశీలిస్తూ ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎంజి రోడ్డు,ఈట్ స్ట్రీట్‌ను పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. నిత్యం ఆహారం సేవించడానికి రద్దీగా ఉండే ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ ఎంతో ముఖ్యమని అందుకనుగుణంగా అధికారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన వాతావరణం ప్రజలకు కల్పించాలన్నారు. పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సురేఖ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల గొంతు ఎండుతుంటే కనిపించడం లేదా

## -వారం రోజులుగా నీటి సరఫరా లేకుంటే ఏం చేస్తున్నారు ?
## -మునిసపల్ సిబ్బందిపై తూర్పుఎమ్మెల్యే నసీర్ ఫైర్
## -బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే

**గుంటూరుతూర్పు,ఏప్రిల్22,ప్రభాతవార్త :** వారం రోజులుగా నీళ్ల లేక కాలనీలవాసులు గొంతెండుతుంటే కనీసం మానవత్వం చూపించలేకపోయారా ? మాకు ఒక్క ఫోన్ వస్తే పరుగులు పెడుతూ వచ్చాం. ఇక్కడ 50 మంది వరకు మా వద్దకు వచ్చి నీళ్ల లేవయ్యా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చూస్తే నాకే గుండె తరుక్కుపోతోంది. మీకు చలనం కలగడం లేదా ? అంటూ



మునిసిపల్ అధికారులపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఫైర్ అయ్యారు. దీనికి కారకులపై వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం రాత్రి మద్దిరాల కాలనీవాసులు తమకు మంచినీరు సరిగా అందడం లేదని ఎమ్మెల్యే నసీర్ కు ఫోన్ కాల్ ద్వారా సమాచారమిచ్చారు. దీంతో మంగళవారం ఉదయాన్నే ఎమ్మెల్యే నసీర్ కాలనీకి చేరుకుని స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అయ్యా.. మాకు వారం రోజులుగా నీళ్లు రావడం లేదని చెప్పడంతో వెంటనే దీనిపై విచారణ చేశారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే మంచినీటి సరఫరాలో అంతరాయానికి కారణమని గుర్తించి సంబంధిత వాల్ ఆపరేటర్లు విశాలాక్షి, ఫైన్ వేల్ లపై వెంటనే సస్పెండ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డుల్లో బైక్ పై పర్యటఉదయాన్నే టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నసీర్ గడ్డిపాడు, మంగళ దాస్ నగర్, గణేష్ నగర్, రాజగోపాల్ నగర్ ప్రాంతాల్లో బైక్ పై పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మంచినీటి సరఫరా, పారిశుధ్యం వంటి సేవలపై ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సత్వరమే పరిష్కరించదగిన సమస్యలను గుర్తించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఫతాన్ రిహానా , క్లస్టర్ వేల్చూరి కిరణ్ , చట్టు కనకారావు, పల్లె పోగు రమేష్, ఖాసీం బాబు, చాట్ల విజయబాబు, ఖాసీం వలి, సాంబశివరావు, ఇమ్రాన్, నూర్, సాయి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా కేంద్ర కార్యాలయంలో కమిటీ సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి విడదల రజిని




**చిలకలూరిపేట,ఏప్రిల్22,ప్రభాతవార్త:** తాడేపల్లి వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటి సమావేశాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ వైద్యఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్ఆర్‌సిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటి సభ్యురాలు మరియు చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త విడదల రజిని పాల్గొన్నారు.

# నాడు డాక్టర్...నేడు ఐపీఎస్

## - డాక్టర్ గా సేవలు అందిస్తూనే ఐపీఎస్‌కు ఎంపిక - నేటి యువతకు ఆదర్శమైన పెండెం ప్రత్యూష్

**సత్తెనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మొన్నటి వరకు ఆయన డాక్టర్ వంటిపైన తెల్లకోటు...మెడలో సెతస్కోప్ రోగుల నాడి,...గుండె లోతులు పరీక్షించి రోగాలు తగ్గిస్తూ వారి ప్రాణాలు కాపాడుతుండేవాడు... అయితే ఇప్పుడు ఐపీఎస్ డ్రస్సు మారింది...ఒంటిపైన తెల్లకోటు బదులు ఖాకి డ్రస్..చేతిలో లాఠీ వచ్చింది. సమాజంలో ఎవరినైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తన లాఠీతో శస్త్ర చికిత్సలు చేసి సత్ప్రవర్తన



కలిగిన పౌరుడుగా మార్చేందుకు సిద్ధమవుతున్నాడు. అతను మరెవరో కాదు పల్నాడు జిల్లా సత్తెనపల్లి కి చెందిన పెండెం ప్రత్యూష్....పట్టణంలోని రైల్వేగేటు వద్ద అంబేద్కర్‌నగర్‌లో నివసిస్తున్న పెండెం బాబురావు - పద్మల రెండవ కుమారుడు ప్రత్యూష్...తండ్రి వృత్తి రీత్యా న్యాయవాది, రాజకీయ నాయకుడు, మాతృమూర్తి పద్మా గృహిణి..తొలుత 2021-22లో మెడికల్ సైన్స్ ఆప్షన్‌గా తీసుకొని సివిల్స్ రాశాడు. ప్రిలిమినరీ పాస్ అయినప్పటికీ మెయిన్స్ ఆగింది. అయితే అప్పటికే గుంటూరు మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేయడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో వైద్యసేవలు అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో 2023-24 ఆంత్రోపాలజీ ఆప్షన్‌గా తీసుకొని ఓ పక్క వైద్యసేవలు అందిస్తూనే మరో పక్క సివిల్స్ ప్రిపేర్ అవుతూ ఈసారి 797 ర్యాంక్‌తో ఐపీఎస్ సాధించాడు.

**నేటి యువతకు ఆదర్శమైన పెండెం ప్రత్యూష్....**

కృషి పట్టుదల సాధించాలని తపన ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మరో మారు నిరూపించాడు. పెండెం ప్రత్యూష్..తొలి ప్రయత్నంలో సివిల్స్ రానప్పటికీ ఎంబీబీసీ సీటు సాధించి వైద్యసేవలు అందిస్తూనే మరొక పక్కా సివిల్స్ సాధించాలని పట్టుదలతో చదివి రెండో ప్రయత్నంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. పది, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర చదువులలో ఫెయిల్ అయితే వైరాగ్యంలోకి వెళ్ళటం, ఆత్మహత్యలు చేసుకుంటున్న యువతకు ఈ యువకుడు ఎంతో ఆదర్శం...రోగులకు వైద్యం చేస్తూనే మరొక పక్క ఖాళీ సమయంలో అనుకున్న లక్ష్యం కోసం పుస్తకాలతో కుస్తీ పడుతుండేవాడు. ఇందుకు వారి తల్లిదండ్రులు సహకారంతో ముందుకెళ్తూ అనుకున్న లక్ష్యం సాధించారు.

**అభినందించిన పలువురు న్యాయవాదులు ....**

తోటి న్యాయవాది పెండెం బాబురావు కుమారుడు ప్రత్యూష్ 797 ర్యాంక్‌తో ఐపీఎస్ సాధించడంతో మంగళవారం సాయంత్రం పలువురు న్యాయవాదులు ప్రత్యూష్ ఇంటికెళ్ళి అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు చిన్నం మణిబాబు, ఏపీపీ బగ్గి నరసింహారావు, న్యాయవాదులు చిట్టా విజయభాస్కరరెడ్డి, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, షేక్.జానీ ఖాజావలి, సూరే వీరయ్య, రాజవరపు శివ నాగేశ్వరరావు, లక్ష్మణ్, బగ్గి పవన్‌కుమార్, శెట్టి ఆనంద్, పలువురు ఉన్నారు.

# సెంట్రల్ జిఎస్టీ నూతన కమీషనర్‌గా సుజిత్ మల్లిక్

**గుంటూరు విద్య,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** ఐదు జిల్లాల పరిధి మేరకు (పశ్చిమ గోదావరి నుండి నెల్లూరు వరకు) విస్తరించి ఉన్న సెంట్రల్ జిఎస్టీ గుంటూరు కమీషనరేట్‌కు నూతన కమీషనర్‌గా సుజిత మల్లిక్ మంగళవారం గుంటూరు కన్నావారితోట లోని జీఎస్టీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఆయన భువనేశ్వర్ నుంచి గుంటూరుకు ప్రమోషన్‌పై వచ్చారు.సుజిత మల్లిక్ రూర్కెలాలోని ఆర్ఈసి (ప్రస్తుతం ఎన్ఐటి) నుండి బిఈ (మెకానికల్ ఇంజనీరింగ్)ను 1997-2001సంవత్సరాల్లోపూర్తి చేశారు.ఒడిశ్శాలోని అంగుల్ లో నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్‌లో పనిచేశారు.ఆయన 2007లో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) లో చేరారు.నేషనల్ అకాడమి ఆఫ్ కస్టమ్స్,ఎక్సైజ్ అండ్ నార్కొటిక్స్ (నాసెన్),ఫరీదాబాదులో ప్రొబేషన్ ట్రైనింగ్ పూర్తిచేసిన అనంతరం ఆయన మొదటి పోస్టింగ్ కోల్‌కత్తఆలోని ఎయిర్ కార్గో కాంప్లెక్స్,ఎన్ఎస్సీబిఐ ఎయిర్‌పోర్టులో అసిస్టెంట్ కమీషనర్‌గా చేరారు.అక్కడ ఆయన ఇంపోర్ట్సు,ఎక్స్ పోర్ట్సు,ఎస్ఐఐబి,డ్రాబ్యాక్ వంటి విభాలను చూశారు.తర్వాత కోల్‌కత్తాలోని కస్టమ్స్ హౌస్‌లో అసిస్టెంట్ కమీషనర్ (పరస్నల్ అండ్ విజిలెన్స్) గా పనిచేశారు.ఆ తర్వాత కోల్‌కతా సర్వీస్ టాక్స్ విభాగంలో డిప్యూటీ కమీషనర్‌గా పనిచేశారు.అనంతరం కోల్‌కత్తా-2 సెంట్రల్ ఎక్సైజ్ కమీషనరేట్‌లో పనిచేశారు.డిజిసిఈఐ,కోల్‌కత్తా లో డిప్యూటీ డైరెక్టర్‌గా వ్యవహరించారు.2017లో జాయింట్ కమీషనర్‌గా పదోన్నతి పొంది పశ్చిమ బెంగాల్లోని సిలిగురి కస్టమ్స్‌లో పనిచేశారు.జీఎస్టీ అమలుకు ముందు నేపాల్,భూటాన్,బంగ్లాదేశ్‌లతో ఉన్న అంతర్జాతీయ సరిహద్దులో్లని ల్యాండ్ కస్టమ్స్ స్టేషన్‌ల కంప్యూటరైజేషన్‌లో ఆయన ప్రముఖపాత్ర పోషించారు.2019నుంచి 2022వరకు ఒడిస్సా ప్రభుత్వంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో జాయింట్ సెక్రటరీగా డిప్యూటేషన్‌పై పనిచేశారు.ఒడిశా ఐటి పాలసీ,ఎలక్ట్రానిక్స్ పాలసీ,బిపిఓ పాలసీ రూపకల్పనలో చురుగ్గా పాల్గొన్నారు.సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్,కస్టమ్స్‌కు (సిబిఐసి) తిరిగి వచ్చిన అనంతరం,ఆయన భువనేశ్వర్ జోన్‌లో జీఎస్టీ కస్టమ్స్ విభాగాల్లో పనిచేశారు.వివిధ విభాగాల్లో సేవలందిస్తూనే ఆయన సైబర్ లా అండ్ సైబర్ ఫోరెన్సిక్ పీజీ డిప్లొమా పొందారు.అంతేకాక,వరల్డ్ కస్టమ్స్ ఆర్గనైజేషన్ ద్వారా అక్రమ వన్యప్రాణుల వాణిజ్యంలో నిపుణునిగా గుర్తింపు పొందారు.



# ఎంపి చిన్నిపై మాజీ ఎంపి నాని ఆరోపణలు అర్తరాహిత్యం : తెదేపా బిసి నాయకులు

**ఎ కొండూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిత్య శ్రామికుడిగా అహర్నిశలు పనిచేస్తున్న విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)పై మాజీ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) చేసిన ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని, తిరువూరు నియోజకవర్గ టిడిపి బిసి దళ అధ్యక్షుడు చల్లారి గణేష్ ప్రధాన కార్యదర్శి హుస్సేన్ బాబు మంగళవారం మీడియా సమావేశంలో తీవ్రంగా ఖండించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ ఎంపిగా వైసిపి నుండి పోటీ చేసి ఓడిపోయిన నాని రాజకీయాల నుండి తప్పుకుంటున్నానని ప్రకటించి నేడు ప్రజాక్షేత్రంగా రియల్ హీరోగా ప్రజా మద్దతుతో అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిచిన చిన్నిపై అసత్య ఆరోపణలు చేయడం చిన్నిపై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని విశ్వాసాన్ని చూసి మాజీ ఎంపి నాని జీర్ణించుకోలేక పోతున్నారని వీరు విమర్శించారు. విశాఖను ఐటి హబ్‌గా మార్చాలని సిఎం చంద్రబాబు ఆలోచనలను తప్పుదారి పట్టించేందుకు ఎంపి చిన్నిపై జగన్ డైరెక్షన్‌లో మాజీ ఎంపి నాని రాష్ట్ర అభివృద్ధికి అవరోధంగా కుటిల యత్నాలు చేస్తున్నారని ఈ కుటిల ప్రయత్నాలను చూస్తు ఊరుకోమని వీటిని ప్రజా క్షేత్రంలో బిసి దళం తిప్పి కొడతామని వీరు అన్నారు. ఎ కొండూరు మండలంలో కిడ్నీ రోగులకు రూ.10వేలు మందులు ఇంకా ఇతర పేదలకు ఆర్థిక సాయం ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రజా సేవ ద్వారా అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేసిన చిన్నిపై తప్పుడు ఆరోపణలు చేయడం మాజీ ఎంపి నాని మానుకోవాలని లేని పక్షంలో బిసి దళం ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెబుతారని గణేష్ హుస్సేన్ హెచ్చరించారు.

# విద్యార్థులు పోటీ తత్త్వం అలవర్చుకోవాలి


**కర్లపాలెం,ఏప్రిల్22,ప్రభాతవార్త:** విద్యార్థులు బాల్యం నుండే పోటీ తత్త్వం అలవర్చుకోవాలని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి రామకృష్ణ



మిషన్ సహకారంతో కర్లపాలెం భార్గవి హైస్కూలు లో జాగృతి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిభకనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు ,భార్గవి స్కూల్ చైర్మన్ పేరాల వెంకట సురేష్ ,ప్రిన్సిపాల్ బాపట్ల లక్ష్మి , సమితి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,ఆలపాటి సాంబశివరావు, రావి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు

# విద్యార్థులకు వేసవి శెలవుల జాగ్రత్తలు

**తిరువూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** తిరువూరు శాంతినగర్ ఏరియాలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేసవి శెలవుల్లో చెరువుల వద్దకు వెళ్లవద్దని సెల్‌ఫోన్ ఎక్కువగా ఉపయోగించవద్దని అలాగే లైబ్రరీకి వెళ్లి



చదువుకోవాలని ఎండల్లో తిరగరాదని శాంతినగర్ మహిళా పోలీస్ విజయలక్ష్మి జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్, టీచర్ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కతాకు ప్లే ఆఫ్స్ ఆశలు



## 3 గెలుపులు 5 ఓటములు అయినా ఛాన్స్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025 ప్లేఆఫ్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) భారీ అంచనాలు పెట్టుకుంది. దాదాపు అన్ని జట్ల మధ్య ప్లేఆఫ్స్ రేసు చాలా హోరాహోరీగా సాగుతోంది. ప్రతి జట్టు తమ స్థానాన్ని పదిలపరుచుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కెకెఆర్ ఇప్పటికే 8 మ్యాచ్‌లు ఆడి అందులో 5 ఓటములు మూట గట్టుకున్నా ఇంకా ప్లే ఆఫ్ ఆశలు సజీవంగానే ఉన్నాయి. దీనికి అర్హత సాధించాలంటే మిగిలిన 6 మ్యాచ్‌లలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చాలి. ఇందులో కనీసం 5 విజయాలు సాధించడంతో పాటు, తమ నెట్ రన్ రేట్‌ను కూడా మెరుగు పరచుకోవాలి. దీంతో పాటు, ఇతర జట్ల ఫలితాలు కూడా కెకెఆర్ ప్లే ఆఫ్స్ అవకాశాలను ప్రభావితం చేస్తాయి. ఇప్పటికే టోర్నమెంట్‌లో సగం మ్యాచ్‌లు ముగిసిన సంగతి తెలిసిందే. తాజా ఓటమితో స్థానంలో ఉంది. కేకఆర్ ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 3 విజయాలు, 5 ఓటములతో 6 పాయింట్లు సాధించింది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ 12 పాయింట్లు సాధించి పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లు 10 పాయింట్లతో కెకెఆర్ కంటే ముందున్నాయి. ముంబై ఇండియన్స్ కూడా 8 పాయింట్లతో కెకెఆర్ కంటే కొంచెం మెరుగైన స్థానంలో ఉంది.

రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లు కూడా కెకెఆర్‌తో పోటీ పడుతున్నప్పటికీ, ఆ జట్ల స్థానాలు కూడా అంత ఆశాజనకంగా లేవు. ఈ పరిస్థితుల్లో కెకెఆర్ మిగిలినమ్యాచ్‌లలో తనసత్తాను చాటాల్సి ఉంటుంది. కోల్‌కతా ఇంకా ఆరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లన్నీ కెకెఆర్‌కు చాలా కీలకం. ప్రతి మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారానే కోల్‌కతా ప్లేఆఫ్స్ రేసులో నిలవగలదు. ప్రత్యర్థుల బలాబలాలను బట్టి కెకెఆర్ తమ వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే మిగిలిన ఆరు మ్యాచ్‌లలో తప్పక గెలవాల్సిందే. సాధారణంగా, కనీసం 16 పాయింట్లు (8 విజయాలు) అవసరం. కెకెఆర్ ఇప్పటికే 8 మ్యాచ్‌లలో 3 విజయాలు సాధించింది. ఈ ప్రకారం మిగిలిన 6 మ్యాచ్‌లలో కనీసం 5 మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది. ఒకవేళ కెకెఆర్ 4 మ్యాచ్‌లు గెలిస్తే, అవకాశాలు గణనీయంగా తగ్గిపోతాయి.

అయితే, కొద్దిగా అవకాశం కూడా ఉంటుంది. అది ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. కెకెఆర్ ప్లేఆఫ్స్ అవకాశాలు కేవలం ఆ జట్టు ప్రదర్శనపై మాత్రమే ఆధారపడి ఉండవు. పాయింట్ల పట్టికలో ముందున్న ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లు తమ మిగిలిన మ్యాచ్‌లలో ఎలా రాణిస్తాయనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. ఈ జట్లు కొన్ని మ్యాచ్‌లలో ఓడిపోతే, కేకేఆర్‌కు ప్లేఆఫ్స్‌కు చేరుకునే అవకాశం పెరుగుతుంది. అలాగే, ముంబై ఇండియన్స్ వంటి ఇతర జట్లు కూడా తక్కువ మ్యాచ్‌లు గెలిస్తే కేకేఆర్‌కు లాభం చేకూరుతుంది. ఇవన్నీ జరిగితేనే నిస్సందేహంగా కోల్‌కతా ప్లేఆఫ్స్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకుంటుంది..



జస్ప్రిత్ బుమ్రా



స్మృతి మంధన

# బుమ్రాకు అరుదైన గౌరవం

## క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్‌కు ఎంపిక

## మహిళల్లో స్మృతికి దక్కిన అవార్డు

**న్యూఢిల్లీ:** టీమిండియా పేసు గుర్రం జస్ప్రిత్ బుమ్రాకు అరుదైన గౌరవం దక్కింది. 2024 సంవత్సరానికి గాను విజ్డెన్ మెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డుకు ఎంపిక కాగా, విజ్డెన్ ఉమెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డుకు భారత్ స్టార్ బ్యాటర్ స్మృతి మంధనకు లభించింది. ఇక గత ఏడాది ఫార్మాట్లకు అతీతంగా అత్యుత్తమ ప్రదర్శన కనపరచినందుకు గాను బుమ్రాకు ఈ గౌరవం దక్కింది. 2024లో బుమ్రా మూడు ఫార్మాట్లలో 86 వికెట్లు (21 మ్యాచ్‌ల్లో 13 సగటున) తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. అంతేకాకుండా గత ఏడాది బుమ్రా టెస్టుల్లో విశేషంగా రాణించి అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఫలితంగా అతను ఐసిసి క్రికెటర్ ఆఫ్ ద ఇయర్, ఐసిసి టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్, బిసిసిఐ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు గెలుచుకున్నాడు. అలాగే గత ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతంగా రాణించిన బుమ్రా భారత్‌కు టైటిల్‌ను అందించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఈ మెగా టోర్నీలో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డుతో పాటు, రెండు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. తాజాగా విజ్డెన్ మెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డు గెలవడంతో బుమ్రా భారత్ దిగ్గజ క్రికెటర్ల సరసన చేరాడు. గతంలో విరాట్ కోహ్లీ, వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండూల్కర్ మాత్రమే ఈ అవార్డును గెలుచుకున్నారు. వీరిలో కోహ్లీ అత్యధికంగా 3 సార్లు ఈ అవార్డును గెలుచుకోగా, సెహ్వాగ్ 2, సచిన్ ఓసారి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. కాగా 2024 సంవత్సరానికి గాను విజ్డెన్ ఉమెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డును భారత్ స్టార్ స్మృతి మందాన దక్కించుకుంది. స్మృతి గత ఏడాది మూడు ఫార్మాట్లలో విశేషంగా రాణించి రికార్డు స్థాయిలో 1,659 పరుగులు చేసింది. మహిళల క్రికెట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో ఇన్ని పరుగులు ఎవరూ చేయలేదు. గత ఏడాది స్మృతి నాలుగు వన్డే శతకాలు, ఓ టెస్ట్ సెంచరీ సాధించింది.

## ఇండియా బ్యాడ్మింటన్ టీముకు..

# సాత్విక్-చిరాగ్ జోడీ దూరం



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక సుదిర్మన్ కప్ ఫైనల్స్ టోర్నమెంట్ ముంగిట ఇండియా బ్యాడ్మింటన్ టీముకు షాక్ తగిలింది. భారత్ డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయి రాజ్- చిరాగ్ శెట్టి అనారోగ్యం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) ప్రకటించింది. ఈ నెల 27 నుంచి మే 4 వరకు చైనా లోని షియామెన్లో జరగనున్న ఈ మిక్స్ టీమ్ ఛాంపియన్‌షిప్ ఇండియా అవకాశాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారింది. అయితే సాత్విక్- చిరాగ్ స్థానంలో జట్టులో ఎవ్వరినీ చేర్చలేదని బాయ్ తెలిపింది. దాంతో హరిహరణ్-రూబన్ కుమార్ జోడీ మెన్స్ డబుల్స్‌లో ప్రాతినిధ్యం వహించనుంది. కాగా, గాయాల కారణంగా ఇప్పటికే విమెన్స్ జంట పుల్లెలగాయత్రి-ట్రీసా జాలీ ఈ టోర్నీకి దూరంగా ఉంటోంది. ఓవరాల్ వరల్డ్ ర్యాంక్‌తో ఈ టోర్నీకి క్వాలిఫైఅయిన ఇండియా కఠినమైన గ్రూప్-డిలో మాజీ చాంపియన్ ఇండోనేసియా, రెండు సార్లు రన్నరప్ డెన్మార్క్, బలమైన ఇంగ్లండ్‌తో బరిలోకి దిగనుంది.

# మొక్కుబడిగా పాకిస్థాన్ సూపర్ లీగ్

## చెప్పుకోదగ్గ ప్రదర్శనే కరువు



**న్యూఢిల్లీ:** భారత్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)కు పోటీగా దాయాది పాక్ తమ దేశంలో నిర్వహిస్తున్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్‌ఎల్) మొక్కుబడిగా సాగుతోంది. ఈ లీగ్‌లో ఇప్పటి వరకూ చెప్పుకో దగ్గ ఒక్క మ్యాచ్ ప్రదర్శన కూడా లేకపోవడం విశేషం. ఆటగాళ్ల మెరుపులు, విధ్వంశాలు లేకుండానే దాయాది లీగ్ చప్పగా జరుగుతోంది. లీగ్ సీజన్‌లో ఊహించని దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు క్రికెట్‌ను ప్రాణంగా ప్రేమించే పాకిస్థాన్ అభిమానులు ఇప్పుడు స్టేడియాలకు రావడం లేదు. పేషావర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య జరిగిన 11వ మ్యాచ్‌కు కరాచీలోని నేషనల్ స్టేడియం పూర్తిగా ఖాళీగా దర్శనమిచ్చింది. మైదానంలో అభిమానుల కంటే భద్రతా సిబ్బంది ఎక్కువగా ఉండటం గమనార్హం. పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు క్రీడకు దూరమవుతున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నెల 11న మొదలైన పిఎస్‌ఎల్ ఇప్పటికి 11 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇందులో కేవలం ఒకే ఒక మ్యాచ్ ఒకింత ఆసక్తికరంగా సాగింది. ఈ నెల 12న జరిగిన సీజన్ మూడో మ్యాచ్‌లో ముల్తాన్ సుల్తాన నిర్దేశించిన 235 పరుగుల భారీ లక్ష్యాన్ని కరాచీ కింగ్స్ ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు మహ్మద్ రిజ్వాన్, జేమ్స్ విన్స్ ఇద్దరూ తలో సెంచరీ నమోదు చేశారు.ఈనెల 14న జరిగిన సీజన్ ఐదో మ్యాచ్ కూడా కాస్త ఫర్వాలేదనిపించినప్పటికీ ఆ మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఆ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇస్లామాబాద్ యునైటెడ్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ సూపర్ సెంచరీతో మెరిశాడు. అనంతరం పెషావర్ జల్మీ 244 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ 141పరుగులకే కుప్పకూలింది. ఈ రెండు మినహా మిగిలిన 8 మ్యాచ్‌లను చూసేందుకు అభిమానులు సైతం కరువయ్యారు.

# రాజస్థాన్ రాయల్స్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 సీజన్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం రేపుతోంది. రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య ఈ నెల 19న జరిగిన జరిగిన మ్యాచ్‌లో ఆర్ఆర్ 2 పరుగుల తేడాతో ఓడిపోయింది. కాగా ఈ మ్యాచ్ ఫిక్సైంది అంటూ ఆరోపణలు వస్తున్నాయి. రాజస్థాన్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సిఎ) తాత్కాలిక కన్వీనర్ జైదీప్ బిహాని ఆరోపించారు. విజయం ఖాయమనుకున్న మ్యాచ్‌లో ఆర్ఆర్ ఎలా ఓడిపోయిందంటూ ప్రశ్నించారు. వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్‌సిఎకు రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ విలువ ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీని ఐదోసారి పొడిగించారన్నారు. ఆర్‌సిఎ ఆధ్వర్యంలో జరిగే అన్ని మ్యాచ్‌లు ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహిస్తున్నాం. అయితే ఐపిఎల్‌కు వచ్చే సరికి జిల్లా పరిషత్ బాధ్యతలు తీసుకుంటుందని, ఐపిఎల్ నిర్వహణ కోసం ఆర్‌సిఎకు మాత్రమే బిసిసిఐ లేఖ పంపించిందన్నారు. కానీ సవాయి మాన్సింగ్ స్టేడియం నుంచి మాకు ఎంఒయూ లేదని రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ చెబుతోంది. ఏంఓయూ లేకపోతేనేం ప్రతీ మ్యాచ్‌కు జిల్లా పరిషత్‌కు రెంట్ చెల్లిస్తున్నారు కదా అని జైదీప్ ప్రశ్నించారు.

## వాణిజ్యం

# అమెజాన్, వాల్‌మార్ట్ కోసం భారత్‌పై అమెరికా ఒత్తిడి!




**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** దేశీయంగా దాదాపు 125 బిలియన్ డాలర్ల ఈకామర్స్ మార్కెట్లో తమ సంస్థల పట్టు పెంచేందుకు భారత్ పై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ విషయాన్ని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఓ కథనంలో పేర్కొంది. న్యూఢిల్లీపై దాదాపు 26శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ చర్చలో ఇ-కామర్స్ అంశం కూడా వచ్చింది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కోసం విస్తృతస్థాయిలో జరుగుతున్న సదస్సుల్లో ఇ-కామర్స్ రంగంలోని అన్ని సంస్థలకు సమాన అవకాశాలు, పరిస్థితులు కల్పించే అంశంపై చర్చ జరిగింది. తాజాగా భారత్ పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ చర్చలపై స్పందిస్తూ, ఇరుపక్షాల ప్రయోజనాలను కాపాడేలా చెప్పుకోదగ్గ పురోగతి సాధించాం. ఇంధన, రక్షణ, వ్యూహాత్మక టెక్నాలజీల రంగంలో సహకా రాన్ని బలోపేతం చేసు కొంటాం అని పేర్కొన్నారు. వాల్‌మార్ట్ అధినేత మెక్‌మిలన్ కొన్నాళ్ల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా భారత్‌లో ఇ-కామర్స్ కంపెనీలకు ప్రభుత్వం విధించిన నిబంధనలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. భారత్‌లో ఫ్లిప్‌కార్ట్ యాజమాన్యం వాల్‌మార్ట్ చేతిలో ఉన్న విషయం తెలి సిందే. భారత్‌లో ఫ్రైస్‌ఓపెన్ విధానం అమలు చేయాలని ఒత్తిడి చేస్తోంది. దీంతో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలు దేశీయ రిటైల్ దిగ్గజమైన రిలయన్స్‌తో పోటీపడాలని బలంగా భావిస్తున్నారు. భారత్‌లో విదేశీ ఇ-కామర్స్ సంస్థలు కేవలం ఇతరులు తయారు చేసిన వస్తువులను కస్టమర్లకు విక్రయించడా నికే వినియోగించాలన్న నిబంధన ఉంది. అదే భారత్‌కు చెందిన కంపెనీలు తయారుచేసిన వస్తువులు సొంత ప్లాట్‌ఫామ్‌ల్లో విక్రయించుకొనే అవకాశం ఉంది. దీనిని టారీఫేతర అడ్డంకిగా అమెరికా ఆరోపిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పరిమితిని కూడా ఇలానేపోలుస్తుంది. 2006 నుంచి భారత్ దేశీయ మార్కెట్లను తమ కంపెనీలకు తెరిపించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. కానీ, దీనికి తీవ్ర ప్రతిఘటనను ఎదు ర్కొంటోంది. ఇక దీనికితోడు భారత్‌లోని విదేశీ ఇ- కామర్స్ వేదికలు తరచూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ తనిఖీలకు లక్ష్యంగా మారుతున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి.

# మైనర్లకు ఆర్‌బిఐ గుడ్‌న్యూస్..

**ముంబై, ఏప్రిల్ 22:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని అన్ని బ్యాంకులకు ఒక ముఖ్యమైన ఆర్డర్ జారీ చేసింది. దీంతో ఇప్పుడు 10 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు సొంతంగా సేవింగ్స్ అకౌంట్ అండ్ ఫిక్స్ డిపాజిట్‌ను ఓపెన్ చేయవచ్చు అలాగే అతను/ఆమె తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి సహాయం లేకుండానే అకౌంట్ స్వయంగా మెయింటేన్ చేయవచ్చు. ఇంతకుముందు పిల్లలకి ఇలాంటి అకౌంట్ తెరవడానికి తల్లిదండ్రులు, చట్టపరమైన సంరక్షకుడు అవసరం, కానీ ఇప్పుడు 10 సంవత్సరాల వయస్సు తర్వాత సొంతంగా బ్యాంకుల్లో అకౌంట్ ఇంకా ఎఫ్డిలు తీసుకోవచ్చు. దీనికి సంబంధించి అన్ని వాణిజ్య బ్యాంకులు అలాగే సహకార బ్యాంకులకు ఒక సర్క్యులర్ జారీ చేయడం ద్వారా ఆర్‌బిఐ ఈ సమాచారాన్ని అందించింది. ఏ వయసు వారైనా తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ద్వారా అకౌంట్ తెరవవచ్చని, కానీ 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే వాళ్లే స్వయంగా అకౌంట్ ఓపెన్ చేయవచ్చని అందులో పేర్కొంది. అంతేకాదు అతను/ఆమె తల్లిని సంరక్షకురాలిగా చేయడం ద్వారా కూడా అకౌంట్ తెరవవచ్చు. పిల్లల వయస్సు 10 సంవత్సరాలు




లేదా అంతకంటే ఎక్కువ ఉంటే అతను/ఆమె సొంతంగా సేవింగ్స్ ఇంకా టర్మ్ డిపాజిట్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు, నిర్వహించవచ్చు. ..అలాగే పిల్లలు ఎంత డబ్బు జమ చేయాలో, ఎంత వరకు విత్ డ్రా చేసుకోవచ్చో బ్యాంకులు నిర్ణయిస్తాయి. ఇదంతా బ్యాంకు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానంపై ఆధారపడి ఉంటుంది. ఈ మైనర్లకు 18 సంవత్సరాలు నిండిన తరువాత బ్యాంకు మళ్ళీ అతను/ఆమె నుండి కొత్తగా సంతకం అండ్ అకౌంట్ మెయింటెనెన్స్ పద్ధతిని తీసుకుంటుంది. పిల్లలకు ఇంటర్నెట్ బ్యాంకింగ్, తిగిలీ/డెబిట్ కార్డ్, చెక్ బుక్ వంటి సౌకర్యాలు ఇవ్వాలా వద్దా అనేది బ్యాంకులు సొంతంగా నిర్ణయించుకోవచ్చు.

# మహీంద్రా ఆటోకు కొత్త చీఫ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** మహీంద్రా ఆటో తన కొత్త అధ్యక్షుడిగా ఆర్ వేలుసామిని నియమిస్తున్నట్లు ప్రకటిం చింది. ప్రస్తుతం ఆటోమోటివ్ టెక్నాలజీ అండ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడిగా ఉన్న వేలుసామి, వీజయ్ నక్రా స్థానంలో తన కొత్త పదవిని చేపడతారు. 1996లో మహీంద్రా అండ్ మహీంద్రాలో చేరిన వేలుసామి, వివిధ స్థాయిలలో కీలక పదవులను చేపట్టారు. ఐసిఇ వాహ నాలు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కూడా ఆయన ప్రధాన పాత్ర పోషిం చారు. మహీంద్రా ఆటో అధ్యక్షుడిగా వేలుసామి లాభ, నష్టాలు, డెలివరీతో సహా కంపెనీ ఆటోమో టివ్ కార్యకలాపాలకు పూర్తి బాధ్యత ఉంటుంది. వ్యవసాయ పరికరాల రంగానికి ప్రస్తుత అధ్యక్షుడు హేమంత్ సిక్కాను దాని బోర్డు మహీంద్రా లాజి స్టిక్స్ లిమిటెడ్ మేనే జింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒగా నియమించింది. మునుపటి సిఇఒ రామ్ స్వామినాథన్ పదవీ విరమణ చేసి కొత్త వృత్తిపరమైన అవకాశాలను అన్వేషిస్తున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps